అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 28-2-2024

సంపుటి : 10 | సంచిక : 58 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50





రైతుల్ని చంపడమే గుజరాత్ మోడల్

- కేసీఆర్ కుటుంబ పెద్ద మోడీనే..
- బీఆర్ఎస్, బీజేపీది వీడదీయలేని బంధం
- కార్యకర్తల కష్టం, రక్తంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- త్వరలో ఇందిరమ్మ కమిటీలు
- పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ సీట్లు గెలిచి తీరుతాం : చేవెళ్ల 'జన జాతర' సభలో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ–
రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

కేసీఆర్ తన కుటుంబ పంచాయితీని మోడీ వద్దకు తీసుకెళ్లారు.. కేటీఆర్‌ను సీఎం చేయాలని కేసీఆర్ తనను కలిసినట్టు గతంలో స్వయంగా మోడీనే చెప్పారు.. మోడీ, కేడీ(కేసీఆర్)లు అంటకాగుతూ దేశాన్ని దోచుకుతిన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో రైతులను కాల్చి చంపడం.. ఊర్లకు ఊర్లను తగులబెట్టడమే గుజరాత్ మోడలా..? అని ప్రశ్నించారు. పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను కూల్చడమే బీజేపీ పని అని విమర్శించారు. ఎక్కడ

...3లో

300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్–2

- త్వరలో 10 ఫార్మా క్లస్టర్ల ఏర్పాటు : బయో ఏసియా సదస్సు 2024లో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 3లో





సబ్సిడీ గ్యాస్ ఉచిత విద్యుత్ షురూ..

ఆర్థిక కష్టాలున్నా...ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

సోనియాగాంధీకే ఈ క్రెడిట్ : సచివాలయంలో ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

- గృహ విద్యుత్ 200 యూనిట్ల వరకు మార్చి నెలలో 'జీరో' బిల్
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాదాసీదాగా ప్రారంభోత్సవం

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మరో రెండింటిని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. మంగళవారం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మహాలక్ష్మి స్కీం ద్వారా రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి స్కీం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ఎలాంటి ఆర్భాటం లేకుండా మొదలు పెడుతున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు హామీలను తాము అధికారంలోకి వచ్చిన మూడ్రోజుల్లోనే అమల్లోకి తెచ్చామని గుర్తుచేశారు. తాజాగా మరో రెండు గ్యారెంటీలు అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రెడిట్ అంతా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకే చెందుతుందని ప్రకటించారు. రాష్ట్రానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టంచేశారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం భావించి, తక్కువ ధరకే పేదలకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందనీ, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను పెంచితే వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆ భారాన్ని ప్రభుత్వం భరించి పేదలకు రూ.400కే సిలిండర్ అందించారని గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ.1,200కి పెంచి, పేదల ఇంటి బడ్జెట్‌ను తలకిందులు చేసిందని విమర్శించారు.

సచివాలయంలో ఈ స్కీంలను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించగానే ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్ఏఎమ్ రిజ్వి గృహజ్యోతి స్కీంకు సంబంధించిన జీవో జారీ చేశారు. 200 యూనిట్ల వరకు గృహ వినియోగ విద్యుత్‌కు బిల్లు ఉండదనీ, మార్చి నెల నుంచి 'జీరో' బిల్లులు జారీ చేస్తారని పేర్కొన్నారు. ఈ స్కీం తక్షణమే అమల్లోకి వస్తుందని చెప్పారు. ప్రజాపాలన ద్వారా గృహజ్యోతి స్కీం కోసం స్వీకరించిన దరఖాస్తుల్లో తెల్లరేషన్‌కార్డుకు ఆధార్‌కార్డు, డొమెస్టిక్ కనెక్షన్‌ను అనుసంధానం చేసుకున్నవారికి ఈ స్కీం వర్తిస్తుందని వివరించారు. ఏ నెలలో...

13లో



కేరళలో ఎల్డీఎఫ్ లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదల

సీపీఐ(ఎం) 15 స్థానాల్లో పోటీ

- సీపీఐ 4, కేరళ కాంగ్రెస్ 1 స్థానంలో పోటీ: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి గోవిందన్ మాస్టార్

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను కేరళలోని అధికార వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్డీఎఫ్) ప్రకటించింది. కేరళలో 20 లోక్‌సభ స్థానాలకు గాను ఎల్డీఎఫ్ తరపున సీపీఐ(ఎం) 15, సీపీఐ 4, కేరళ కాంగ్రెస్ (మణి) 1 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు వెల్లడించింది.

వివరాలు 3లో

మార్చి 1న చలో మేడిగడ్డ

కాంగ్రెస్ కుట్రలను ఎండగడతాం

- మూడు పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన మూడు పిల్లర్లను చూపించి రాజకీయ లబ్ధి కోసం మొత్తం ప్రాజెక్టును కూల్చేందుకు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న కుట్రలను తిప్పికొడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం

...13లో

రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్

- కర్నాటక కాంగ్రెస్ ఖాతాలో మూడు, బీజేపీకి ఒకటి
- ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి ఎనిమిది, ఎస్పీకి రెండు
- నాటకీయంగా హిమాచల్ సీటు గెలుచుకున్న బీజేపీ
- ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేల అదృశ్యం
- హర్యానా పోలీసుల కాన్వాయ్‌లో తరలింపు: హిమాచల్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖ్

వివరాలు 5లో..





ఒక దేశం - ఒకే ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

నిరంకుశ, అధ్యక్ష పాలనకు దారితీస్తుంది

- సమాఖ్య వ్యవస్థకు ప్రమాదం
- జాతీయ అంశాలకే ప్రాధాన్యత
- స్థానిక సమస్యల ప్రస్తావన ఉండదు
- పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి
- దామాషా ఎన్నికల విధానాన్ని తేవాలి : ఎస్వీకే వెబినార్‌లో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవి రాఘవులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఒక దేశం ఒకే ఎన్నికలు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవి రాఘవులు అన్నారు. అది అమలైతే నిరంకుశ పాలనకు, అధ్యక్ష తరహా పాలనకు దారితీస్తుందని హెచ్చరించారు. సమాఖ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందనీ, రాష్ట్రాల హక్కులకు భంగం కలుగుతుందని చెప్పారు. దామాషా పద్ధతిలో ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. 'ఒకదేశం ఒకే ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని బలపర్చడానికేనా?'అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే) ఆధ్వర్యంలో వెబినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వార్డు నుంచి పార్లమెంటు వరకు ఒకేసారి ఎన్నికలు జరిగితే జాతీయ అంశాలకే ప్రాధాన్యత ఉంటుందనీ, స్థానిక సమస్యల ప్రస్తావన ఉండబోదని వివరించారు. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఉండబోదన్నారు. సమాఖ్య వ్యవస్థ (ఫెడరలిజం) ఉంటేనే

...13లో

నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- 9,80,978 మంది విద్యార్థుల హాజరు
- 1,521 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వచ్చేనెల 19 వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఉదయం తొమ్మిది తర్వాత నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులకు అనుమతి ఉండదు. అందుకే సకాలంలో ఉదయం 8.45 గంటలకే చేరుకోవాలని విద్యార్థులకు అధికారులు సూచించారు. మొదటిరోజు ఇంటర్ ప్రథమ

...13లో

అదానీ చేతిలో... మందుగుండు సామగ్రి, క్షిపణులు

- దక్షిణాసియాలోనే అతిపెద్ద తయారీ సముదాయం ప్రారంభం
- యూపీ కాన్పూర్‌లో రూ. 3 వేల కోట్ల పెట్టుబడి
- దేశానికే ప్రమాదం : రక్షణరంగ నిపుణులు






కాన్పూర్ : దక్షిణాసియాలో అతిపెద్ద మందుగుండు సామగ్రి, క్షిపణుల తయారీకి రెండు మెగా సౌకర్యాల సముదాయాన్ని అదానీ గ్రూప్ సోమవారం ప్రారంభించింది. అదానీ డిఫెన్స్ వై ఏరోస్పేస్ 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న కాన్పూర్‌లోని ఫ్యాక్టరీలలో రూ. 3,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టింది. అలాగే పూర్తి స్పెక్ట్రమ్ మందుగుండు సామగ్రి తయారీ సముదాయాలలో ఒకటిగా మారనుంది. ఇది సాయుధ దళాలు, పారామిలిటరీ బలగాలు, పోలీసుల కోసం అధిక–నాణ్యత కలిగిన చిన్న, మధ్యస, పెద్ద–స్థాయి మందుగుండు సామగ్రిని ఉత్పత్తి చేస్తుంది. ఈ సదుపాయం భారతదేశ వార్షిక అవసరాలలో 25 శాతంగా

...13లో

డమ్మీ విద్యార్థులు..!

హాజరు పాఠశాలలో... చదివేది కోచింగ్ సెంటర్‌లో



- సీబీఎస్ఈ సర్వేలో బయటపడిన చేదునిజం
- జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలే కారణమంటున్న విద్యావేత్తలు

తన అనుబంధ పాఠశాలల్లో డమ్మీ విద్యార్థులు ఉన్నారని సీబీఎస్ఈ గుర్తించింది. దేశంలో అతి పెద్ద విద్యా బోర్డుగా కొనసాగుతున్న సీబీఎస్ఈకి 28 వేల అనుబంధ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో వివిధ రాష్ట్రాలకు చెందిన 34 పాఠశాలలను సీబీఎస్ఈ ఇటీవల తనిఖీ చేసింది. వీటిలో 23 పాఠశాలల్లో డమ్మీ విద్యార్థులు ఉన్నారని తేల్చింది.

వివరాలు 3లో..



మతోన్మాదంలోకి నెట్టబడుతున్న యువత

భగత్‌సింగ్ ఆశయాలు, భావజాలం యువతలోకి వెళ్లాలి

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలి : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

భగత్‌సింగ్ యువజనోత్సవాల ఆహ్వాన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రంలో బీజేపీ సర్కారు వచ్చిన తర్వాత దేశంలోని యువతను మత ఉన్మాదంలో పడేస్తున్న పరిస్థితులు ఉన్నాయని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పత్రిక, టీవీల ప్రకటనల ద్వారా ఆ ఉన్మాదాన్ని మరింత రెచ్చగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ గ్రేటర్ హైదరాబాద్ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో షహీద్ భగత్‌సింగ్ స్మారక యువజనోత్సవాల కార్యక్రమం జరిగింది. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ.. భగత్‌సింగ్ ఆశయాలను యువత, విద్యార్థుల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న యువజనోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రోద్యమంలో ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్ అని గుర్తుచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్రలేని వాళ్లు నేడు దేశభక్తి గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. భగత్‌సింగ్ ఆలోచన, ఆశయాలను ముందు తీసుకుపోవాల్సిన అవసరముందన్నారు. విద్యార్థులు యువతలో దేశభక్తి భావాలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కేంద్ర పాలకులు పాఠ్యాంశాలను కాషాయీకరణ చేస్తున్నారని చెప్పారు. దేశాన్ని కాపాడుకునేందుకు లౌకిక విలువలతో కూడిన విద్యార్థులు, యువత ముందుకు వచ్చి మతతత్వం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయన్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లే డ్రగ్స్, గంజాయి సరఫరా, వినియోగం ఎక్కువగా విస్తరించిందన్నారు. ఈ ప్రభుత్వమైనా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపి యువత, విద్యార్థుల జీవితాలను కాపాడాలన్నారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నగరవ్యాప్తంగా సే నో టు డ్రగ్స్ వ్యతిరేక ప్రచారం చేయడం అభినందనీయమన్నారు. కాలేజీ యువతను చైతన్యవంతం చేసి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

ఐలు రాష్ట్ర కార్యదర్శి పార్థసారథి మాట్లాడతూ.. దేశంలో డ్రగ్స్ కన్నా..మతోన్మాదం మరింత భయంకరమైనదన్నారు. మోడీ సర్కారు వచ్చాక.. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని, రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంజిబాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా అధ్యక్షుడు హస్మి బాబు, నాయకులు నాయకులు మహేందర్, జేకే శ్రీనివాస్, శ్రీని వాసరావు, దశరథ్, కుమార్ స్వామి, నరేష్, ఎం.వెంకటేష్, ఆర్. సైదులు, ఆర్.వెంకటేష్, లిఖిత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లెనిన్, నాయకులు శ్రీమాన్, వీరేందర్, స్టాలిన్, సాయికుమార్ పాల్గొన్నారు.

ఆహ్వాన కమిటీ ఎన్నిక

భగత్‌సింగ్ స్మారక యువజనోత్సవాల ఆహ్వాన కమిటీ చైర్మెన్‌గా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, అధ్యక్షులుగా ఐలు అఖిలభారత సంయుక్త కార్యదర్శి కె.పార్థసారథి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ జావీద్(డీవైఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి), కోశాధికారిగా కె.అశోక్ రెడ్డి (ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి), అంజిబాబు ఎన్నికయ్యారు.

నిమిషం నిబంధనను తొలగించాలి : పీడీఎస్ఎఫ్

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధన తొలగించాలని పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఆవుల నాగరాజు, ఏ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు రవాణా సమస్య తీవ్రంగా ఉంటుందని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, వరంగల్ వంటి పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలుంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుకున్న కాలేజీలకు, నివాస ప్రాంతాలకు పరీక్షా కేంద్రాలు దూరప్రాంతాల్లో ఉంటాయని తెలిపారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో ప్రయివేటు కాలేజీ యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు.

సుప్రీంకోర్టు ముందుకు నేడు కవిత పిటిషన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో దర్యాప్తు సంస్థల తనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్ నేడు సుప్రీంకోర్టు ముందుకు రానుంది. ఈ స్కాంకు సంబంధించి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనపై ఎలాంటి బలవంతపు (అరెస్ట్ లాంటివి) చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వాలని... పలుమార్లు విచారణకు హాజరైన తర్వాత గతేడాది మార్చిలో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆమె తరపు న్యాయవాది వందన సెఘల్ మొత్తం 105 పేజీలతో కూడిన రిట్ పిటిషన్(క్రిమినల్)ను దాఖలు చేశారు. ఈడీ ఆఫీసుకు మహిళను విచారణకు పిలవవచ్చా? అనే అంశంపై పిటీషన్‌లో పేర్కొన్నారు. గతంలో ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సతీమణి నళిని చిదంబరం, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీల పిటిషన్లతో ట్యాగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఈ పిటిషన్లు మరోసారి జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్‌తో కూడిన ద్విసభ ధర్మాసనం ముందుకు రాగా... ఎందుకు అన్ని పిటిషన్లను కలిపి విచారించాలని ధర్మాసనం ప్రశ్నించింది. అన్ని పిటిషన్లు దేనికి అది వేరని, ఒకే అంశానికి సంబంధించినవి ఎలా అవుతాయని కీలక వ్యాఖ్యలు చేసింది. అన్ని పిటిషన్లు కలిపి విచారణ చేపట్టాలని తాము భావించడం లేదని వ్యాఖ్యానించింది.

SRI GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.
(REGD. NO: TBC 636)
PLOT NO: 17, SUDHANAGAR COLONY,
OLD SAFILGUDA, HYDERABAD - 500 056

NOTICE OF THE GENERAL BODY MEETING FOR THE HALF YEAR ENDED 30TH SEPTEMBER, 2023

Notice is hereby given to the members that the GENERAL BODY MEETING of Sri Gayatri Cooperative Urban Bank Limited (Reg.No: 636), Plot No:17, Sudhanagar, Old Safilguda, Hyderabad-500 056 for the First Half Year ended on 30th September, 2023 will be held on SATURDAY the 16th March, 2024 at 5.30 P.M at the premises of M/S LITTLE BIRDS HIGH SCHOOL, 3-272/10/7, Back side of "D MART" old Safilguda, Hyderabad-500 056., to transact the following business. In case of necessity to adjourn the meeting in the absence of quorum, the meeting will be held at 6.30 P.M. on the same day at the same place.

It is decided by the Board of Director in the Board Meeting Held on 17TH JANUARY, 2024.

1. To Consider the Report for the First Half Year ended on 30-09-2023 and the statement of receipts and payments up to the end of 30-09-2023.
2. To approve the admission of member's allotment of shares, transfer of shares and refund of shares from 01-04-2023 to 30-09-2023.
3. To review overdue Loans and NPA's of the Bank.
4. To consider any other subject with the permission of the Chair

All the members requested to attend the General Body Meeting positively.

(BY ORDER OF THE BOARD OF DIRECTORS)

Sd/-
M.SUBRAHMANYESWARA RAO
Managing Director

Place : Hyderabad
Date : 26-02-2024

Canara Bank A Government of India Undertaking — Syndicate

కొంపల్లి బ్రాంచ్, అనురాధ కాంప్లెక్స్, ఎన్‌హెచ్ 44 మెయిన్ రోడ్డు, కొంపల్లి-500100. మొబైల్ నెంబర్: 7382932199
Email: cb2854@canarabank.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

రిఫరెన్స్: 3089/973/229/ఎస్ఏఆర్ఎఫ్ఏ/2023-24 తేది:18-01-2024

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ... [illegible]

... సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బ్యాంక్ తనకున్న హక్కులను సద్వినియోగం చేసుకొని బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు, ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలని భావించినా కచ్చితంగా మా యొక్క ముందస్తు అనుమతి పొందాలి. ఎలాంటి దురభిమానం లేకుండా మా యొక్క హక్కులను సద్వినియోగం చేసుకొని ఈ నోటీసు జారీ చేయడం జరిగింది. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును. మా యొక్క బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసు పంపడం జరిగిందని తెలియజేయనైనది.

తేది:18-01-2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై & సీవరేజ్ బోర్డు
చీఫ్ జనరల్ మేనేజర్(ఇంజనీరింగ్) వారి కార్యాలయం, ఓ & ఎం సర్కిల్-2, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్.

ఇ-టెండర్ ప్రకటన

ఇ-టెండర్ ప్రకటన నెం. & తేది	పని పేరు	కాంట్రాక్ట్ అంచనా విలువ (నుండి మొదలయ్యే మొత్తం)
1139 to 1184/CGM(E)/ O&MC.II/DGM(E)/ 2023-2024, Date: 14.02.2024 (2nd Call)	ఆపరేషన్ మరియు డీసిల్టింగ్ పని కోసం సక్షన్ కమ్ జెట్టింగ్ సీవర్ క్లీనింగ్ మెషిన్ (అద్దెకు).. ఓ మరియు ఎం డివిజన్-1, 2(ఎ), 2(బి), 3 టు 6 కింద ఆరు నెలల కాలానికి..	రూ.19.80 లక్షలు

(1) టెండర్ పత్రాలు ఆన్‌లైన్‌లో తేది : 24.02.2024, సా.7.00 నుండి అందుబాటులో ఉంటాయి. మరియు టెండర్లను స్వీకరించేందుకు చివరి తేది : 28-02-2024.
(2) సంబంధిత చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజనీరింగ్) పేరు & చిరునామా– చీఫ్ జనరల్ మేనేజర్(ఇంజనీరింగ్), ఓ & ఎం సర్కిల్-2, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్.
(3) కాంట్రాక్టర్లు/సంస్థలు సమాచారాన్ని విధిగా 'జిప్' ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాల్సిందిగా కోరబడుచున్నది.
(4) తదుపరి వివరాలను @ http://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం./- చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజనీరింగ్), ఓ & ఎం సర్కిల్-2, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్. — Customer Care Center - Dial 155313

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.3 నుండి 6, నాల్గవ అంతస్తు, ఆటో ప్లాజా, రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది అక్కడఅలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా & ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 15-03-2024న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేనివాయిదాలు/ నిలిపివేయుటలో ఏదేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 15-03-2024న మ.2.00గం.లకు విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా: టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్‌లిమిటెడ్, ప్లాట్ నెం.3 నుండి 6, నాల్గవ అంతస్తు, ఆటోప్లాజా, రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 14-03-2024న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
1.	9715498 & 9850652	బోయిని బాలయ్య విజయలక్ష్మి బోయిని	అగ్రిమెంట్ నెం.9715498 కింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి రూ.28,44,302/- మరియు అగ్రిమెంట్ నెం.9850652 కింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి రూ.29,13,923/- మీరు చెల్లించాల్సిన మొత్తం రూ.57,58,225/- & 27-08-2018	ప్లాట్ నెం.718- రూ.45,36,000/- మరియు ప్లాట్ నెం.856- రూ.45,36,000/-	ప్లాట్ నెం.718- రూ.4,53,600/- మరియు ప్లాట్ నెం.856- రూ.4,53,600/-	భౌతికస్వాధీనం

[illegible]

... Email: support@auctiontiger.net & ramprasad@auctiontiger.net ... Bansal@tatacapital.com ... http://surl.li/qufyo ... https://www.tatacapital.com/property-disposal.html ...

ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి,
తేది: 28-02-2024 — టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఫామ్ నెం. యుఆర్‌సి-2

కంపెనీ చట్టం,2013లో చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

[illegible]

... చిరునామాకు లిఖితపూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితోపాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్‌కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

విశ్వమేఘ అగ్రిటెక్ ఎల్ఎల్‌పి కొరకు
సం/-
ఎస్. హర్ష విజయ్
డెసిగ్నేటెడ్ పార్టనర్

తేది: 27-02-2024

Association of Lady Entrepreneurs of India
ALEAP Association of Lady Entrepreneurs of India
D. No. 8-2-120/86/9, A/30, Road No. 2, Behind of LUCID Diagnostics, Banjara Hills, Hyderabad, Telangana 500034. E-mail: aleap93@gmail.com.
Ph. No. 040 2355 7439, fax No: 040-23554733
CIN No: U99999TG1994NPL017022

E- Tender Notice
Name of the work
Interior & Furnishing work
for Handicrafts Emporium (ALEAP - ADWITYA)

Tenders are invited for e-procurement portal from reputed registered contractors for the Interior & Furnishing work for at an Estimated cost for Rs: 48.00 lakhs for Handicrafts Emporium under Development Commissioner, Handicrafts, Ministry of Textiles, Govt. of India Scheme at Association of Lady Entrepreneurs of India, Survey No. 342, Common Facilities Building, ALEAP Industrial Estate, Pragathinagar, Opp. JNTU Road, Gajularamaram, Medchal –Malkajgiri Dist.

1) (a) Earnest Money Deposit Rs. 48,000/- (Rupees forty-eight thousand only) (b) Cost of tender document Rs.500/- (Rupees five hundred only) by way of DD/Bankers Cheques/online in favour of Association of Lady Entrepreneurs of India, Hyderabad
2) Tender document can be viewed and downloaded from the website www.aleap.org Dt: 28-02-2024, from 6p.m., onwards.
3) Last date and time for submission of tender on 07-03-2024 by 3 p.m.
4) ALEAP reserves the right to cancel this notification without assigning any reason whatsoever.
5) For further information contact Project Manager Cell: 8978988004.

Sd/-President

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా,
రీజనల్ ఆఫీసు: 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్,
హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు దిగువ రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, HHFL నుండి మీ స్థిరాస్తి/ల తాకట్టుపెట్టుట ద్వారా ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్/ లోన్‌ను పొందియున్నారు. మీరు తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందినారు; మీ రుణా/లు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద డిమాండ్ నోటీసు పంపబడినది అయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా మీకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవగల చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం విషయాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు /LAN	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	1. శ్రీమతి వరలక్ష్మి చిర్రోతి (రుణగ్రహీత), 2) శ్రీ.తరుణ్ కుమార్ చిర్రోతి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ప్లాట్ నెం-50 టిపిఎస్ పుష్పనగర్, గీతాంజలి కళాశాల దగ్గర, చేర్యాల, హైదరాబాద్, తెలంగాణ-501301. మరియు ఇక్కడ కూడా: ప్లాట్ నెం.41 టిపిఎస్ పుష్ప నగర్, ఫేజ్-1, చేర్యాల, హైదరాబాద్, తెలంగాణ-501301. LAN:AP/HDB/HYDB/A000000682	31/12/2023	07.02.2024 & రూ.31,09,411/- (రూపాయలు ముప్పైఒక లక్షల తొమ్మిదివేల నాలుగువందల పదకొండు మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: చీర్యాల్ గ్రామం మరియు గ్రామపంచాయత్, కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని టిపిఎస్ పుష్ప నగర్, ఫేజ్-1లోని(2400చ.అ.ల ప్లింత్ ఏరియా ఆర్‌సిసి అనగా గ్రౌండ్ ఫ్లోర్ 800చ.అ.లు, మొదటి అంతస్తు& రెండవ అంతస్తులోని 800చ.అ.లతో కలిపి)100చ.గ.లు లేదా 83.6చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.41 పార్ట్ పై నివాసిత ఇండిపెండెంట్ ఇంటిపై అసంపూర్తి నివాసిత ఇల్లు మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.62, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.42, పడమర: ప్లాట్ నెం.41 భాగం(పశ్చిమ వైపు).		
2	1. శ్రీమతి బండారి సుజలత (రుణగ్రహీత) 2) శ్రీ.బండారి మహేందర్ కుమార్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇ.నెం.23-6-188, హరి బౌలి, షాలిబండ, హైదరాబాద్, తెలంగాణ-500065. మరియు ఇక్కడ కూడా: ఇ.నెం.2-23, ప్లాట్ నెం.49, హనుమాన్ నగర్, ఊట్‌పల్లి గ్రామం, శంషాబాద్, రంగారెడ్డి-509218. LAN:AP/HDB/MBNR/A000000023 & AP/HDB/LBNG/A000000275	30/11/2023	07.02.2024 & రూ.27,63,669/- (రూపాయలు ఇరవైఏడు లక్షల అరవైమూడువేల ఆరువందల అరవైతొమ్మిది మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: హనుమాన్ నగర్, ఊట్పల్లి గ్రామం మరియు గ్రామపంచాయత్, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోగల ఆర్‌సిసిచే కవరుచేసిన పూర్తి 3456చ.అ.ల. విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 972చ.అ.ల నిర్మితమైన ఏరియా, రెండవ అంతస్తులోని 1242చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 200.00చ.గ.లు లేదా 167.36 చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెం.2, 8 మరియు 105లోని ప్లాట్ నెం.49పై నెం.2-23గల ఇంటి ఆస్తి మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: బి.కుమార్ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: అచ్చమ్మ ఇల్లు, దక్షిణం: రోడ్డు.		
3	1. శ్రీ.సూరకొంటి రుషి రాజ్ (రుణగ్రహీత), 2)శ్రీమతి సూరకొంటి అనురాధ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇ.నెం.1-48/2/4, దూలపల్లి గ్రామం, ఎస్బీ కాలనీ కొంపల్లి, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్‌మల్కాజిగిరి, తెలంగాణ-500014. LAN:AP/HDB/DMGD/A000000008	30/11/2023	07.02.2024 & రూ.30,59,178/- (రూపాయలు ముప్పైలక్షల యాభైతొమ్మిది వేల ఒకవంద డెబ్బైఎనిమిది మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: దూలపల్లి గ్రామం, దుండిగల్, దుండిగల్ గండిమైసాయమ్మ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా-తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.29/పార్ట్‌లోని 75చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలం మొత్తం భాగం మరియు సరిహద్దులు:-తూర్పు: బి. సుజాత ఖాళీ స్థలం, పడమర: సర్వే నెం.40లోని ఖాళీ స్థలం, ఉత్తరం: సర్వే నెం.29పార్ట్‌లోని స్థలం, దక్షిణం: 12' వెడల్పు రోడ్డు,		
4	1. శ్రీ.విల్సన్ వంగా (రుణగ్రహీత), 2) శ్రీమతి మనీషావంగా (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ప్లాట్ నెం.26, అంజలి గార్డెన్స్, పుప్పాల గూడ, రాజేంద్రనగర్, రంగారెడ్డి-500089. మరియు ఇక్కడ కూడా: ప్లాట్ నెం.జి-1, గ్రౌండ్ ఫ్లోర్, "రుచినివాస్", అంజలిగార్డెన్స్, పుప్పాలగూడ గ్రామం, గండిపేట్, మణికొండ, రంగారెడ్డి, తెలంగాణ-500089. LAN:AP/HDB/LBNG/A000000367	30/11/2023	07.02.2024 & రూ.50,12,481/- (రూపాయలు యాభైలక్షల పన్నెండువేల నాలుగువందల ఎనభైఒకటి మాత్రమే)
5	[illegible] LAN:AP/HDB/MBNR/A000000412 & CO/CPC/CPOF/A000001516	30/11/2023	07.02.2024 & రూ.14,36,648/- [illegible]
6	[illegible] LAN:AP/HDB/MBNR/A000000655 & CO/CPC/CPOF/A000000825	30/11/2023	07.02.2024 & రూ.10,49,720/- [illegible]
7	[illegible] LAN:AP/HDB/MBNR/A000000656	30/11/2023	07.02.2024 & రూ.9,88,059/- [illegible]
8	[illegible] LAN:AP/HDB/MYPR/A000000013	30/11/2023	07.02.2024 & రూ.11,13,031/- [illegible]
9	[illegible] LAN:AP/HDB/LBNG/A000000176 & AP/HDB/LBNG/A000000344	30/11/2023	07.02.2024 & రూ.10,73,632/- [illegible]

[illegible]

తేది: 28-02-2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2

- త్వరలో 10 ఫార్మా క్లస్టర్ల ఏర్పాటు
- వరల్డ్ హెల్త్ సిటీగా హైదరాబాద్
- వ్యాక్సిన్ ఉత్పత్తుల్లో 1/3 శాతం ఇక్కడి నుంచే!
- రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో 5లక్షల మందికి ఉపాధి

బయో ఏసియా సదస్సు 2024లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"ఫార్మారంగానికి మరింత చేయూత అందించేందుకు రూ.2 వేల కోట్లతో 300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2ను ఏర్పాటు చేస్తాం. త్వరలో పది ఫార్మా విలేజీలను అందుబాటులోకి తేనున్నాం. వరల్డ్ హెల్త్ సిటీగా, బయోసైన్స్ రాజధానిగా యావత్ మానవాళికి హైదరాబాద్ భరోసాగా నిలిచింది. వైరస్ భయాలను ధీటుగా ఎదుర్కోగలమనే నమ్మకాన్ని కలిగించింది. ప్రపంచంలో వినియోగించే ప్రతి మూడు వ్యాక్సిన్లలో ఒకటి ఇక్కడే ఉత్పత్తి అవుతోంది. ఒక్క బయో సైన్సెస్ లోనే కాదు, ఐటీ, సాఫ్ట్‌వేర్, రీసెర్చ్, స్టార్టప్ రంగాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్‌ను మరింత సమున్నతంగా తీర్చిదిద్దేందుకు మా ప్రభుత్వం కతనిశ్చయంతో ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ బయో ఏషియా 2024 సదస్సును పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ ఏడాది జీనోమ్ వ్యాలీ ఎక్సెలెన్స్ 2024 అవార్డుకు ఎంపికైన నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ గ్రెగ్ ఎల్. సెమెంజాకు ఈ సందర్భంగా రేవంత్ అవార్డును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సెక్టార్లలో పది ఫార్మా విలేజీలను ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే మొదలైందనీ, దీంతో 5 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గంట ప్రయాణ దూరంలో, అత్యంత సమీపంలో వీటిని ఏర్పాటు చేస్తున్న క్రమంలో ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలందరికీ ఎంతో సదుపాయంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. కోవిడ్ తర్వాత ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళనలు నెలకొన్న పరిస్థితుల్లో హైదరాబాద్ వేదికగా జరుగుతోన్న బయోఏషియా సదస్సు కీలకంగా మారిందని తెలిపారు. ఆరోగ్య భద్రతకు సంబంధించి మానవాళి సమస్యలన్నీ ఒకేలా ఉన్నాయనే విషయాన్ని కోవిడ్ నిరూపించిందనీ, అయితే సమస్యల పరిష్కారాలను కలిసికట్టుగానే సాధించాలని సీఎం సూచించారు. అంతర్జాతీయ, దేశీయ సంస్థలు ఇక్కడ ఎలాంటి ఆటంకాలు లేకుండా కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన అనుకూల వ్యవస్థలను బలోపేతం చేశామని పేర్కొన్నారు. చిన్న స్టార్టప్‌లు, పెద్ద కార్పొరేట్ కంపెనీలకు వారధిగా నిలిచే ఎంఎస్ఎంఈ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు.

"మీరు నింగిలోని తారల వద్దకు చేరాలని కలలు కంటే, మిమ్మల్ని అక్కడికి తీసుకెళ్లే రాకెట్‌లా మా ప్రభుత్వం పనిచేస్తుంది" అని పారిశ్రామిక వేత్తలకు రేవంత్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఇటీవల దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు భారీ స్థాయిలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. జర్మనీకి చెందిన మిల్టెనీ సంస్థ తన రీసెర్చ్ సెంటర్‌ను, ఏటా 5కోట్ల డోసుల వ్యాక్సిన్ల ఉత్పత్తే లక్ష్యంగా ప్రఖ్యాత టకేడా సంస్థ బయోలాజికల్-ఈ సంస్థతో కలిసి తయారీ కేంద్రం నెలకొల్పడాన్ని ఆయన స్వాగతించారు. మానవాళికి మంచి చేసే చర్చల ముందడుగుతో హైదరాబాద్ బయో ఏషియా సదస్సు విజయవంతం కావాలని సీఎం ఆకాంక్షించారు.

పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం: శ్రీధర్ బాబు

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలకు తమ ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహకాలను అందిస్తుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు రూ. 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు రావడమనేది కొత్త ప్రభుత్వంపై వారికున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఉద్యోగ పాలసీ రూపొందిస్తామని మంత్రి ప్రకటించారు.

సీఎంను కలిసిన ఆస్ట్రేలియా మంత్రి సాండర్సన్

బయో ఆసియా సదస్సులో వెస్ట్రన్ ఆస్ట్రేలియా మంత్రి సాండర్సన్ మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి కలిసి రాష్ట్రంలో పెట్టుబడుల గురించి చర్చించారు. హెల్త్ కేర్ రంగంలో భాగస్వాములు అయ్యేందుకు సిద్ధంగా ఉన్నామనీ, భారతదేశంలో తమ కమర్షియల్ ఆఫీస్‌ను హైదరాబాద్‌లోనే ప్రారంభిస్తున్నట్టు ఆమె సీఎంకు వివరించారు. హెల్త్ కేర్, టూరిజం తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలున్నాయని రేవంత్ సూచించారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండీ జెర్మీజూర్గన్స్ సీఎంతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో పెట్టుబడులను పెట్టాలని వారికి సూచించారు. తెలంగాణలో 26 రకాల పంటలను పండించగలిగే భూములున్నాయనీ, ఆర్గానిక్ ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉందని గుర్తు చేశారు. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని తనను కలిసిన బెల్జియం అంబాసిడర్ డెడిర్ వాండర్ హసక్‌ను ఈ సందర్భంగా సీఎం కోరారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన పలువురు పారిశ్రామికవేత్తలకు కావాల్సిన భూమితో పాటు ఇతర సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

రైతుల్ని చంపడమే గుజరాత్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల జరిగితే అక్కడ ఈడీ, సీబీఐలను ఉసిగొల్పి పార్టీ ఫిరాయింపులకు పాల్పడటమే బీజేపీకి తెలిసిన నీతి అన్నారు. ఆరు గ్యారంటీలో భాగంగా రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించిన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో కాంగ్రెస్ 'జన జాతర సభ' నిర్వహించింది. ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షత వహించగా.. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో కార్యకర్తల కష్టం, రక్తం ఉందన్నారు. తనూ కార్యకర్త స్థాయి నుంచే సీఎం అయ్యాననీ, కార్యకర్తలు గెలిచినప్పుడే పార్టీ గెలిచినట్టుగా భావిస్తానని స్పష్టం చేశారు.

అసెంబ్లీ ఎన్నికల ముందు తుక్కుగూడలో నిర్వహించిన సభలో సోనియగాంధీ ఆరు గ్యారంటీలను ప్రకటించినట్టు గుర్తు చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేశామన్నారు. ఈ రోజు నుంచి రెండు పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దీపం పథకం కింద రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని రూ.1200 చేశారన్నారు. కానీ తాము మహిళల కన్నీళ్ల తుడవాలన్న ఉద్దేశంతో రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్టు తెలిపారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. అర్హులు ఉంటే స్థానిక అధికారుల దగ్గర దరఖాస్తు చేసుకుని, పథకాలు పొందాలని సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని భరోసానిచ్చారు. మహిళాసంఘాలను బలోపేతం చేస్తామన్నారు. త్వరలోనే ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఇందిరమ్మ కమిటీలు వేస్తామని ప్రకటించారు. ఈ కమిటీల ద్వారానే పథకాలు పేదలకు అందిస్తామన్నారు.

14 ఎంపీ సీట్లు గెలుస్తాం..

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలిచి సోనియమ్మకు కానుకగా ఇస్తామని సీఎం చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఎంపీ సీట్లు గెలుపించుకునే బాధ్యత తనదే అన్నారు. తనతో కార్యకర్తలు కలిసి రావాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి లేదని, దమ్ముంటే ఒక్క సీటు అయినా గెలిచి చూపించాలని మాజీ మంత్రి కేటీఆర్‌కు సవాల్ విసిరారు. పంట చేనులో అడవి పందులు పడి పంటను నాశనం చేసినట్టు.. తెలంగాణ రాష్ట్రంలో పదేండ్లపాటు కల్వకుంట్ల కుటుంబం దోచుకుతిన్నదని ఆరోపించారు. నీళ్ల ముసుగులో నిధుల దోపిడీ జరిగిందన్నారు... నిజామాబాద్‌లో ఓడిపోయిన కవితను ఆరు నెలల్లో ఎమ్మెల్సీని, కరీంనగర్‌లో ఓడిపోయిన వినోద్‌కుమార్‌ను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిని చేసిన కేసీఆర్.. నిరుద్యోగ యువతకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ



హామీలను గాలికి వదిలేశారన్నారు. మళ్లీ మోడీనే రావాలని బీజేపీ నేతలు రాష్ట్రంలో తిరుగుతున్నారని , పదేండ్లపాటు ఉన్నది మోడీయే కదా.. ఏమి చేశారని ప్రశ్నించారు. తమది నిరుద్యోగులు ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వమని, కచ్చితంగా ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే 25 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేశామన్నారు. మార్చిలో 6 వేల ఉద్యోగాలు, త్వరలో మెగా డీఎస్సీ వేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే ఉపయోగం ఏమీ ఉండదని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. చేవెళ్లలో ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని క్యాడర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రబీర్ పుర్కాయస్థ ఆరోగ్య స్థితిపై ఎయిమ్స్ వైద్య బృందాన్ని ఏర్పాటుచేయండి

సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ ఆరోగ్య పరిస్థితి ఎలా వుందో పరీక్షించి, నిర్ధారించేందుకు డైరెక్టర్ల బోర్డును నియమించాల్సిందిగా ఎయిమ్స్ డైరెక్టర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. యూఏపీఏ కింద కేసు నమోదుకాగా.. ఆయన ప్రస్తుతం తీహార్ జైల్లో వున్నారు. 'ఆస్పత్రులు వున్నవి డబ్బు సంచీల కోసం కాదు' అని ఢిల్లీ పోలీసుల తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు అనడంతో జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన బెంచ్ విస్మయానికి గురైంది. ఒక నిందితుని వైద్య చికిత్సలకయ్యే వ్యయం ప్రభుత్వం ఎందుకు భరించాలని ఎస్.వి.రాజు ఆయన ప్రశ్నించారు. 'ఆయన మీ ప్రత్యేక అతిథి. కస్టడీలో వున్నారు. ఇలాంటి వాదనలు లేవనెత్తకూడదు. అలాంటపుడు ఆయన్ని వెంటనే విడుదల చేయండి. మంచి ఆస్పత్రుల్లో ఆయన తనకు కావాల్సిన చికిత్స చేయించుకుంటారు" అని జస్టిస్ మెహతా, సొలిసిటర్ జనరల్ రాజుతో అన్నారు. పుర్కాయస్థ తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, సొలిసిటర్ జనరల్ ఏ సూత్రాన్ని ప్రస్తావిస్తున్నారో తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. 'వారు ఇబ్బందుల్లో వుంటే నేను వ్యక్తిగతంగా సాయమందిస్తా'నని సిబల్ అన్నారు. తీహార్ వైద్య బృందం అందచేసిన నివేదిక పట్ల పుర్కాయస్థ పక్షం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఈ పరిస్థితి ఎదురైంది. ఆయనకు మెడికల్ పరీక్షలు చేయించాల్సిందిగా గత విచారణ సందర్భంగా జైలు అధికారులను కోర్టు ఆదేశించింది.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బీడీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

- కార్మిక సంఘాలతో చర్చలు జరపాలి
- బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ డిమాండ్
- బీడీ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్‌కు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీడీ కార్మికుల కూలి రేట్ల ఒప్పందం ఎప్రిల్ నెలతో ముగుస్తున్నందున.. కొత్తగా కూలి రేట్లు పెంచాలని బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీడీ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్‌కు మంగళవారం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ఎస్.రమ మాట్లాడుతూ.. పెరిగిన ధరలకనుగుణంగా బీడీ కార్మికుల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకు 12 గంటలు పని చేస్తున్నా.. సరైన కూలి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీడీ యాజమాన్యాలు వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు రూ.850, కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెలకు 26 రోజుల పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కాముని గోపాలస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూర్జహాన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డమ్మీ విద్యార్థులు..!

న్యూఢిల్లీ : తన అనుబంధ పాఠశాలల్లో డమ్మీ విద్యార్థులు ఉన్నారని సీబీఎస్ఈ గుర్తించింది. దేశంలో అతి పెద్ద విద్యా బోర్డుగా కొనసాగుతున్న సీబీఎస్ఈకి 28 వేల అనుబంధ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో వివిధ రాష్ట్రాలకు చెందిన 34 పాఠశాలలను సీబీఎస్ఈ ఇటీవల తనిఖీ చేసింది. వాటిలో 23 పాఠశాలల్లో డమ్మీ విద్యార్థులు ఉన్నారని తేల్చింది.11, 12 తరగతులకు చెందిన ఈ విద్యార్థులు వాస్తవానికి ఆయా పాఠశాలల్లో చదవడం లేదు. ఈ రెండు సంవత్సరాలు వారు పూర్తిగా కోచింగ్ కేంద్రాల్లోనే విద్యను అభ్యసిస్తున్నారు. వారి హాజరు పట్టీలను పాఠశాలలు తారుమారు చేస్తూ హయ్యర్ సెకండరీ బోర్డు పరీక్షలకు పంపుతున్నాయి. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలే ఈ పరిస్థితికి కారణమని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ పరీక్షల కారణంగానే కోచింగ్ సెంటర్లకు డిమాండ్ పెరిగిందని వారు తెలిపారు.

తాను ఓ పాఠశాలకు వెళ్లానని, 9, 10 తరగతుల్లో 60 మంది విద్యార్థులు మాత్రమే కనిపించారని, కానీ 11, 12 తరగతులకు వచ్చే సరికి ఆ సంఖ్యను 500కు పెంచేశారని తనిఖీ బృందం సభ్యుడొకరు చెప్పారు. తనిఖీ బృందం వెళ్లేసరికి 11వ తరగతిలో ఒక్కరు కూడా లేరని, 12వ తరగతిలో 50 మంది కన్పించారని తెలిపారు. డమ్మీ విద్యార్థులను గుర్తించిన సీబీఎస్ఈ 23 పాఠశాలలకు నోటీసులు జారీ చేసింది. సీబీఎస్ఈ



నిబంధనల ప్రకారం బోర్డు పరీక్ష రాయాలంటే విద్యార్థికి కనీసం 75% హాజరు తప్పనిసరి.

పోటీ పరీక్షల కోసమే...

వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు డమ్మీ విద్యార్థులు కోచింగ్ సంస్థల్లో చేరుతున్నారు. వారికి పోటీ పరీక్షల కోచింగ్‌తో పాటు హయ్యర్ సెకండరీ సిలబస్ కూడా చెబుతామని ఆ సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నాయి. తాము 'ఒప్పందం' కుదుర్చుకున్న పాఠశాలల్లో విద్యార్థులను చేర్చాలని వారికి సూచిస్తున్నాయి. పాఠశాల తరగతులకు విద్యార్థులు హాజరు కావాల్సిన అవసరం లేదని, బోర్డు పరీక్షకు హాజరయ్యేలా చూస్తామని నమ్మిస్తున్నాయి. అటు పాఠశాలలు కూడా మౌలిక సదుపాయాల పైన, అదనపు ఉపాధ్యాయుల నియామకం పైన ఎలాంటి ఖర్చు చేయకుండానే డబ్బులు మూటకట్టుకుంటున్నాయి.

రెగ్యులర్ పాఠశాలల్లో చదువుకుంటూ టాపర్లుగా నిలుస్తున్న విద్యార్థులు డమ్మీ స్కూల్స్‌కు బదిలీ అవుతున్నారు. వారు 12వ తరగతి బోర్డు పరీక్షపై దృష్టి సారించడం లేదు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష, జాతీయ ప్రవేశ-అర్హత పరీక్ష, ఉమ్మడి యూనివర్సిటీ ప్రవేశ పరీక్షకు సన్నద్ధం అవుతున్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలు బోర్డు పరీక్షను కేవలం అర్హత పరీక్షగా మార్చేయడమే దీనికి కారణం. అంటే ఈ పరీక్షలో గట్టెక్కితే చాలు...కాలేజీలో ప్రవేశానికి అర్హత పొందుతారు. పోటీ పరీక్షలో వారు సాధించిన మార్కులే దీనికి ఆధారం.

ఈ నేపథ్యంలో అడ్మిషన్ల సమయంలో 12వ తరగతి బోర్డు పరీక్షలో సాధించిన స్కోరుకే ప్రాధాన్యత ఇవ్వాలని తనిఖీ బృందం సభ్యురాలైన పాఠశాల ప్రిన్సిపాల్ సూచించారు. దీనివల్ల డమ్మీ విద్యార్థుల రాకెట్‌ను అడ్డుకోవచ్చునని చెప్పారు.

ఉత్తీర్ణత కోసమే శిక్షణ

కేంద్ర యూనివర్సిటీల్లో సాధారణ కోర్సుల్లో ప్రవేశానికి సీయూఈటీ, వైద్య-దంత కళాశాలల్లో సీట్లకు నీట్, ప్రతిష్టాత్మక ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి జేఈఈ తప్పనిసరి అవుతోంది. గతంలో బోర్డు పరీక్ష ఫలితాల ఆధారంగా విద్యార్థులు కాలేజీల్లో ప్రవేశం పొందేవారని, ఇప్పుడు పరీక్షల్లో ఉత్తీర్ణులవడానికి విద్యార్థులకు కోచింగ్ కేంద్రాలు శిక్షణ ఇస్తున్నాయని విద్యావేత్త ప్రిన్స్ గజేంద్ర బాబు వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి తల్లిదండ్రులు కూడా బాధ్యులేనని ఓ పాఠశాల మాజీ ప్రిన్సిపాల్ ఉషా రామ్ చెప్పారు. కొన్ని పాఠశాలలు తమ ప్రాంగణాలలోనే కోచింగ్ కేంద్రాలను నడిపేందుకు అనుమతిస్తున్నాయని అన్నారు.



హామీలను అమలు చేయకపోతే విడిచిపెట్టం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- అంబర్‌పేటలో పార్టీ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- అంబర్‌పేట

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వారిని విడిచే పెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తప్పుదారి పట్టించడం వల్లే ఎన్నికల్లో ఓటేశామని జనం అనుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను చూసి మోసపోయామని చెబుతున్నారన్నారు. గ్రేటర్‌లో గోషామహల్ మినహా అన్నీ తామే గెలిచామని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలను జనంలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అందరికీ అన్నీ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కొందరికే కొన్ని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టి జనం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో 18 ఏండ్లు నిండిన కోటి 67 లక్షల మంది మహిళలు ఉన్నారని.. అందరికీ రూ.2500 ఇవ్వాలన్నారు. మార్చి 17వ తేదీకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు నిండుతాయని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చకపోతే బొంద పెడతామని హెచ్చరించారు. మార్పు అని ఓటేస్తే రేవంత్ ప్రభుత్వం తమ కడుపు కొట్టిందని ఆటో డ్రైవర్లు బాధ పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో కోటి 37 లక్షల 50 వేల కరెంట్ మీటర్లు ఉన్నాయని, వాళ్లలో కొంత మందికి మాత్రమే గృహజ్యోతి ఇస్తామని చెబుతున్నారన్నారు. ఇదే విషయం ఎన్నికల ముందే చెబితే కాంగ్రెస్ నేతలను తన్ని పంపేవారని చెప్పారు. సికింద్రాబాద్ పార్లమెంట్‌పై గులాబీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నియోజకవర్గానికి ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు చేయించలేదని విమర్శించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠాగోపాల్, అరెకపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు కాలేరు పద్మ వెంకటేష్, విజయ్ కుమార్‌గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, పద్మా వెంకటరెడ్డి, పద్మావతి, దుర్గాప్రసాద్ రెడ్డి, నాయకులు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, తలసాని సాయికిరణ్ యాదవ్, ఎర్రబోలు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కేటీఆర్‌కు నిరసన సెగ

అంబర్‌పేటలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ కారు ముందు నిరసన తెలిపారు. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని పోలీసులు అరెస్టు చేసి అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజావాణి కార్యక్రమం ద్వారా సామాన్య ప్రజల నుండి అందే ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జీ చిన్నారెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆయన్ని 'ప్రజావాణి' పర్యవేక్షణ కోసం నియమించిన విషయం తెలిసిందే. మంగళవారం నాడాయన మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ, ఉపాధి కల్పనకై అధిక సంఖ్యలో విజ్ఞాపనలు వస్తున్నందున వాటిని పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మంగళవారం జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి 1,869 ఫిర్యాదులు అందాయని తెలిపారు. రెవెన్యూ , పోలీస్ , మున్సిపల్ , పౌరసరఫరాల శాఖ, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ, ఉపాధి, విద్య ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ, పశుసంవర్థక శాఖ, పరిశ్ర మలు, అటవీ, విద్యుత్, నీటిపారుదల, దేవాదాయ తదితర శాఖలకు సంబంధించి 16 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామనీ, ప్రజలు నేరుగా తమ అర్జీలను అధికారులకు అందచేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రజావాణి ప్రత్యేక అధికారి, సీడీఎంఏ శ్రీమతి దివ్య ఇతర అధికారులు కూడా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

కేరళలో ఎల్డీఎఫ్ లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదల

- సీపీఐ(ఎం) 15 స్థానాల్లో పోటీ
- సీపీఐ 4, కేరళ కాంగ్రెస్ 1 స్థానంలో పోటీ : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి గోవిందన్ మాస్టార్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను కేరళలోని అధికార వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్డీఎఫ్) ప్రకటించింది. కేరళలో 20 లోక్‌సభ స్థానాలకు గాను ఎల్డీఎఫ్ తరపున సీపీఐ(ఎం) 15, సీపీఐ 4, కేరళ కాంగ్రెస్ (మణి) 1 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు మంగళవారం నాడు తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి గోవిందన్ మాస్టర్ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. సీపీఐ(ఎం) ప్రస్తుత ఎంపీ ఎఎం ఆరిఫ్ (అలప్పుజ), రాజ్యసభ ఎంపీ, కేంద్ర కమిటీ సభ్యులు ఎలమరం కరీం (కోజికోడ్), సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్ (పాలక్కాడ్), కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కె. రాధాకృష్ణన్ (అలత్తూరు), సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఆర్థిక మంత్రి టిఎం థామస్ ఐజాక్ (పతనంతిట్ట), కేంద్ర కమిటీ సభ్యురాలు, మాజీ ఆరోగ్య మంత్రి కె.కె.శైలజ టీచర్ (వడకర), మాజీ విద్యా శాఖ మంత్రి సి రవీంద్రనాథ్ (చాలకుడి), కన్నూర్ జిల్లా కార్యదర్శి ఎంవీ జయరాజన్ (కన్నూర్), మాజీ ఎంపీ జాయిస్ జార్జ్ (ఇడుక్కి), వి జాయ్ (అట్టింగల్), ఎం ముఖేష్ (కొల్లం), కెజె షైన్ టీచర్ (ఎర్నాకులం), కెఎస్ హంజా (పొన్నాని), డీవైఎఫ్ఐ నాయకుడు వి వాసిఫ్ (మలప్పురం), ఎంవీ బాలకృష్ణన్ మాస్టర్ (కాసరగోడ్) సీపీఐ(ఎం) తరపున పోటీ చేస్తున్నారు. సీపీఐ నుంచి అనీరాజా (వయనాడ్), ఎస్. పన్నయన్ రవీంద్రన్ (తిరువనంతపురం), ఎస్. సిఎ అరుణ్ కుమార్ (మావెలిక్కర), వీఎస్ సునీల్‌కుమార్ (త్రిసూర్) పోటీ చేస్తారు. కేరళ కాంగ్రెస్ (మణి) నుంచి థామస్ చాజిక్కడన్ (కొట్టాయం) ఎల్డీఎఫ్ అభ్యర్థులుగా పోటీ చేయనున్నారు.



సంపాదకీయం

ఎవరి ప్రయోజనాలకు...?

ప్రజా సమస్యలపై ఏనాడు నోరు విప్పని ఈ దేశ ప్రధాని, ప్రజల భావోద్రేకాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందేందుకు ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) విషయంలో మాత్రం అసంబద్ధ ఉదాహరణలతో ఉపన్యాసాలు దంచి కొడుతున్నారు. 'భిన్నత్వంలో ఏకత్వం' ఉన్న దేశ ప్రజల మధ్య ఉమ్మడి పౌరస్మృతి' పేరుతో చిచ్చుపెట్టి మైనారిటీ వర్గాలను టార్గెట్‌గా చేస్తున్న వ్యూహరచనలో భాగమే తాజా పరిణామాలు.

భిన్న మతాలు, సంస్కృతులున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది అసాధ్యమైన విషయం. మతాన్ని బట్టి భిన్న మైన నమ్మకాలు, విశ్వాసాలు ఉంటాయి. జన గణనలో మతం కాలమ్‌లో "సర్నా"ను చేర్చాలన్న జార్ఖండ్ ప్రకృతి ఆరాధకుల డిమాండ్ ఉండనే ఉంది. హిందువుల్లోనూ భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించే వాళ్లున్నారు. ముస్లింలలోనూ షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరించే ముస్లింలున్నారు. క్రైస్తవులు మెజారిటీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం సంప్రదాయాలే గానీ మతం కాదు. ఆస్తుల వారసత్వం విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చట్టాలున్నాయి.

యూసీసీ బిల్లును త్వరలోనే తీసుకువస్తామని కూడా సెలవిచ్చి, ప్రమాదం పొంచి ఉందని బారువా సంకేతాలిచ్చారు. మరోవైపు, ఉత్తరాఖండ్‌లో ఆదివాసిలను మినహాయించింది. కానీ, అక్కడి ముస్లిం, ఇతర మైనారిటీలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. తమ మత విశ్వాసాలను దెబ్బతీస్తున్నారని, తమకు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కును కాలరాస్తున్నారని ఆవేదన వెలిబుచ్చడంలో ఆశ్చర్యం లేదు.

ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని గత పదేండ్ల మోడీ పాలనలో వివిధ రకాల చట్టాలు అమల్లోకి వచ్చాయి. అయితే యూసీసీ విషయంలో బీజేపీ ఆటలు ఇంకా సాగడం లేదు. రెండు మూడుసార్లు ప్రయత్నించినా విఫలమైంది. ఇక లాభంలేదని నెమ్మదిగా రాష్ట్రాల్లో అమలుకు చట్టాలు చేయడం ద్వారా మైనారిటీలపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇటీవలనే ఉత్తరాఖండ్‌లో ఇది చట్టమైంది. తాజాగా 1935వ సంవత్సరం నాటి 'ముస్లిమ్ మ్యారేజెస్ అండ్ డివోర్సెస్ రిజిస్ట్రేషన్ యాక్ట్' రద్దుకు అస్సాం శాసనసభ శుక్రవారం నాడు ఆమోదముద్ర వేసింది. దీంతో రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు దిశగా ఇదొక ముఖ్యమైన అడుగు అవుతుందని ఆ రాష్ట్ర మంత్రి జయంత మల్లా బారువా ఈ చట్టం రద్దు వెనుక ఉన్న ఉద్దేశాన్ని వెల్లగక్కారు. ఈ చట్టాన్ని రద్దు



చేయడం వల్ల రాష్ట్రంలో బాల్యవివాహాలను నిలువరించ వచ్చన్న అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తనకు తానుగా బాల్యవివాహాల వ్యతిరేక ఉద్యమ సంస్కర్తగా ప్రచారం చేసుకోవడానికి తహతహలాడుతున్నారు. వధూవరులకు 18-21 ఏండ్లు నిండకుండానే పెండ్లి చేసుకోవడానికి అనుమతినిచ్చే శతాబ్దం క్రితం నాటి చట్టం మనకు అవసరమా? అని సీఎం హిమంత 'ఎక్స్' వేదికగా చెప్పుకొచ్చారు. అందుకే ఈ చట్టాన్ని రద్దు చేయడం అస్సాం చరిత్రలోనే కాకుండా దేశచరిత్రలోనే ఒక మేలిమలుపు అవుతుందని అర్థం వచ్చేలా పెద్దపెద్ద ప్రవచనాలే వల్లించారు. ఈ దేశాన్ని మనువుకాలం నాటికి మోసుకుపోవడానికి ఆర్‌ఎస్‌ఎస్- బీజేపీ చేస్తున్న యత్నాలను ఆయన విస్మరించి నట్టున్నారు.

యూసీసీ జోలికి రాజ్యాంగ నిర్మాతలే వెళ్లలేదు. ఎందుకంటే భిన్న మతాలు, సంస్కృతుల సమ్మేళనమైన భారత దేశంలో యూసీసీ వల్ల ఉపయోగం లేదని, పైగా అది సమస్యలను తీసుకు వస్తుందని గ్రహించి రాజ్యాంగంలో 25, 26, 27, 28 అధికరణలను చొప్పించారు. ప్రతి వ్యక్తీ తనకు ఇష్టమొచ్చిన మతాన్ని స్వీకరించి, ఆచరించవచ్చని ఈ రాజ్యాంగ అధికరణలు స్పష్టం చేస్తున్నాయి. ఎటొచ్చీ మోడీ నాయకత్వంలోని బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44వ అధికరణను అడ్డం పెట్టుకొని దాన్ని ఉమ్మడి పౌరస్మృతికి వర్తింపచేయాలని తెగ ఆరాటపడి పోతున్నది. ముస్లిం తలాక్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా యూసీసీ కోసం తొలి అడుగు వేశానని చెప్పుకునే బీజేపీ ఇప్పుడు తమ పార్టీ పాలిత రాష్ట్రాల్లో వారికి హక్కులు కల్పించే చట్టాలను ఒక్కొక్కటిగా రద్దు చేసుకుంటూ వస్తోంది. అందులో భాగమే అస్సాంలో ముస్లిం వివాహాల చట్టం రద్దు చర్య. అతి చిన్న రాష్ట్రాల్లో ఒకటైన అస్సాం చేసిన ఒక చర్య గురించి ఇంతలా పట్టించుకోవాలా అనే సందేహం వద్దు. దీని వెనుక బీజేపీ అతిపెద్ద ఎజెండానే ఉంది. ముస్లిం వివాహ రిజిస్ట్రార్ల నుంచి రికార్డులను స్వాధీనం చేయాలన్న ఆదేశాలు అందులో భాగమే.

యూసీసీ బిల్లును త్వరలోనే తీసుకువస్తామని కూడా సెలవిచ్చి, ప్రమాదం పొంచి ఉందని బారువా సంకేతాలిచ్చారు. మరోవైపు, ఉత్తరాఖండ్‌లో ఆదివాసిలను మినహాయించింది. కానీ, అక్కడి ముస్లిం, ఇతర మైనారిటీలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. తమ మత విశ్వాసాలను దెబ్బతీస్తున్నారని, తమకు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కును కాలరాస్తున్నారని ఆవేదన వెలిబుచ్చడంలో ఆశ్చర్యం లేదు. గుజరాత్‌లోనూ బీజేపీ ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతి బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉంది. బీజేపీనే మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే యూసీసీ బిల్లును దేశ వ్యాప్తంగా అమలయ్యేలా తీసుకురావాలని ఆలోచిస్తున్నట్టు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుందనేది పచ్చి నిజం.

అబుదాబీలో ఏం జరుగుతోందంటే...!

అబుదాబీలో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) సభ్య దేశాల మంత్రుల పదమూడవ సమావేశం (ఎంసి13) ఫిబ్రవరి 26-29 తేదీలలో జరుగుతున్నది. ఈ సమావేశాలలో ప్రతి దేశం తన అజెండాను ముందు పెట్టి దానికి మద్దతు కూడగడుతున్నది. రాజధాని ఢిల్లీలో సమావేశమయ్యేందుకు బయలుదేరిన రైతులను ఒక వైపు పంజాబ్-హర్యానా సరిహద్దుల్లో ఢిల్లీకి రెండువందల కిలోమీటర్ల దూరంలో ఫిబ్రవరి 13 నుంచి హర్యానా బీజేపీ ప్రభుత్వం నిలువరించింది. ఆటంకాలను అధిగమించి ముందుకు వస్తే అడ్డుకునేందుకు రోడ్ల మీద కందకాలు, శత్రుదేశం దండెత్తి వచ్చినపుడు ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన మాదిరి అన్ని చర్యలతో ఢిల్లీలో నరేంద్రమోడీ ప్రభుత్వ పోలీసులు కాచుకొని ఉన్నారు. ఐరోపాలో అనేక దేశాల్లో రైతులు తమ సమస్యల మీద ఉద్యమిస్తున్నారు. డబ్ల్యుటిఓ నిబంధనలు రైతాంగానికి నష్టదాయకంగా ఉన్నందున దాన్నుంచి తప్పుకోవాలని దేశమంతటా రైతులు వివిధ రూపాల్లో డిమాండ్ చేశారు. ఈ పూర్వరంగంలో అబుదాబీలో ఏం జరగనుందనేది ఆసక్తికరంగా మారనుంది. గతంలో మాదిరి మన ప్రభుత్వం లొంగిపోతుందా? దేశ పౌరుల ప్రయోజనాలను కాపాడుతుందా ?



ఎం కోటేశ్వరరావు
8331013288

ప్రపంచ వాణిజ్య సంస్థ పేరులోనే కార్పొరేట్ల వాణిజ్య ప్రయోజనాలను కాపాడేందుకు ఏర్పడిందన్న భావం ధ్వనిస్తున్నది. ప్రతిదీ లాభనష్టాల లెక్కలు తప్ప వాటికి మరొకటి పట్టదు.అక్కడ కూడా పేద-ధనిక దేశాల పెనుగులాటే జరుగుతున్నది. తమకు అనుకూలంగా ఉంటే డబ్ల్యుటిఓ నిబంధనలను అమలు జరపాలని ధనిక దేశాలు పట్టుబడతాయి. లేదనపుడు దాన్ని పక్కనపెట్టి విడివిడిగా దేశాలతో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. మొత్తంగా చూసినపుడు ధనిక దేశాలకు అనుకూలంగానే ఆ సంస్థ నిబంధనలు ఉన్నాయి. వాటిని సంస్కరించాలని పేద దేశాలు పట్టుబడుతుండగా మరింతగా తమకు అనుకూలంగా మలచుకోవాలని ధనిక దేశాలు చూస్తున్నాయి. అందుకే అనేక అంశాల మీద దశాబ్దాల తరబడి ఒప్పందాలు కుదరక ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. కతార్‌లోని దోహాలో 2001లో ప్రపంచ వాణిజ్య చర్చలు ప్రారంభమయ్యాయి. అందుకే వీటిని దోహా దఫా చర్చలు అని పిలుస్తున్నారు. అప్పటి నుంచి ఇప్పుడు అబుదాబీ వరకు పదమూడు సార్లు మంత్రులు చర్చలు జరిపారు. వ్యవసాయ సబ్సిడీలకు సంబంధించి 2008లో ఏర్పడిన ప్రతిష్ఠంభన ఇప్పటికీ కొనసాగుతోంది. ముగింపు పలకాలని 2015లో అమెరికా కోరింది. చర్చలకు కాలం చెల్లిందని, దోహా దఫా ముగిసినట్లేనని 2017లో అనేక మంది విశ్లేషకులు వ్యాఖ్యానించారు. అయితే నైరోబీలో 2015లో జరిగిన మంత్రుల పదవ సమావేశంలో సంప్రదింపులు కొనసాగించాలని సభ్యులందరూ చెప్పినందున కొనసాగుతాయని డబ్ల్యుటిఓ ప్రకటించింది. తరువాత కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది.

ప్రపంచ వాణిజ్య సంస్థ రూపొందించిన నిబంధనల ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలు తమ వ్యవసాయ ఉత్పత్తుల మొత్తం విలువలో ఐదు, వర్ధమాన దేశాలు పది శాతం వరకు సబ్సిడీలు ఇవ్వవచ్చు.భారత్, చైనా వంటి దేశాలు అంతకు మించి ఎక్కువే ఇస్తున్నాయని, భారత్ 60-70శాతానికి సమంగా ఇస్తున్నట్లు ఆరోపించిన అమెరికా ఆ మేరకు డబ్ల్యుటిఓకు ఫిర్యాదు చేసింది. అదే విధంగా ప్రభుత్వం ఆహార ధాన్యాలను నిల్వచేయటాన్ని దానికోసం ఎఫ్‌సిఐ నిర్వహణ, ప్రజాపంపిణీ వ్యవస్థలను కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఈ కారణంగానే అమెరికా, తదితర ధనిక దేశాలను సంతుష్టీకరించేందుకు వీటికి ఎసరు పెట్టే ఎత్తుగడలో భాగంగా మూడు సాగు చట్టాలను రాష్ట్రాలతో సంప్రదించకుండా, పార్లమెంటరీ కమిటీకి పంపకుండా హడావుడిగా 2020లో ఆమోదించిన సంగతి తెలిసిందే. వాటిని వెనక్కు తీసుకున్న తరువాత ఇప్పుడు కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించటం కుదిరేది కాదని, కావాలంటే మూడు రకాల పప్పులు, పత్తి, మొక్కజొన్నలను ఐదేండ్ల పాటు కనీస మద్దతు ధరలకు కొంటామని, అది కూడా రైతులు పంటమార్పిడి పద్దతిని అనుసరిస్తేనే అనే షరతు పెట్టారు. దీనికి అంగీకరిస్తే రైతుల కొంప కొల్లేరే.

మన దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ మందికి ఉపాధితో పాటు రాబడి కల్పిస్తున్నది పాడి పరిశ్రమ. దీనికి కూడా ధనిక దేశాలు ఎసరు పెట్టాయి. డబ్ల్యుటిఓ పేరుతో పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలని వత్తిడి చేస్తున్నాయి. ఆ ప్రమాదం మెడ మీద కత్తిలా వేలాడుతూనే ఉంది. స్టాటిస్టా సంస్థ సమాచారం ప్రకారం ఐరోపా యూనియన్‌లోని 27 దేశాల జనాభా 49 కోట్లు కాగా ఆక్కడ పాల ఉత్పత్తి 2023లో 14.3 కోట్ల టన్నులు, నూటనలభై కోట్ల మంది ఉన్న మన దేశంలో పది కోట్ల టన్నులు, అమెరికాలో 10.4 కోట్ల టన్నులు, చైనాలో 5 కోట్ల టన్నులు ఉంది. కేవలం 52లక్షల జనాభా ఉన్న న్యూజిలాండ్ రెండు కోట్ల టన్నులు ఉత్పత్తి చేస్తున్నది. ఒక్క చైనా మినహా మిగిలిన దేశాలన్నీ పెద్ద ఎత్తున పాలు, పాల ఉత్పత్తులకు సబ్సిడీలు ఇచ్చి కారుచౌకగా మన దేశంలో కుమ్మరించాలని చూస్తున్నాయి. అదే జరిగితే పాడి రైతులు కుదేలు కావటం ఖాయం. గతంలో రైతులు, పారిశ్రామిక, వాణిజ్యవేత్తల నుంచి వచ్చిన వత్తిడి, దానిలో అమెరికా భాగస్వామిగా లేనందున ఆర్‌సిఇపి ఒప్పందంలో చేరేందుకు మన దేశం తిరస్కరించింది. లేకుంటే ఇప్పటికే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా నుంచి పాల ఉత్పత్తులు ఇబ్బడిముబ్బడిగా వచ్చి ఉండేవి. వచ్చే



20 సంవత్సరాల వరకు పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకోకుండా ఉంటేనే మన పరిశ్రమ మనుగడలో ఉంటుందని ఒక నివేదిక పేర్కొన్నది. పదమూడు సంవత్సరాల పాటు అముల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసి 2023 చివరిలో తప్పుకున్న ఆర్‌ఎస్ సోధీ దిగుమతుల గురించి హెచ్చరించారు. అమెరికా, ఐరోపాయూనియన్, ఇతర దేశాలతో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు, వాటి ఉత్పత్తులకు అనుమతి ఇస్తే పరిస్థితిని ఊహించలేమని కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌కు రాసిన లేఖలో స్పష్టం చేశారు. న్యూజిలాండ్‌లో స్థానిక అవసరాల కంటే 14 రెట్లు ఎక్కువ ఉత్పత్తి జరుగుతోందని వారు మనదేశం మీద కన్నువేశారని చెప్పారు. మన దేశంలో సగానికి పైగా పాడి పరిశ్రమ అసంఘటిత రంగంలో ఉన్నందున ముందు రైతులు దెబ్బ తింటారు.

పాడి తరువాత మనదేశంలో కోళ్ల పరిశ్రమ ముఖ్యమైనది. ఈ రంగంలో తన ఉత్పత్తులను కుమ్మరించాలని అమెరికా చూస్తున్నది. ప్రపంచ వాణిజ్య సంస్థలో మన మీద దాఖలు చేసిన కేసులో అమెరికా గెలిచింది. ఆ సాకుతో కోళ్ల ఉత్పత్తుల దిగుమతి పన్నును భారీగా తగ్గించేందుకు నరేంద్రమోడీ సర్కార్ అంగీకరించింది. గతంలో యుపిఏ ప్రభుత్వం అమెరికాలో వచ్చి న బర్డ్‌ఫ్లూ కారణంగా అమెరికా నుంచి దిగుమతులపై 2007 లో నిషేధం విధించింది. వ్యాధి తగ్గిన తరువాత కూడా దాన్ని ఎత్తివేయలేదంటూ అమెరికా కేసు దాఖలు చేసింది. దాని మీద 2014 అక్టోబరులో తీర్పు వచ్చింది.

పాడి తరువాత మనదేశంలో కోళ్ల పరిశ్రమ ముఖ్యమైనది. ఈ రంగంలో తన ఉత్పత్తులను కుమ్మరించాలని అమెరికా చూస్తున్నది. ప్రపంచ వాణిజ్య సంస్థలో మన మీద దాఖలు చేసిన కేసులో అమెరికా గెలిచింది. ఆ సాకుతో కోళ్ల ఉత్పత్తుల దిగుమతి పన్నును భారీగా తగ్గించేందుకు నరేంద్రమోడీ సర్కార్ అంగీకరించింది. గతంలో యుపిఏ ప్రభుత్వం అమెరికాలో వచ్చిన బర్డ్‌ఫ్లూ కారణంగా అమెరికా నుంచి దిగుమతులపై 2007 లో నిషేధం విధించింది. వ్యాధి తగ్గిన తరువాత కూడా దాన్ని ఎత్తివేయలేదంటూ అమెరికా కేసు దాఖలు చేసింది.దాని మీద 2014 అక్టోబరులో తీర్పు వచ్చింది. తొలి రోజుల్లో అమలు చేసేందుకు నరేంద్రమోడీ సర్కార్ అంగీకరించకపోయినా, వాణిజ్య ఆంక్షలకు పూనుకుంటామని అమెరికా బెదిరించటంతో దిగుమతులతో పాటు అప్పటి వరకు ఉన్న పన్ను మొత్తాన్ని ఐదు శాతానికి తగ్గించేందుకు 2017లో మోడీ అంగీకరించారు. మన దేశంలోని కోళ్ల పరిశ్రమ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించటంతో దిగుమతులు ప్రారంభం కాలేదు. దీనికి ప్రతిగా మన దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై ఇస్తున్న 600 కోట్ల డాలర్ల మేర రాయితీ పన్ను డోనాల్డ్ ట్రంప్ రద్దు చేసి మన ఎగుమతులను దెబ్బతీశాడు. దీనితో పాటు మరికొన్ని వివాదాలు కొనసాగుతుండటంతో కోళ్ల ఉత్పత్తుల దిగుమతులు అమలు కాలేదు. ఇప్పటికీ అదే పరిస్థితి. ఈలోగా మన రైతులు అమెరికా కోడి కాళ్ల దిగుమతులను అనుమతించకుండా నిరోధించాలని సుప్రీం కోర్టుకు వెళ్లారు, ఆ కేసు ఇంకా తేలలేదు.ప్రస్తుతం అమెరికా కోళ్ల ఉత్పత్తులపై దిగుమతి పన్ను వందశాతం ఉంది. అయినప్పటికీ అక్కడి నుంచి దిగుమతి చేసుకుంటే మన మార్కెట్ ధరల కంటే తక్కువకు విక్రయించవచ్చని చెబుతున్నారు. మన వినియోగదారులకు తక్కువ ధర కావాలి గనుక మాంసం ఎక్కడిదన్నదానితో నిమిత్తం ఉండదు. మనదేశంలో ఒక టన్ను కోడి మాంసానికి 1,800 డాలర్లు ఖర్చు అవుతుంది. అదే అమెరికాలో 700 నుంచి 800 డాలర్లు, ఈ లెక్కన వందశాతం పన్ను చెల్లించి దిగుమతి చేసుకున్నప్పటికీ 1,500-1,600 డాలర్లకే అందించవచ్చు.అమెరికా పౌరులు కోడి కాళ్లను తినరు గనుక మనకు మరింత చౌకగా దొరుకుతాయి.

వ్యవసాయంతో పాటు అన్ని రకాల సబ్సిడీలను పరిమితం చేయాలి లేదా తొలగించాలన్నది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధన. ఆ దిశగానే పదేండ్ల మోడీ పాలన సాగింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, బడ్జెట్, జిడిపిలతో పోలిస్తే వాస్తవ కేటాయింపు తగ్గుతున్నది. ఉదాహరణకు ఎరువుల సబ్సిడీ తీరు తెన్నులు చూద్దాం. యుపిఏ పాలనా కాలంలో 2008-2009 నుంచి 2013-14వరకు ఆరేండ్ల కాలంలో సగటున ఏడాదికి ఎరువులకు ఇచ్చిన సబ్సిడీ రు.59వేల కోట్లు. నరేంద్రమోడీ ఏలుబడి తొలి ఆరు సంవత్సరాల సగటు 71వేల కోట్లు ఉంది. ప్రపంచ వాణిజ్య సంస్థ సబ్సిడీలకు తీసుకున్న ప్రాతిపదికతో మనదేశంతో సహా అనేక దేశాలు నష్టపోతున్నాయి. 1986-1988లో ఉన్న ధరలను ప్రాతిపదికగా తీసుకొని వర్ధమాన దేశాలలో మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల విలువలో పదిశాతం సబ్సిడీలుగా ఇవ్వవచ్చు. అదే ఇప్పటికీ కొనసాగుతున్నది. ఈ కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణం, పెరిగిన విలువను పరిగణనలోకి తీసుకోవాలని వర్ధమాన దేశాలు కోరుతున్నాయి. నిబంధనల్లో పీస్ క్లాజ్ అని ఒకటి ఉంది. దీన్నే సంధి కాలం అని కూడా అంటున్నారు. దీని ప్రకారం ఏవైనా ప్రభుత్వాలు సేకరించిన ఆహార ధాన్యాలను ఎగుమతి చేయకూడదు. అయితే గతేడాది, ఈ ఏడాది దేశంలో ఆహార ధరలు పెరిగిన కారణంగా కేంద్ర ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో బియ్యం, గోధుమలను విక్రయిస్తున్నది. దీన్ని ఇతర దేశాలు తప్పు పడుతున్నాయి. ఇవి అంతర్జాతీయ మార్కెట్లకు చేరుతున్నాయని, ఇది నిబంధనలను ఉల్లంఘించటమే అని అభ్యంతరాలు తెలుపుతున్నాయి.

ప్రపంచ వాణిజ్య సంస్థలో తనకున్న పలుకబడిని ఉపయో గించుకొని అమెరికా రక్షణ చర్యలకు పాల్పడుతోంది. అబుదాబీ సమావేశంలో కూడా ఈ దిశలోనే తన అజెండాను ముందుకు నెట్టవచ్చు. ఈ సంస్థ అప్పీళ్ల విచారణ కోర్టులో న్యాయమూర్తుల నియామకాన్ని అడ్డుకొంటున్న కారణంగా 2019 నుంచి ఎలాంటి విచారణలూ లేవు. ఏడాదికేడాది వివాదాలు పెరుగు తున్నాయి. అమెరికా ప్రయోజనాలకే అగ్ర పీఠం అనే పద్దతిలో ఆలోచించటం, ఆ దిశగా ముందుకు పోవటం ఇటీవలి కాలంలో పెరిగింది. దానిలో భాగంగానే మనకు ఉపయోగపడని, మన మాట చెల్లుబాటుగాని డబ్ల్యుటిఓ నుంచి వైదొలగాలని అమెరి కాలోని కొందరు తమ ప్రభుత్వం మీద వత్తిడి తెస్తున్నారు.

ప్రపంచ వాణిజ్య సంస్థలో తనకున్న పలుకబడిని ఉపయోగించుకొని అమెరికా రక్షణ చర్యలకు పాల్పడుతోంది. అబుదాబీ సమావేశంలో కూడా ఈ దిశలోనే తన అజెండాను ముందుకు నెట్టవచ్చు. ఈ సంస్థ అప్పీళ్ల విచారణ కోర్టులో న్యాయమూర్తుల నియామకాన్ని అడ్డుకొంటున్న కారణంగా 2019 నుంచి ఎలాంటి విచారణలూ లేవు. ఏడాదికేడాది వివాదాలు పెరుగుతున్నాయి. అమెరికా ప్రయోజనాలకే అగ్ర పీఠం అనే పద్దతిలో ఆలోచించటం, ఆ దిశగా ముందుకు పోవటం ఇటీవలి కాలంలో పెరిగింది. దానిలో భాగంగానే మనకు ఉపయోగపడని, మన మాట చెల్లుబాటుగాని డబ్ల్యుటిఓ నుంచి వైదొలగాలని అమెరికాలోని కొందరు తమ ప్రభుత్వం మీద వత్తిడి తెస్తున్నారు. ఇతర దేశాల ఉత్పత్తుల మీద దిగుమతి సుంకాలు విధిస్తూ బస్తీమే సవాల్ అంటున్నారు. ప్రపంచీకరణ తెచ్చిన తిరోగమన పరిణామాలు, పర్యవసానాల పూర్వరంగంలో ప్రపంచీకరణకు వ్యతిరేకత వెల్లడవుతున్నది. ఈ కారణంగానే డబ్ల్యుటిఓలో సంస్కరణలు తేవాలన్న వాంఛకు మద్దతు పెరుగుతున్నది.తనకు దక్కని ప్రయోజనాలను అమెరికా అంగీకరిస్తుందా ? ప్రపంచ వాణిజ్య సంస్థను ఒక ఆయుధంగా మలచుకొని ఇతర దేశాలను దెబ్బతీస్తుందా అన్నది చూడాల్సి ఉంది. అబుదాబీలో ఏం జరుగనుందో అని అన్ని దేశాలూ ఎదురు చూస్తున్నాయి.

"మానవాళికి సైన్స్ మాత్రమే రక్ష"

చరిత్ర చదువని వారు చరిత్ర నిర్మించలేరు అంటారు నవభారత నిర్మాత బిఆర్ అంబేద్కర్. నేటి తరం సర్ సి.వి.రామన్ (చంద్రశేఖర్ వెంకట రామన్) చరిత్ర తప్పకుండా చదువాలి. గొప్ప శాస్త్రవేత్తగా దేశానికి ఎనలేని పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. రామన్ సేవలకు గుర్తింపుగా ఆసియా ఖండంలోనే నోబెల్ పురస్కారం అందుకున్న మొట్ట మొదటి వ్యక్తిగా గుర్తింపుపొందారు. 7 నవంబర్ 1888న తమిళనాడులోని తిరుచురపల్లిలో చంద్రశేఖర్ రామనాథన్ అయ్యర్, పార్వతి అమ్మల్ దంపతులకు రామన్ జన్మించారు. 12 ఏళ్లకే మెట్రిక్యులేషన్ పూర్తిచేసి మద్రాస్ యూ నివర్సిటీ నుంచి భౌతిక శాస్త్ర మాస్టర్ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా రామన్ చరిత్ర సృష్టించారు. కాంతి ధర్మాలపై అనేక పరిశోధనాత్మక వ్యాసాలు రాశాడు. కాంతి పరి క్షేపణం గురించి పరిశోధనలు చేసి పారదర్శ కంగా ఉన్న ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి ప్రసరించినప్పుడు తన స్వభా వాన్ని మార్చుకుంటుందని సర్ సివి రామన్ తన పరిశోధనలను రామన్ ఎఫెక్ట్‌గా 28 ఫిబ్రవరి 1928లో ప్రతిపాదించాడు. దీనికి 1930లో నోబెల్ పురస్కారం వచ్చింది.శాస్త్ర సాంకేతిక రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1954లో దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్నను సివి రామన్‌కు ప్రకటించింది. దేశం గర్వించదగ్గ భారతరత్నం సివి రామన్ 82 ఏండ్ల వయసులో 21 నవంబర్ 1970లో కన్ను మూశారు.

"నా జీవితం పూర్తిగా విఫలమైంది నేను ఈ దేశంలో నిజమైన విజ్ఞాన శాస్త్రాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తానని అనుకున్నాను కానీ మన వద్ద ఉన్నది పాశ్చాత్య దేశాల అనుచరులు మాత్రమే" అని రామన్ అన్న మాటలు మనం గమనంలో ఉంచుకోవాలి. పాలకులు తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం కావాలని ప్రజలను శాస్త్రీయ వైజ్ఞానిక దృక్పథానికి దూరం చేస్తున్నారని, పరిశోధనా రంగాలను ప్రోత్సహించడం లేదని రామన్ మాటల్లో దాగి ఉన్న నిగూఢ అర్థం. నా మతం సైన్స్ జీవితాంతం దానినే ఆరాధిస్తా అని చెప్పిన గొప్ప దార్శనికుడు సివి రామన్.

భారతీయుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడానికి, వైజ్ఞానిక స్ఫూర్తి నింపడానికి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని 28 ఫిబ్రవరి 1987 నుండి ప్రతీ యేటా నిర్వహించుకుంటున్నాం. ప్రతి ఏడాది సైన్స్ దినోత్సవానికి ఒక ఇతివృత్తం (Theme)ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించడం పరిపాటి.

2024లో 'Indigenous Technologies for Viksit Bharath' "వికసిత్ భారత్ కోసం స్వదేశీ సాంకేతికతలను' ప్రోత్సహించడం ప్రపంచ ఆందోళనలను పరిష్కరించడంలో సహాయపడడం సైన్స్ ద్వారా భారత దేశాన్ని 'ఆత్మనిర్భర్ భారత్‌గా మార్చాలి అనే థీమ్‌ను నేష నల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ (NCSTC) ప్రకటించింది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ ప్రకారం భారతీయుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, హేతుబద్ధమైన ఆలోచనను విధిగా పెంపొందించాలి. గత 75 సంవత్సరాల లో భారత దేశం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ఎంతో పురోభివృద్ధి సాధించింది. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న మొదటి ఐదు దేశాల్లో భారతదేశం కూడా ఉండడం మనకెంతో గర్వకారణం. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో ప్రస్తుతం భారతదేశం 40వ స్థానంలో ఉంది. 2015లో భారత దేశం ర్యాంకు 81. భారతదేశం నుండి 90000 పెటెంట్లు రిజిస్టర్ చేయడం ద్వారా పరిశోధనా రంగంలో పురోగతినీ మనం అర్థం చేసుకోవచ్చు.



బాల్యం నుండే బాలబాలికల్లో పాలకులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అమూర్త భావనలను, మూఢనమ్మకాలను పెంపొందించడం వల్ల వారిలో మూఢనమ్మకాలు పెరుగుతూ, శాస్త్రీయ వైఖరులు తగ్గుతున్నాయి. పాలకులు మత విశ్వాసాలను మూఢనమ్మకాలను ప్రజల్లో పెంచి పోషిస్తున్న ఈ తరుణంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి దేశ ప్రజలలో శాస్త్రీయ వైఖరులు పెంపొందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

ఆధునిక మానవాళి అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలకు మూలం సైన్స్. అంతరిక్షయానం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన్ని మనం వాడుతున్నాం. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి నుండి ప్రజలను కాపాడింది సైన్స్ మాత్రమే. ఏ మత విశ్వాసాలు కానీ మూఢ నమ్మకాలుగానీ ప్రజలను కాపడలేదు. కారల్‌మార్క్స్ చెప్పినట్లు తత్వవేత్తలు సమాజాన్ని పరిపరి విధాలుగా విశ్లేషిస్తారు, కానీ చేయాల్సింది సమాజాన్ని మార్చడమే. సమాజాన్ని వైజ్ఞానిక దృక్పథం వైపు మార్చి, చీకటి నుండి కాంతి వైపు ప్రయాణించేలా చేసే శక్తి కేవలం సైన్స్‌కు మాత్రమే ఉంది. ఆ శక్తిని ప్రజలకు అందించేది పాలకులు, గురువులే.

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ కోసం జాతీయ అవార్డులు అందజేయడం ద్వారా ప్రజలలో సైన్స్‌కు ప్రాచుర్యం కల్పించడం, బాలలను శాస్త్రీయ పరిశోధనల వైపు ప్రోత్సహించడం, ఇన్నోవేషన్ హబ్, స్టార్టప్‌లు ఏర్పాటు చేయడం. మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలను ప్రచారం చేయడం విద్యాసంస్థల్లో సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయడం వర్క్‌షాప్‌లు ఉపన్యా సాలు సెమినార్‌లు నిర్వహించడం. శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో తాజా పురోహితులు విజయాలపై విశ్లేషణలు ప్రదర్శించడం, శాస్త్రీయ విజ్ఞాన ప్రాముఖ్యతను రోజువారి జీవితంలో ఉపయోగాలని తెలియజేసే సమాచారాన్ని వ్యాప్తి చేయడంతో ప్రజల ఆలోచనా సరళిని మార్చవచ్చు.


సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌తో దేశీయికరణ స్వయం సమృద్ధి సాధించడం, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశ ప్రగతిలో ఎదురయ్యే సవాలను పరిష్కరించడం, ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం భారతదేశ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా భారతదేశాన్ని వికసిత ఆత్మనిర్భర్‌గా మార్చడంలో ప్రాముఖ్యత ఇవ్వడం. 2047 అమఅత్ కాల్ దీక్షిత్ భారత్‌ను సాధించే ప్రక్రియలో ఈ సంవత్సరం ఎంచుకున్న థీమ్ ఒక ముందడుగు.ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం వల్ల ప్రశించేతత్వం, హేతుబద్ధమైన ఆలోచన, మానవీయత, సెక్యులరిజం వంటి లక్షణాలు పెంపొందుతాయి.భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలు కలిగిన పౌరులుగా తీర్చిదిద్దబడుతారు. పౌర సమాజంలో శాస్త్రీయ వైఖరులు పెంచే బాధ్యత మనందరిది.

(నేడు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం)

- పాకాల శంకర్‌గౌడ్,
9848377734

బీజేపీ 210 సీట్లు దాటడం గగనమే

రాబోయే లోక్‌సభ ఎన్నికలలో మోదీ నిర్దేశించుకున్న 370 సీట్ల లక్ష్యం చేరుకోవడం ఎంత అసాధ్యమో, బీజేపీ 200 సీట్లు దాటడం ఎంత గగనమో రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే అర్థమవుతుంది. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మొత్తం 128 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. వీటిలో బీజేపీ 2019 ఎన్నికలలో 29 స్థానాలు గెలిచింది. కర్నాటకలోని 28 స్థానాలకుగాను 25 స్థానాలు, తెలంగాణలో నాలుగు స్థానాలను బీజేపీ గెలిచింది. ఇప్పుడు కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ రాష్ట్రంలో బీజేపీ 10 స్థానాలకు పరిమితం అయ్యే అవకాశం ఉన్నది. తెలంగాణలో గెలిచిన నాలుగు స్థానాలకు అటు ఇటుగా ఉండొచ్చు. తమిళనాడు, కేరళలో సీట్లు పొందే అవకాశం లేదు. తమిళనాడులో ఎన్డీఏ పక్షమైన ఏఐడీఎంకే కూడా ఇప్పుడు దూరమైంది. ఏపీలో టీడీపీతో పొత్తు కుదిరితే, పరిస్థితులు అనుకూలిస్తే రెండో, మూడో సీట్లు రావడానికి అవకాశం ఉన్నది.




గీట్ల ముకుందరెడ్డి
94900 98857

దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో దక్షిణాదికి చెందిన 128 స్థానాలు పోగా మిగిలిన 415 స్థానాలలో ఎన్డీఏ కూటమి రమారమి 385 స్థానాలు సాధించాలి లేదా బీజేపీ 355 స్థానాలు సాధించాలి. ఎన్డీఏ మిత్ర పక్షాలైన జనతాదళ్ (యునైటెడ్), శివసేన (ఏకనాథ్‌షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్), ఎన్డీఏలోని ఇతర చిన్న, చితక పార్టీలకు కేటాయించి సీట్లు పోగా బీజేపీ ఉత్తర భారతంలో పోటీ చేసే సీట్ల సంఖ్యనే 350 కి కొద్దిగా అటు ఇటుగా ఉంటాయి. నార్త్ ఇండియాలో బీజేపీ పోటీ చేసే అన్ని సీట్లు గెలిస్తే గాని 370 సీట్లు సాధించలేదు. ఇది ప్రజలతో, ప్రతిపక్షాలతో మైండ్‌గేమ్ తప్ప ఇంకొకటి కాదు. దీనిని అర్థం చేసుకోలేనంత అమాయకులు ప్రజలు కాదు.

ఉత్తర భారత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఇటీవల కాలంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి ఉపునిచ్చిన మాట నిజమే. కానీ లోక్ సభ ఎన్నికలలో ఈ మూడు రాష్ట్రాల నుండి అదనంగా బీజేపీ సాధించేదేమీ లేదు. ఈ మూడు రాష్ట్రాలలో 65 లోక్‌సబభ స్థానాలు ఉండగా, 2019 లోక్ సభ ఎన్నికలలో బీజేపీ 61 స్థానాలను, ఎన్డీఏ భాగస్వామ్య పక్షం ఒక స్థానంలో గెలుపొందాయి. అదనంగా గెలుపొందడానికి 3 స్థానాలే ఉన్నాయి. రాజస్థాన్ 2023 అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీకి కాంగ్రెస్‌కు ఓట్ల తేడా 2.14 శాతం మాత్రమే. వామపక్షాలు, ఇతర మిత్రపక్షాలతో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకుంటే ఫలితం మరో విధంగా ఉండేది. ఈ రాష్ట్రాలలో బీజేపీకి 15 నుండి 20 స్థానాలు తగ్గడమే తప్ప పెరిగే అవకాశం లేదు.2019 ఎన్నికలలో గుజరాత్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని 52 లోక్‌సభ స్థానాలకు గాను 52 స్థానాలను(100శాతం సీట్లు) బీజేపీ గెలుపొందింది. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, ఢిల్లీ, గుజరాత్‌లో ఆప్, కాంగ్రెస్ మధ్య ఎన్నికల పొత్తు కుదరడం, రైతాంగ ఉద్యమంలో హర్యానా రైతులు పెద్దఎత్తున పాల్గొంటున్న నేపథ్యంలో బీజేపీకి కనీసం 15సీట్లు తగ్గే అవకాశం ఉన్నది.

80 లోక్‌సభ స్థానాలు కలిగిన ఉత్తర ప్రదేశ్‌లో 2019లో 49.98 శాతం ఓట్లతో 62 స్థానాలు బీజేపీ గెలిచింది. 2014 తో పోల్చితే 9 సీట్లు తగ్గాయి. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 41.29 శాతం ఓట్లు మాత్రమే బీజేపీ పొందింది. యూపీలో అయోధ్య తప్ప మిగతా ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోకపోవడం, సమాజ్‌వాది పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య ఎన్నికల పొత్తు కుదరడం, ప్రభుత్వ వ్యతిరేకత తదితర కారణాల వలన బీజేపీకి గత లోక్‌సభ ఎన్నికలతో పోల్చితే కనీసం 20 సీట్లు తగ్గే అవకాశం ఉన్నది. హిందీ బెల్ట్‌లో మరో ముఖ్యమైన రాష్ట్రం బీహార్. 40 లోక్‌సభ స్థానాలకు గాను 2019లో బీజేపీకి 17, ఎన్డీఏ పక్షాలైన జనతాదళ్ (యునైటెడ్)కు 16, లోక్‌జనశక్తి పార్టీ (ఎల్జేపి)కి 6 స్థానాలు



వచ్చాయి. నితీష్‌కుమార్ ఊసరవెల్లి రంగులు మార్చినట్లు ప్రభుత్వాలను మార్చడం, బీజేపీ నీతిమాలిన చర్యలు, ప్రభుత్వ వ్యతిరేకత వెరసి రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జెడి), కాంగ్రెస్, వామపక్ష కూటమి సగానికిపైగా సీట్లు గెలుచుకునే అవకాశం ఉన్నది. జార్ఖండ్ మొత్తం 14 సీట్ల గాను 2019లో బీజేపీ 11, మిత్రపక్షం ఆల్ జార్ఖండ్ స్టూడెంట్ యూనియన్ (ఏజేఎస్‌యు) ఒక స్థానంలో గెలి చింది. ఇప్పుడు కాంగ్రెస్, జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎమ్ ఎమ్) మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పరిశీలకుల అంచనా.

మహారాష్ట్రలోని 42 లోక్‌సభ స్థానాలకుగాను 2019 లో బీజేపీ 23, అప్పటి ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన శివసేన 18 స్థానాలను పొందాయి. కాంగ్రెస్ ఒకటి, ఎన్సీపి నాలుగు, ఎంఐఎం ఒక స్థానంలో గెలిచాయి. ఇప్పుడు శివసేన (ఏకనాత్ షిండే), ఎన్సీపి (అజిత్ పవార్) ఎన్డీఏతో ఉన్నారు. శివసేన (ఉద్దవ్ థాక్రే), ఎన్సిపి (శరద్ పవార్) ఇండియా కూటమితో ఉన్నారు.ఇండియా కూటమి పక్షాలు ఐదు సీట్ల కంటే పెరిగే పరిస్థితి ఉంది తప్ప తగ్గెదైతే లేదు.

పశ్చిమ బెంగాల్, ఒరిస్సా మొత్తం 63 సీట్లలో 2019లో బీజేపీ పొందిన సీట్లు 26, కాంగ్రెస్ 3, బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ 22, ఒరిస్సాలో బిజు జనతాదళ్ 12 స్థానాలలో గెలుపొందాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీకి బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, ఒరిస్సాలో బీజేడీ ప్రత్యర్థి పార్టీలు. బీజేపీ గతం కంటే ఈ రాష్ట్రాల్లో సీట్లు పెరిగే అవకాశం లేదు. పంజాబ్ 13, జమ్మూ కాశ్మీర్ 6, గోవా 2, మొత్తం 21 సీట్లలో 2019లో బీజేపీ 6, కాంగ్రెస్ 9, అప్పటి ఎన్డీఏ పక్షమైన శిరోమణి అకాలీదళ్ 2, యుపిఏ పక్షం జమ్మూ అండ్ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ 3, ఆప్ ఒక సీటు గెలుపొందాయి. ఇప్పుడు బిజెపి తిరిగి 6 సీట్లు పొందడం గగనమే.

సెవెన్ సిస్టర్స్‌గా పిలువబడే ఏడు ఈశాన్య రాష్ట్రాల్లో పెద్ద రాష్ట్రమైన అస్సాం 14 లోక్‌సభ స్థానాలు కలిగి ఉండగా, మిగతా ఆరు రాష్ట్రాల్లో పది లోక్ సభ స్థానాలు ఉన్నాయి. సహోదర రాష్ట్రం సిక్కిం ఒక లోకసభ స్థానం మొత్తం 25 స్థానాలకు గాను 2019లో లోక్‌సభ జనరల్ ఎన్నికలలో బీజేపీ 15, ఎన్డీఏ పక్షాలు మరో ఐదు గెలిచాయి. అదనంగా ఇక్కడ బీజేపీకి ఎన్డీఏకు సీట్లు పెరిగే అవకాశం లేదు. మిగతా 6 కేంద్ర పాలిత రాష్ట్రాలైన లక్షద్వీప్, చండీగర్, పాండిచ్చేరి, అండమాన్ అండ్ నికోబార్, దాద్రా అండ్ నగర్ హవేలీ, డామన్ అండ్ డయి లోగల ఆరు లోక్షభ స్థానాలు గాను 2019లో బీజేపీకి రెండు, కాంగ్రెస్ కు రెండు, ఇతరులకు రెండు వచ్చాయి. వీటితో ఎన్డీఏకు పెరిగేది లేదు. ఇండియాకు తగ్గేది లేదు.

మోడీ నాయకత్వంలోని బీజేపీ, ఎన్డీఏ సర్కార్ తమ ఎన్నికల వాగ్దానాలు అనేకం విస్మరించింది. అభివఅద్ధి సూచి నేలచూపులు చూస్తుంటే ధరల సూచి ఆకాశం వైపు పరిగెడుతున్నది. ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు కారు చౌకగా కట్టబెడుతున్నది. ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేస్తున్నది. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అటు ఉంచితే కరోనా కేసులు(4 కోట్ల 50 లక్షలు), ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య (5 లక్షల 33 వేలు)లో దేశాన్ని రెండో స్థానంలో నిలిపారు. 2014 ఎన్నికల్లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ 30 లక్షల కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థలలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయలేదు. నిరుద్యోగం 10.32 శాతానికి పెరిగింది. తాను అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలోనే ఒక కోటి పది లక్షల కోట్ల అప్పులు చేసి, ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అప్పులపై విమర్శలు చేయడం మోడీకే చెల్లుతుంది. మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమానికి తలొగ్గి ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నది. "కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కోసం పోరాడుతున్న రైతాంగంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది. ఒక రైతును కాల్చిచంపింది. ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న మోడీ మోసపూరిత మాటలనే నమ్ముకున్నారు. కాంగ్రెస్ పార్టీ జబ్బులు జారేయకుండా వామపక్ష, లౌకిక ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి పోరాటం ద్వారా మాత్రమే మంచి ఫలితాలు సాధించగలదు.

మూగబోయిన మరమగ్గాలు

- నిలిచిన వస్త్రోత్పత్తి
- చెల్లించని గత ప్రభుత్వ బకాయిలు
- రోడ్డునపడిన వేలాది మంది కార్మికులు
- నేడు సిరిసిల్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో మహాధర్నా



నవతెలంగాణ - సిరిసిల్ల

రాష్ట్రంలో వస్త్రోత్పత్తిలో పేరుగాంచిన కార్మిక క్షేత్రం అయిన సిరిసిల్లలో మరమగ్గాలు మూగబోయాయి. గతంలో లక్షల కొద్దీ మీటర్ల పాలిస్టర్ బట్టను ఉత్పత్తి చేసిన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఇప్పుడు సంక్షోభంలో కూరుకుపోయింది. గత ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో పాటు ప్రస్తుతం బతుకమ్మ చీరల ఆర్డరు ప్రభుత్వం ఇంకా ఇవ్వకపోవడంతో వస్త్ర వ్యాపారులు మరమగ్గాలను నిలిపివేశారు. దీని ఫలితంగా మరమగ్గాలపై ఆధారపడి జీవిస్తున్న ఆసాములు, నేత కార్మికులు పనులులేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు(బుధవారం) సిరిసిల్లలో పెద్దఎత్తున కార్మికులతో మహాధర్నా తలపెట్టారు.

రాష్ట్రంలో సిరిసిల్ల, నల్లగొండ, భువనగిరి, గంగాధర, గర్శకుర్తి, తంగళ్లపల్లి, ఆలేరు, చేర్యాల, గద్వాల, నారాయణపేట్ ప్రాంతాల్లో మరమగ్గాలపై వస్త్రం ఉత్పత్తి అవుతోంది. అత్యధికగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 35వేల మరమగ్గాలు ఉండగా, మిగతా చోట్ల 15వేల వరకు ఉన్నాయి. అత్యధిక శాతం ఉన్న సిరిసిల్లలో కొన్ని రోజుల నుంచి వస్త్రోత్పత్తి జరగక సాంచాలు బంద్ అయ్యాయి. దాదాపు 15వేల మంది కార్మికులు పనులు లేక రోడ్డున పడ్డారు. గత ప్రభుత్వం సంవత్సరం పొడవునా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. కానీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది. రోజుకు 15లక్షలపైగా మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేసే అవకాశం సిరిసిల్లలో ఉంది. సంవత్సరానికి సుమారు 40 కోట్ల మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. గత ప్రభుత్వం సంవత్సరం పొడవునా 6కోట్ల మీటర్ల వస్త్రం ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్డర్లూ రాకపోవడం, చేసిన వస్త్రం అమ్ముడుపోక వస్త్ర యాజమాన్యాలు తీవ్ర నష్టాల్లో పేరుకుపోయాయి. ఆర్డర్లు ఇవ్వాలని సిరిసిల్ల వస్త్ర వ్యాపారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఏటా జనవరి, ఫిబ్రవరి మాసాల్లోనే బతుకమ్మ చీరల ఆర్డర్ సిరిసిల్ల కార్మికులకు వచ్చేది. ఈ ఏట బతుకమ్మ చీరల ఆర్డర్‌ను ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదు. ఒకవేళ ఆర్డర్ ఇచ్చినా.. గత ప్రభుత్వ హయాంలోని బకాయిలు విడుదల చేయకపోతే.. కొత్తగా చీరల తయారీ కష్టంగా ఉంటుంది. పెట్టుబడికి డబ్బు లేని పరిస్థితి.

పేరుకుపోయిన బకాయిలు

అధికారిక లెక్కల ప్రకారం 2020 నుంచి 2023 వరకు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు టెస్కో ద్వారా ప్రభుత్వం నేతన్నలకు రూ.265 కోట్ల బకాయి పడింది. 2022 నుంచి 2023 రెండు సంవత్సరాలకు రూ.18 కోట్ల యారాన్ సబ్సిడీ కార్మికులకు చెల్లించాల్సి ఉంది. బతుకమ్మ చీరల బకాయిలు గత ప్రభుత్వం చెల్లించకపోవడంతో వస్త్ర ఉత్పత్తిపై పెట్టుబడి పెట్టిన యజమానులు నష్టపోతున్నారు. దీంతో ఏమీ చేయలేక సాంచాలను బంద్ పెట్టే పరిస్థితి నెలకొంది.

కార్మికుల దీనస్థితి..

సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభం ప్రత్యక్షంగా 15వేల మంది కార్మికులపై పడింది. పరోక్షంగా సిరిసిల్ల ప్రాంతంలోని వ్యాపారాల్లోనూ నెలకొంది. పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టిసారించకపోతే సిరిసిల్లలో గతంలో మాదిరిగా నేతన్నలు ఆకలి కేకలతో అలమటించే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి అవసరమయ్యే వస్త్ర ఆర్డర్లను ఇచ్చి ఉపాధి కల్పిస్తే సిరిసిల్లకు పూర్వం వైభవం వస్తుంది.

ఉపాధి లేక పస్తులుంటున్న కార్మికులు : మూశం రమేష్, పవర్‌లూమ్స్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



సిరిసిల్లలో కొన్నిరోజుల నుంచి పనులు లేక మరమగ్గాలపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వ నిర్వాకం నేతన్నలకు శాపంగా మారింది. గత ప్రభుత్వం సంవత్సరం పొడవునా ఉపాధి కల్పిస్తామని ఏడాది క్యాలెండర్ విడుదల చేసి హామీ ఇచ్చి మోసం చేసింది. ఇప్పుడున్న ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్‌లు ఇప్పటికీ ఇవ్వలేదు. ప్రభుత్వం స్పందించి బతుకమ్మ చీరల ఆర్డర్ ఇచ్చి నేత కార్మికులను ఆదుకోవాలి.

బకాయిలు చెల్లించాలి : కోడం రమణ, పవర్‌లూమ్స్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు



2020-23 వరకు బతుకమ్మ చీరలకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం చెల్లించలేదు. దీనివల్ల ఎస్ఎస్ఐ యూనిట్ల యజమానులు, ఆసాములు, కార్మికులు నష్టపోయి సాంచాలు బంద్ పెట్టే పరిస్థితిలో ఉన్నారు. దీంతో కార్మికులు, ఆసాములు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం బకాయిలు చెల్లించి సంక్షోభం నుంచి గట్టెక్కించాలి. అలాగే రెండేండ్ల నూలు రాయితీ రూ.18కోట్లు కార్మికులకు వెంటనే మంజూరు చేయాలి.

రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మూడు రాష్ట్రాల్లో జరిగిన 15 రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగింది. ఈ ఓటింగ్‌తో ఆయా పార్టీలకు ఝలక్ తగిలింది. ఉత్తరప్రదేశ్‌లో పది, కర్నాటకలో నాలుగు, హిమాచల్ ప్రదేశ్‌లో ఒక స్థానానికి ఎన్నికలు జరిగాయి. బీజేపీ పది స్థానాలను, కాంగ్రెస్ నాలుగు, ఎస్పీ రెండు స్థానాలను గెలుచుకున్నాయి. కర్నాటకలో నాలుగు స్థానాలకుగానూ మూడింటిని కాంగ్రెస్, ఒక స్థానాన్ని బీజేపీ సొంతం చేసుకున్నాయి. మూడో స్థానాన్ని కాంగ్రెస్ గెలవకుండా బీజేపీ, జేడీఎస్ వేసిన ఎత్తులను కాంగ్రెస్ చిత్తు చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క స్థానాన్ని నాటకీయంగా బీజేపీ గెలుచుకుంది. ఉత్తరప్రదేశ్‌లో పది స్థానాలకు గానూ బీజేపీ ఎనిమిది, ఎస్పీ రెండు స్థానాలను కైవసం చేసుకున్నాయి.

ఈ ఏడాది ఏప్రిల్ 2 నాటికి పదవీ విరమణ అవుతున్న 52 మంది సభ్యుల స్థానాలకు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. అందులో 12 రాష్ట్రాల్లో 41 స్థానాలకు ఏకగ్రీవంగా అభ్యర్థుల ఎంపిక జరగగా అందులో ఏపీలో మూడు, తెలంగాణలో మూడు స్థానాలు ఉన్నాయి. కర్నాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లో 15 స్థానాలకు మంగళవారం పోలింగ్ జరిగింది.

కర్నాటకలో కాంగ్రెస్‌కు మూడు, బీజేపీకి ఒకటి

కాంగ్రెస్ అభ్యర్థులు అజయ్ మాకెన్ 47, సయ్యద్ నసీర్ హుస్సేన్ 46, జీసీ చంద్రశేఖర్ 46 ఓట్లతో గెలుపొందారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి నారాయణ బండేగే గెలుపొందారు. జేడీఎస్ తరపున పోటీ చేసిన డి.కుపేంద్ర రెడ్డి ఓటమి చెందారు.ఈ క్రాస్ ఓటింగ్‌తో ఎన్నికలు ఫలితాలు తారుమారయ్యాయి. బీజేపీ ఎమ్మెల్యేలలో ఒకరు ఎస్‌టి సోమశేఖర్ కాంగ్రెస్‌కు చెందిన మాకెన్‌కు ఓటు వేయగా, మరొకరు శివరామ్ హెబ్బార్ గైర్హాజరయ్యారు. దీంతో జేడీఎస్ అభ్యర్థి ఓటమి చెందారు.

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ఎనిమిది, ఎస్పీ రెండు

ఉత్తరప్రదేశ్‌లో పది స్థానాలకు గానూ బీజేపీ ఎనిమిది, సమాజ్ వాదీ పార్టీ రెండు స్థానాలను గెలుచుకున్నాయి. భారీ క్రాస్ ఓటింగ్‌తో బీజేపీ ఎనిమిదో స్థానాన్ని గెలుచుకుంది. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యను బట్టీ బీజేపీ ఏడు స్థానాలనే గెలుచుకుంటుంది. కానీ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి ఎనిమిదో స్థానాన్ని గెలుచుకోవాలని చూసింది. అందులో భాగంగానే సమాజ్ వాదీ, బీఎస్పీ, ఎస్బీఎస్పీ ఎమ్మెల్యేలను ప్రలోభాలతో తమవైపు తిప్పుకుంది. ఏడుగురు సమాజ్ వాదీ పార్టీ ఎమ్మెల్యేలు, ఒక ఎస్బీఎస్పీ ఎమ్మెల్యే, ఒక బీఎస్పీ ఎమ్మెల్యే బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేశారు. దీంతో బీజేపీ ఎనిమిదో స్థానాన్ని గెలుచుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో కాషాయ పార్టీ అక్రమాలకు తెరలేపిందని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. క్రాస్ ఓటింగ్ జరిగిన క్రమంలో బీజేపీపై అఖిలేష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమకు అనుకూలంగా ఓటు వేయాలని ఎమ్మెల్యేలను బెదిరించారని అఖిలేష్ ఆరోపించారు. పెద్దల సభకు జరుగుతున్న ఎన్నికల్లో కాషాయ పార్టీ అవకతవకలకు పాల్పడటం విచారకరమని అన్నారు.

హిమాచల్‌లో ఒక్క స్థానం బీజేపీకే

హిమాచల్ ప్రదేశ్ నుండి రాజ్యసభ స్థానానికి బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్ గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీకి, బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు ఒక్కొక్కరికి 34 ఓట్లు పోలయ్యాయి. దీంతో 'టాస్' ఆధారంగా గెలుపును నిర్ణయించారు. ఈ 'డ్రా'లో బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్‌ను గెలుపు వరించింది. అధికార కాంగ్రెస్ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీకి 34 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 25 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. అయినప్పటికీ ఆరుగురు కాంగ్రెస్, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యే బీజేపీకి ఓటు వేశారు. దీంతో బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్ కి 34 ఓట్లు వచ్చాయి. అనంతరం డ్రా వేయడంతో బీజేపీ అభ్యర్థి గెలిచినట్లు అధికారులు ప్రకటించారు. హిమాచల్ కౌంటింగ్ మధ్య ఆరుగురు కాంగ్రెస్, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు హర్యానా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ ఎస్కార్ట్ తో హర్యానాకు బీజేపీ తరలించింది. వారు సిమ్లా నుంచి హర్యానాలోని పంచకులకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా సీఆర్‌పీఎఫ్ బలగాలు, హర్యానా పోలీసుల కస్టడీలో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు విమర్శించారు. "కౌంటింగ్ ప్రారంభమై బీజేపీ నేతలు పోలింగ్ అధికారులను పదే పదే బెదిరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. వారు కౌంటింగ్‌ను నిలిపివేశారు. నేను హిమాచల్ బీజేపీ యూనిట్ నాయకులను కోరుతున్నాను. ఓపిక పట్టండి, అధికారులపై ఒత్తిడి తేవొద్దు. సీఆర్‌పీఎఫ్, హర్యానా పోలీస్ కాన్వాయ్ 5-6 మంది ఎమ్మెల్యేలను తీసుకువెళ్లింది. వెళ్లిన ఎమ్మెల్యేల కుటుంబాలు సంప్రదిస్తున్నాయని నేను చెప్పగలను. వారి కుటుంబాలను సంప్రదించమని నేను వారిని కోరుతున్నాను. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని పేర్కొన్నారు

ప్రభుత్వమంటే రియల్ ఎస్టేట్ వ్యాపారి కాదు

- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్
- ప్రజా సంక్షేమంలో లాభ నష్టాలు చూస్తారా? అంటూ ఎద్దేవా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వమంటే రియల్ ఎస్టేట్ వ్యాపారి కాదనీ, ప్రజా సంక్షేమంలో లాభ నష్టాలు చూస్తారా? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీశ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఫైర్ అయ్యారు. ప్రజల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కోసం పెట్టే ఖర్చులో కూడా లాభం తీయాలనుకునేవారు వ్యాపారులు అవుతారు తప్ప, పాలకులు కారని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథలో లాభం వెతికేవ్యక్తి ముఖ్యమంత్రి కావడం మన దురదష్టకరమని విమర్శించారు. ప్రజలకు నిరంతరం సురక్షితమైన మంచినీరు అందించాలనే గొప్ప ఉద్దేశంతోనే నాటి కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చిందని తెలిపారు. దీన్ని దండుగ పథకమని రేవంత్ రెడ్డి మాట్లాడటం శోచనీయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ కోసం రూ. 35 వేల కోట్లు ఖర్చు చేస్తే, దాన్ని రూ. 50 వేల కోట్లకు పెంచి చెబుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడకముందు మంచినీటి సౌకర్యం కలిగిన జనావాసాల సంఖ్య కేవలం 5,672 అయితే, 2023 పూర్తయ్యే నాటికి 23,930 ఆవాస ప్రాంతాలకు మంచినీళ్లు అందుతున్నాయని తెలిపారు. 2014కు ముందు కేవలం 30 శాతం ఇండ్లకు మాత్రమే నల్లాల ద్వారా మంచినీటి సౌకర్యం ఉండేదనీ, అదిప్పుడు వంద శాతానికి చేరుకుందన్నారు.

0గిరిజన తండాలు, గోండు గూడాలు, ఆదివాసీ పల్లెలకు మంచినీటి సౌకర్యం లేక ప్రతీ ఏడాది వర్షాకాలంలో విష జ్వరాలు, అంటు రోగాలు, కలుషిత నీటితో అనేక మంది మరణించేవారని వాపోయారు. అందరికీ మంచినీరు అందడం వల్ల నేడు మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రజలు సురక్షిత మంచినీరు తాగుతున్నారని తెలిపారు.

హామీల అమలుపై మాట మార్చడం తగదు.. హరీశ్ ట్వీట్

హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శిస్తూ హరీశ్‌రావు మంగళవారం ట్వీట్ చేశారు. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పిన కాంగ్రెస్, నేడు మాట తప్పిందని ఆయన పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పేరిట ఫీజు వసూలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దమైందని తెలిపారు. నో ఎల్.ఆర్.ఎస్ - నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి ఇపుడు ఎల్ఆర్ఎస్ కు ఫీజులు వసూలు చేస్తామనటం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనమని గుర్తు చేశారు. ఆ పార్టీ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గతంలో తాము చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన ఎద్దేవా చేశారు.

నేడు 'కిసాన్ సంఘీభావ' ర్యాలీ

- ఎల్బీ స్టేడియం నుంచి నెక్లెస్‌రోడ్ దాకా
- మహేష్‌కుమార్‌గౌడ్, అన్వేష్‌రెడ్డి పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఢిల్లీ రైతు ఉద్యమానికి మద్దతుగా బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'కిసాన్ సంఘీభావ'ర్యాలీ నిర్వహిస్తామని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఈమేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్బీస్టేడియం నుంచి మొదలై నెక్లేస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు ప్రదర్శన కొనసాగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలంటూ ఢిల్లీలో రైతులు ఉద్యమిస్తున్నారని వివరించారు. తెలంగాణ నలుమూలాల నుంచి రైతులు, ప్రజాస్వామిక వాదులు, కార్మిక, విద్యార్థి, మేధావులు ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

RESPONSE INFORMATICS LIMITED
CIN: L72200TG1996PLC025871
Regd. Office: 3rd Floor, 1-89/3/4, Raghuma Towers, Hi-Tech City Road, Madhapur, Shaikpet, Hyderabad, Telangana-500081.
Website: https://www.responseinformaticsltd.com, E-mail: cs@responseinformatics.com

సవరణ
వాటాదారులకు అసాధారణ సర్వసభ్య సమావేశం, కటాఫ్ తేదీ మరియు ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా శనివారం,17,ఫిబ్రవరి,2024 తేదీన నవతెలంగాణ, ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ వార్తాపత్రికల్లో ప్రచురించిన " వాటాదారులకు అసాధారణ సర్వసభ్య సమావేశం, కటాఫ్ తేదీ మరియు ఇ-ఓటింగ్ సమాచారం" ప్రకటనకు సంబంధించి రిమోట్ ఇ-ఓటింగ్ కాలపరిమితి దిగువ విధంగా సూచించబడింది:

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం	శుక్రవారం, 8, మార్చి, 2024, ఉ.గం.9-00
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు	ఆదివారం, 10, మార్చి, 2024, సా.గం.5-00

దయచేసి గమనించాల్సిన విషయమేమిటంటే మా యొక్క ఇది వరకు ప్రకటన ప్రకారం ఇ-ఓటింగ్ తేదీ: మార్చి,2024కు బదులుగా ఫిబ్రవరి,2024గా ప్రచురితమైనది. ఇది వరకు ప్రకటనలో ప్రచురించిన ఇతర నిర్దేశాలు మరియు సమాచారంలో ఎటువంటి మార్పు లేదని గమనించగలరు.

రెస్పాన్స్ ఇన్‌ఫార్మాటిక్స్ లిమిటెడ్ కొరకు
సం/-
సుబ్రహ్మణియం సీతా రామన్
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్:06364310

ప్రదేశం: హైదరాబాద్
తేది:28-02-2024

ఫామ్ నెం. యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు కంపెనీస్ (అథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద పరిమిత వాటాలను కల్గిన భాగస్వామ్య సంస్థ అయినటువంటి **ఓక్‌మాంట్ డెవలపర్స్ ఎల్ఎల్‌పి** వారు రిజిస్ట్రార్ ఎట్ హైదరాబాద్ వారికి రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి: వాణిజ్య నిర్వహణలో భాగంగా కొనుగోలు చేయడం, విక్రయించడం, బిల్డర్స్, కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్ట్స్, ఇంజినీర్స్, ఎస్టేట్ ఏజెంట్స్, డెకొరేటర్స్ మరియు సర్వేయర్లు.

3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. చిరునామా: ప్లాట్ నెం.1030, రోడ్ నెం.52, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 032,తెలంగాణ రాష్ట్రం.

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవై ఒక (21) రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ జిఎస్ఐ పోస్ట్, తట్టి అన్నారం, కార్పొరేట్ భవన్ రోడ్డు, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్, తెలంగాణ-500068 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

దరఖాస్తుదారు/రుల యొక్క పేరు
ఓక్‌మాంట్ డెవలపర్స్ ఎల్ఎల్‌పి

27, ఫిబ్రవరి, 2024

హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి బోర్డు
చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజనీరు) వారి కార్యాలయం, ఓ&ఎం సర్కిల్-1, గోషామహల్, హైదరాబాద్-12.

ఇ-టెండరు ప్రకటన

No.CGM (E)/O&M CI/DB/2023-24/ Date: 27/02/2024

ePT No	టెండర్ ఐడి	పని పేరు	మొత్తం
483	504411	ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ డివిజన్-1లోని సబ్-డివిజన్ 1, కిషన్‌బాగ్ సెక్షన్ పరిధిలోని 1) కిషన్‌బాగ్ సెక్షన్ క్రింద ఇ.నెం.19-5-44/ఏ/13/ఏ, 19-5-44/ఏ/50/2 అసద్ బాబా నగర్ వద్ద రీమోడలింగ్ కొరకు 200ఎంఎం దయా సేవర్ మెయిన్ వేయుట, 2) దెబ్బతిన ఇ.నెం.19-5-32/ఏ/16/1/ఏ/2, 19-5-32/ఏ/87, 19-5-32/ఏ/17/ఏ, 19-5-32/ఏ/88/1, 19-5-32/ఏ/5/1, 19-5-32/ఏ/41 అసద్ బాబా నగర్ వద్ద 300ఎంఎం దయా మరియు 200ఎంఎం దయా సేవర్ వేయుట. (ఎస్సీ కాంట్రాక్టర్లకు మాత్రమే రిజర్వుచేయబడినది)	Rs. 37,95,234/-
479	503644	ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ డివిజన్-1లోని ఇఎంఎం సెల్-4, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ సెక్షన్ క్రింద ఇ.నెం.6-12-112, ఇందిరానగర్, హాస్సన్ నగర్ వద్ద బూస్టర్ ఏర్పాటుచేయుట.	Rs. 6,44,627/-

(1) బిడ్ వివరాలు & పత్రాలు తేది.28.02.2024న మ.2.00గం.ల నుండి ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంటాయి మరియు బిడ్ సమర్పించుటకు చివరి తేది& సమయం: ఇపిటి నెం.483 కొరకు 06.03.2024 మ.02.00గం.లకు మరియు ఇపిటి నెం.479 కొరకు 02.03.2024న మ.02.00గం.లకు. (2) తదుపరివివరాలను సిజిఎం(ఇ)/ ఓ&ఎంసి-1 వారి కార్యాలయం, గోషామహల్, హైదరాబాద్ (సింగిల్ కవర్ సిస్టం) నుండి పొందవచ్చును. (3) కాంట్రాక్టర్లు/ సంస్థలు సమాచారాన్ని 'జిపి' ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలని అభ్యర్థిస్తున్నారు. (4) తదుపరి వివరాలను https://www.tender. telangana.gov.in లో చూడవచ్చును.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజనీరు), ఓ&ఎం సర్కిల్-1, గోషామహల్, హైదరాబాద్-012.

Customer Care Center - Dial 155313

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్(సిఏఏ) నెం.09/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు(సిఏఏ)నెం.61/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య:
మెడ్‌స్పార్ట్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN:U52609TN2016PTC115288) రిజిస్టర్డు ఆఫీసు: ఏ.ఎస్.ఓ.ఎస్.ఎల్.ఫ్లోర్, వెల్కో స్క్వేర్, నెం.48 మరియు 50 (ప్రకాశం స్ట్రీట్, టి నగర్, చెన్నై, తమిళనాడు-600017,(ఎర్స్ట్‌వైల్ నెం.93, గ్రౌండ్ ఫ్లోర్, మౌంట్ రోడ్, గుండి,చెన్నై-600032),పాన్:AAKCM5608H. .... ట్రాన్స్‌ఫెరీ కంపెనీ
కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో కీమెడ్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN:U72200TG2000PTC033837 రిజిస్టర్డు ఆఫీసు:10-3-316/ఎ, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500028.
.... ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ" లేదా "కెపిఎల్") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలు ("స్కీమ్")తో మెడ్‌స్పార్ట్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరీ కంపెనీ") మధ్య స్కీమ్ ఆఫ్ అమల్గమేషన్ మంజూరు కొరకు కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పై పేర్కొన్న పిటిషనర్ కంపెనీస్ ద్వారా ఉమ్మడిగా కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది మరియు 22 ఫిబ్రవరి, 2024న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి")చే అడ్మిట్ చేయబడినది మరియు సదరు కంపెనీ పిటిషన్‌ను 04 ఏప్రిల్, 2024న విచారించుటకు నిర్ణయించారు.

సదరు కంపెనీ పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న లేదా రిప్రజంటేషన్స్ చేస్తున్న ఎవరైనా వ్యక్తి, వారు లేదా వారి అడ్వకేట్ ద్వారా సంతకం చేయబడిన అతని ఉద్దేశ్యపు నోటీసును, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదికి రెండు రోజుల (2) ముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్ కంపెనీస్ వారి రిజిస్టర్డు చిరునామాకు పంపించాలి. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయవలెను. అన్ని ఎగ్జిబిట్‌లతో పాటు కంపెనీ పిటిషన్ కాపీని పిటిషనర్ కంపెనీలు తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో అందజేస్తాయి. దీని కోసం నిర్ణీత రుసుము చెల్లించిన తర్వాత ఏదైనా వ్యక్తికి అందించబడుతుంది.

తేది: 27-ఫిబ్రవరి-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/-
కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	తాళ్లూరి మునిశంకర్ LBBNG00006024047/ LBBNG00006061904	ఆస్తికి సంబంధించిన ఖాళీ స్థలం నెం. 335-ఎ, జారగానహళ్లి హౌజ్ బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లేఅవుట్‌లో, న్యూ మున్సిపల్ నెం. 335-ఎ, కదిరేనహళ్లి గ్రామం, ఉత్తరహళ్లి హెబ్లీ, బెంగళూర్ సౌత్ తాలూకా, బెంగళూర్ వద్ద, ప్రస్తుతం రెండో మెయిన్ రోడ్, జారగానిహళ్లి హెచ్‌బిసిఎస్ లిమిటెడ్., బృహత్ బెంగళూర్ మహానగర్ పాలిక వార్డు నెం.65, విశిష్ట ఆస్తి "ఐడి" పిడ్ నెం.55-688- 335/ఎ, న్యూవార్డు నెం. 181, బెంగళూర్ కిందికి వస్తుంది. కొలతలు :- తూర్పు నుండి పడమరకు : 44'-0" అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి : 44' అ.లు. +56' అ.లు. 2 మొత్తం విస్తీర్ణం 2112 చదరపు అడుగులు, మరియు హద్దులు : తూర్పు : ఈద్గా కాంపౌండ్, పడమర : రోడ్డు, ఉత్తరం: సైట్ నెం.335-బి, దక్షిణం: సైట్ నెం.335 బిల్డింగ్‌తో/ భౌతిక స్వాధీనతా తేది : 22/02/2024.	03.08.2023 Rs. 1,02,62,630.00/-	బెంగళూర్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 28 ఫిబ్రవరి,2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

LOTUS CHOCOLATE COMPANY LIMITED
Registered Office: 8-2-596, 1st Floor, 1B, Sumedha Estates, Avenue - 4, Puzzolana Towers, Street No.1, Road No.10, Banjara Hills, Hyderabad, Telengana-500 034
Tel No.: +91 40-2335 2607 / 08 / 09; Fax No.: +91 40 2335 2610
email: info@lotuschocolate.com, website: www.lotuschocolate.com
CIN: L15200TG1988PLC009111

కంపెనీ యొక్క సభ్యులు శ్రద్ధ వహించడం కోసం ప్రకటన

ఇందుమూలంగా కంపెనీ యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా నోటీసులో పేర్కొన్న తీర్మానాలకు అనుగుణంగా సభ్యుల యొక్క సమ్మతి కోసం వీలుగా పోస్టల్ బ్యాలెట్ నోటీసును ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పంపడం జరిగింది, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన సర్క్యులర్స్, కంపెనీ వద్ద/సిబిల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వద్ద ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేసుకున్న సభ్యులు,రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/డిపాజిటరీ పార్టిసిపెంట్/ట్స్ డిపాజిటరీలు,కటాఫ్ తేదీ నాటికి అనగా తేది: 23.ఫిబ్రవరి,2024, శుక్రవారం నాటికి నమోదై ఉన్న సభ్యులకు పంపడం జరిగింది. మంగళవారం, 27.ఫిబ్రవరి.2024నాటి పోస్టల్ బ్యాలెట్ ద్వారా కంపెనీ వారు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నోటీసు పంపించడం జరిగింది.

కంపెనీ యొక్క పోస్టల్ బ్యాలెట్ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.lotuschocolate.com వద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ ("బిఎస్ఇ") యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ ("సిడిఎస్ఎల్") www.evotingindia.com వద్ద అందుబాటులో ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్ నోటీసును పొందలేకపోయిన సభ్యులంతా పైన పేర్కొన్న వెబ్‌సైట్స్‌ను సందర్శించి పొందవచ్చును. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి పైన పేర్కొన్న డాక్యుమెంట్లు, ఒకవేళ, ఎలక్ట్రానిక్ విధానం ద్వారా తనిఖీ కోసం మరియు సభ్యులు ఎవరైతే తనిఖీ చేయాలని భావిస్తున్నారో వారంతా అలాంటి డాక్యుమెంట్లను cs@lotuschocolate.com వద్ద ఇ-మెయిల్ చేయాల్సి ఉంటుంది.

ఇ-ఓటింగ్ కోసం సూచనలు:

పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పొందుపర్చిన తీర్మానాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ("ఇ-ఓటింగ్") ఓటు నమోదు చేసేందుకు కంపెనీ వారు ఓటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. సభ్యుల యొక్క సమ్మతి లేదా ప్రతి సమ్మతిని తెలియజేసేందుకు వీలుగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే ఓటింగ్ నమోదు చేయాల్సి ఉంటుంది. కంపెనీ వారు సిడిఎస్ఎల్ వారి యొక్క సేవల ద్వారా ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసే అవకాశం కల్పించనున్నారు. దిగువ పేర్కొన్న కాలపరిమితిలో సభ్యులు ఓటింగ్ నమోదు చేయవచ్చును.

ఇ-ఓటింగ్ ప్రారంభం :	గురువారం, 29, ఫిబ్రవరి,2024, ఉ.గం.9-00 (ఐఎస్‌టి)
ఇ-ఓటింగ్ ముగింపు:	శుక్రవారం, 29, మార్చి, 2024, సా.గం.5-00 (ఐఎస్‌టి)

పైన పేర్కొన్న తేదీ మరియు సమయం అనగా నిర్దిష్ట గడువు ముగిసిన తర్వాత ఇ-ఓటింగ్ మాడ్యూల్ అనుమతించబడదు. సిడిఎస్ఎల్ వారు ఇ-ఓటింగ్ మాడ్యూల్‌ను నిలిపివేస్తారు.

డీమెటీరియలైజ్ రూపంలో కంపెనీలో వాటాలను కల్గివున్నవారు, భౌతిక రూపంలో కల్గివున్న సభ్యులు, ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా అనుసరించాల్సిన విధానం పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పొందుపర్చబడింది. యూజర్ ఐడీని మరియు పాస్‌వర్డ్‌ను మర్చిపోయిన సభ్యులంతా అనుసరించాల్సిన విధానం గురించి, ఏవిధంగా యూజర్‌ఐడి/పాస్‌వర్డ్‌ను జనరేట్ చేయాలో తెలుసుకునేందుకు, తదితర వివరాలు సంబంధిత నోటీసులో పొందుపర్చబడినవి.

సభ్యుల యొక్క రిజిస్టర్‌లో/లబ్ధిదారులైన యజమానుల జాబితాలో పేరు నమోదయి ఉన్న వ్యక్తి, కటాఫ్ తేదీ నాటికి, డిపాజిటరీల ద్వారా నిర్వహించే రిజిస్టర్‌లో పేరు నమోదై ఉన్నవారంతా ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హులు. కటాఫ్ తేదీ నాటికి సభ్యుడుగా నమోదై లేని వ్యక్తి, ఈ యొక్క పోస్టల్ బ్యాలెట్ నోటీసును సమాచార నిమిత్తంగా మాత్రమే పరిగణించాల్సిందిగా కోరడమైనది.

ఇమెయిల్ చిరునామా రిజిస్టరింగ్/అప్‌డేటింగ్ చేసుకునే విధానం :

ఎ) భౌతిక రూపంలో వాటాలను కల్గివున్న సభ్యులంతా అనగా ఎవరైతే కంపెనీ వద్ద వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేదో/అప్డేట్ చేసుకోలేదో వారంతా ఐఎస్ఆర్-1ను సమర్పించి వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌ను రిజిస్టర్ చేసుకోవచ్చును/ అప్డేట్ చేసుకోవచ్చును (దీనికి సంబంధించిన వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.lotuschocolate.com వద్ద అందుబాటులో ఉన్నవి) దీనితో పాటుగా అవసరమైన సపోర్టింగ్ డాక్యుమెంట్లతో పాటుగా నింపుకొని సిబిఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వారికి, 214, రాఘవరత్న టవర్స్, చిరాగ్‌అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500001 చిరునామాకు పంపించాలి.

బి) డీమెటీరియలైజ్ మోడ్‌లో వాటాలను కలిగియున్న సభ్యులంతా అనగా ఎవరైతే సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్/ట్స్ వద్ద వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేదో/అప్డేట్ చేసుకోలేదో వారంతా ఎవరైతే డీమాట్ ఖాతాలను నిర్వహిస్తున్నారో వారికి డిపాజిటరీ పార్టిసిపెంట్/ట్స్‌తో ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోవాలి/అప్డేట్ చేసుకోవాలి.

ఒకవేళ తీర్మానాలకు ఆమోదం లభించినట్లయితే, ఇ-ఓటింగ్ యొక్క చివరి తేదీ అనగా శుక్రవారం, 29,మార్చి,2024 నాటికి ఆమోదం పొందినవిగా భావించాల్సి ఉంటుంది. ఇ-ఓటింగ్ యొక్క ఫలితాలు మంగళవారం, 02, ఏప్రిల్,2024 తేదీన లేదా అంతకంటే ముందుగా ప్రకటించబడును మరియు దీనికి సంబంధించిన ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.lotuschocolate.com వద్ద మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ www.evotingindia.com వద్ద కూడా ప్రదర్శించబడును. ఇ-ఓటింగ్ యొక్క ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ యొక్క వెబ్‌సైట్ వద్ద మరియు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద కూడా ప్రదర్శించబడును.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ప్రశ్నల కోసం, సభ్యులంతా సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్‌లోని "హెల్ప్" ట్యాబ్‌ను రిఫర్ చేయాలి మరియు ఎఫ్ఎక్యూ యొక్క సమూనాలను డౌన్‌లోడ్ చేసుకోవాలి/ఇ-ఓటింగ్ యొక్క వెబ్‌సైట్ www.evotingindia.com వద్ద నుంచి యూజర్ మాన్యుయేల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ప్రశ్నలకు/ఫిర్యాదుల కోసం దయచేసి దిగువ పేర్కొన్న వారిని సంప్రదించాల్సిందిగా కోరడమైనది. శ్రీ రాకేష్ దాల్వి, సీనియర్ మేనేజర్, సిడిఎస్ఎల్, ఎ-వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషి మార్గ్, లోయర్ పారెల్ (ఈస్ట్), ముంబయి-400013, ఇ-మెయిల్: helpdesk.evoting@cdslindia.com, టోల్ ఫ్రీ నెంబర్: 1800 22 55 33.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల వారి ఆదేశాల మేరకు
సం/-
ఉత్సవ్ సాయిని
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం: ముంబయి
తేది: 28.ఫిబ్రవరి,2024

Coromandel murugappa

COROMANDEL INTERNATIONAL LIMITED
Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad - 500003 CIN: L24120TG1961PLC000892;
E-mail ID: investorsgrievance@coromandel.murugappa.com web: www.coromandel.biz Tel No.: 040-66997000 Fax: 040-27844117

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ వివరించినట్లుగా దిగువ తెలిపిన షేర్‌హోల్డర్లు వారి షేర్ సర్టిఫికేట్లు పోయినట్లుగా రిపోర్టు చేశారు మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీ కొరకు దరఖాస్తు చేసుకున్నారు.

క్ర. సం	ఫోలియో నెం.	షేర్‌హోల్డర్ పేరు	సర్టిఫికేట్ నెం.లు	వరుస సంఖ్యలు		వాటాల సంఖ్య
1	CFL129822	సంజయ్ ఎం మెహతా& విజేంద్ర ఎం మెహతా	11066	5973351	5973950	600
2	CFL109889	ధామోదరన్ ఎస్	22550	11165445	11165454	10
3	CFL125517	మఫత్లాల్ శామల్‌దాస్ పటేల్ & వినోద్ భాయ్ శామల్‌దాస్ పటేల్	4563	3149521	3150120	600
4	CFL127327	రేవభాయ్ కలాభాయ్ పటేల్ & శాంతాబెన్ రేవాభాయ్ పటేల్	6277	3750097	3750396	300
5	CFL124224	పటేల్ ఘన్‌శ్యామ్‌భాయ్ హెచ్& పటేల్ మగన్‌భాయ్ హెచ్	3054	2705549	2705848	300
6	CFL117410	వినాయక్ ఘటే& అజిత్ ఘటే	12922	6601669	6601750	82
7	CFL122747	మధు ఖన్నా	1000	375519	375818	300
8	CFL152924	అంగేలా రాతో	56451	286154733	286154794	62
9	CFL113588	భరత్ సి జింజువాడియా	5364	3422371	3422734	364
10	CFL148167	బి సుశీలాదేవి జైన్	51790	283315711	283315972	262
11	CFL113853	దహ్యాభాయ్ సోమభాయ్ పాటిల్ రమేష్‌భాయ్ దహ్యాభాయ్ పాటిల్	5673	3525067	3525148	82
12	CFL135143	బెహ్రా శంకర రావు బత్తిని	18363	9485685	9485984	300
13	CFL127858	సవితాబెన్ గన్‌ఫత్‌రామ్ ఠాకూర్& కృష్ణవదేన్ నరాన్‌జీ పాండ్యా	6840	3954423	3954722	300
14	CFL123616	రమేష్ చంద్ర గుప్తా& ఉమా గుప్తా	2249	2451877	2452176	300
15	CFL148159	ఎస్ సుమేర్ మల్	51782	283313352	283313613	262
16	CFL104895	హెచ్ఎస్ షాన్‌భాగ్	11716	6135985	6136814	830
17	CFL134847	గిరతయ్య కొత్తపల్లి	18073	9310105	9310704	600
18	CFL151386	అర్విండ్ కుమార్ దమాని& మధుశ్రీ దమాని	54913	286023947	286024008	62

పై పేర్కొన్న షేర్ సర్టిఫికేట్లతో ఏదేని రూపంలో లావాదేవీలు జరపరాదని లేదా కొనుగోలు చేయరాదని ఇందుమూలంగా ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు వాటాలపై క్లెయింలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి(లు), ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు పై పేర్కొనబడిన చిరునామా వద్ద కంపెనీకి సదరు క్లెయింలను దాఖలు చేయాలి, విఫలం చెందినచో పైన పేర్కొనబడిన సదరు హక్కుదారుల పేరున ధృవీకరణ లేఖల జారీకి కంపెనీ ముందుకు సాగుతుంది మరియు క్లెయిం చేయని డివిడెండ్, ఏదైనా ఉంటే, ఏదేని తదుపరి నోటీసు లేకుండా వారికి చెల్లించబడును.

పైన పేర్కొన్న సదరు ఈక్విటీ వాటాల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీచేయు సమయంలో ఉత్పన్నమయ్యే ఏవేని క్లెయింలు లేదా ఏదైనా నష్టానికి ఎవరికైనాను కంపెనీ బాధ్యత వహించదు.

For Coromandel International Limited
సం/-
బి.షణ్ముగ సుందరం
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 27,ఫిబ్రవరి, 2024

ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి

- అతివేగంతో.. కారును, రోడ్డుపై నిల్చున్న యువకులను ఢీకొట్టిన ట్యాంకర్
- మరో ముగ్గురికి గాయాలు


(ఫైల్)

నవతెలంగాణ-జోగిపేట

ఆయిల్ ట్యాంకర్ అతివేగానికి ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర ఘటన సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం మాసానిపల్లి సర్వీస్‌రోడ్డు అండర్‌పాస్ వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేటకు చెందిన వాజిద్(28), ముక్రమ్(29), హాజీ(28), శంషు, రిజ్వాన్, హర్షత్ అనే స్నేహితులు సోమవారం అర్ధరాత్రి 12.30 సమయంలో జోగిపేట నుంచి మాసానిపల్లి సర్వీసు రోడ్డు వద్దకు కారులో వచ్చారు. వాజిద్, ముక్రం, రిజ్వాన్‌లు కారు దిగి పక్కనే నిల్చున్నారు. అయితే సరిగ్గా అదే సమయంలో హైదరాబాద్ నుంచి మాసనపల్లి వైపు అతివేగంగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్.. వారిని ఢీకొట్టింది. రోడ్డుపై ఉన్న వాజిద్, ముక్రమ్‌ను బలంగా ఢీకొట్టి ముందుకు లాకెళ్లింది. దాంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. అతివేగంతో కారును అలాగే ముందుకు లాక్కొని వెళ్లడంతో.. కారులో ఉన్న హాజీ(28) కూడా స్పాట్‌లోనే మరణించాడు. మిగిలిన ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కాగా అదేవేగంతో ముందుకు వెళ్లిన ట్యాంకర్ సైతం.. అల్లాదుర్గం మండల వద్ద పల్టీ కొట్టడంతో.. డ్రైవర్ కియారం కూడా మృతి చెందాడు.

ఇండ్లు కోల్పోయిన వారికి అండగా ఉంటా..

- ప్రొఫెసర్ ఎం.కోదండరామ్



నవతెలంగాణ - ముషీరాబాద్

ఇండ్లు కోల్పోయిన దళిత కుటుంబాలకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటానని టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానందనగర్ బస్తీలో 20 మంది పేదల దళితుల ఇండ్లను ఇటీవల అధికారులు కూల్చేసిన విషయం విదితమే. బాధితులు న్యాయం కోసం 29 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్నారు. వారికి మంగళవారం కోదండరామ్ సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద దళిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా వెంటనే హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతామన్నారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారంతోపాటు పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.నర్సయ్య, ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, గాంధీనగర్ డివిజన్ కన్వీనర్ జి.రవీందర్ యాదవ్, కవాడీగూడ డివిజన్ కన్వీనర్ అజయ్‌గౌడ్, ముషీరాబాద్ ఎస్సీసెల్ కన్వీనర్ ఎస్.వెంకటయ్య పాల్గొన్నారు.

వనదేవత సమ్మక్క పూజారి మృతి

నవతెలంగాణ- తాడ్వాయి



మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలోని సమ్మక్క పూజారి సిద్ధబోయిన దశరథం మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. దాంతో మేడారంలో విషాదచాయలు అలుముకున్నాయి. పది నెలల క్రితం సిద్దబోయిన దశరథం అన్న సమ్మక్క పూజారి సిద్దబోయిన లక్ష్మణరావు కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో సిద్ధబోయిన వంశస్తుల కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. కాగా దశరథం మృతి పట్ల మంత్రులు కొండా సురేఖ, సీతక్క సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

బీజాపూర్ అడవుల్లో ఎదురు కాల్పులు

- నలుగురు మావోయిస్టులు మృతి



నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలో బడే తుంగలి-ఛోటే తుంగలి అడవిలో పోలీసులకు, మావోయిస్టులకు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో నలుగురు మావోయిస్టు లు మృతిచెందారు. అటవీ ప్రాంతంలో ప్లాటూన్ కమాండర్ ఆఫ్ కంపెనీ నంబర్ 2, జనతా సర్కార్ ప్రెసిడెంట్ భైరామ్‌గఢ్ ఏరియా కమిటీకి చెందిన 40-50 మంది మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో, డీఆర్‌జీ సంయుక్త బృందం, బస్తర్ ఫైటర్, సీఆర్పీఎఫ్ దండకారణ్యాన్ని జల్లెడ పట్టి సాగారు. మంగళవారం ఉదయం ఆపరేషన్ సమయంలో బడే తుంగలి, ఛోటే తుంగలి అడవులలో పోలీసులు మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి. నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. పోలీసులు సంఘటన స్థలం నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో ఇంటెన్సివ్ పెట్రోలింగ్ సోదాలు కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ జితేంద్ర తెలిపారు.

పచ్చి అబద్ధాలు

పేదరికం తగ్గిందంటున్న నిటి ఆయోగ్



ఆ ప్రస్తావనే లేని కుటుంబ వినియోగ వ్యయ సర్వే

- పడిపోతున్న ఉద్యోగ వృద్ధి... పెరుగుతున్న నిరుద్యోగం
- అయినా వాస్తవాలను కప్పిపెడుతున్న కేంద్ర సంస్థ

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం దశాబ్ద కాలం తర్వాత ఎట్టకేలకు కుటుంబ వినియోగ వ్యయ సర్వేను (సీఈఎస్) నిర్వహించి, ఆ వివరాలను విడుదల చేసింది. చిట్టచివరి సారిగా ఈ సర్వేను 2011-12లో చేపట్టారు. అయితే తాజా సర్వేను గతంలో చేపట్టిన సర్వేలతో పోల్చడం సాధ్యం కాదు. సర్వే పద్ధతుల్లో చోటుచేసుకున్న మార్పులే దీనికి కారణం. వినియోగ వ్యయాన్ని లెక్కించడానికి గతంలో, తాజాగా అనుసరించిన పద్ధతులు ఒకేలా లేవు.

అయినప్పటికీ 2011-12 సర్వేను, తాజా సర్వేను నిటి ఆయోగ్ పోల్చింది. దేశంలో పేదరికం 5% తగ్గిందని ప్రకటించింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమే మంటే గతంలో ప్రణాళికా సంఘం పేదరిక రేఖను నిర్ధారించేది. ఇప్పుడు నిటి ఆయోగ్ ఆ పని చేయడం లేదు. ఈ విషయాన్ని పరిగణన లోకి తీసుకుంటే పేదరికంపై నిటి ఆయోగ్ చెబుతు న్న గణాంకాలు తప్పు ల తడకలేనని అర్థమవుతుంది. వాస్తవానికి తాజాగా విడుదలైన 27 పేజీల కుటుంబ వినియోగ వ్యయ సర్వే (హెచ్‌సీఈఎస్) పేదరిక నిర్మూలనను ప్రస్తావించనే లేదు.

2011-12తో పోలిస్తే 2022-23లో సగటు నెలసరి తల సరి వినియోగ వ్యయం (ఎంపీసీఈ) ప్రస్తుత ధరల వద్ద గ్రామీణ కుటుంబాలలో రూ.1,430 నుండి రూ.3,773కు, పట్టణ కుటుంబాలలో రూ.2,630 నుండి రూ.6,459కి పెరిగిందని హెచ్‌సీఈఎస్ తెలిపింది. దేశంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పుకోవడానికి ఈ గణాంకాలను వాడుకొని ఉండవచ్చు. అయితే హెచ్‌సీఈఎస్ విడుదల చేసిన వాస్తవాల పత్రం పేదరిక నిర్మూలన గురించే చర్చించలేదు. అంతేకాక దారిద్ర్య రేఖను సైతం ఇవ్వలేదు. అలాంటప్పుడు పేదరికం తగ్గిపోయిందని ఎలా చెబుతారు?

సర్వేల పోలిక ఎలా?

దామాషాలు, నిష్పత్తుల ఆధారంగానే వాస్తవాల పత్రాన్ని రూపొందించారు. వాస్తవ సంఖ్యలను అక్కడక్కడా మాత్రమే పోల్చి చూపారు. వివిధ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా కుటుంబాలు పొందిన ఉచితాల ఖర్చును ప్రస్తుత హెచ్‌సీఈఎస్‌లో పరిగణనలోకి తీసుకున్నారు. గతంలో ఇలా జరగలేదు. అలాంటప్పుడు సర్వేలను ఎలా పోలుస్తారన్న ప్రశ్న తలెత్తుతోంది. బ్యాంక్ రుణాలపై తీసుకున్న వస్తువులు, నెలవారీ ఈఎంఐలు, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి వాటిని వినియోగంలో భాగంగా చేశారు. కానీ వాటిని కుటుంబ రుణంలో కలుపుతారు. 2016 తర్వాత కుటుంబ వినియోగ వాటా పడిపోతోందని, కుటుంబ రుణం పెరుగుతోందని నేషనల్ అకౌంట్స్ స్టాటిస్టిక్స్ స్పష్టంగా చెప్పింది. ప్రస్తుత మోడీ పాలనలో జీడీపీలో పొదుపు వాటా పడిపోయింది.

వేతనాల్లో కానరాని పెరుగుదల

పాఠశాలలు లేదా యూనివర్సిటీల లో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని బయటికి వచ్చిన వారు పెద్ద సంఖ్యలో లేబర్ మార్కెట్‌లో ప్రవేశిస్తు న్నప్పటికీ దేశంలో ఉద్యోగ వృద్ధి పడిపోతోంది. అలాంట ప్పుడు పేదరికం ఎలా తగ్గుతుంది? 2013-2017 మధ్య వాస్తవ వేతనాల్లో పెరుగుదల నమోదు కాలేదు. మరోవైపు 2017-2018లో నిరుద్యోగం 45 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది. ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి మందగించడం తో నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. 2011-12లో నిరుద్యోగుల సంఖ్య కోటి ఉండగా కోవిడ్‌కు ముందు 2018-19లో మూడు కోట్లకు పెరిగింది. వాస్తవ వేతనాల్లో తగ్గుదల లేదా స్థిరత్వం కొనసాగిన నేపథ్యంలో 2022లో నిరుద్యోగం 3.8 కోట్లకు పెరిగింది. 2016లో ఉపాధి రేటు 43% ఉంటే అది 2022 నాటికి 36%కి పడిపోయింది. ఆ తర్వాత కేవలం ఒక శాతం మాత్రమే పెరిగింది. 2012, 2020-22 మధ్యకాలంలో యువతలో నిరుద్యోగం రెట్టింపు లేదా మూడు రెట్లు పెరిగిపోయింది. దేశంలోని మెజారిటీ కార్మికుల దినసరి ఆదాయం రూ.100 నుండి రూ.300 వరకూ మాత్రమే ఉంటోంది.

పాలేరు పాత కాలువకు నీళ్లు విడుదల చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి ఎర్రా శ్రీకాంత్

- ఎస్సారెస్పీ నుంచి జలాశయంకు నీళ్లు విడుదల చేయాలి :రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్
- పంటలకు నీళ్లివ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలు
- గేట్లు ఎత్తిన రైతులు.. అడ్డుకున్న పోలీసులు..
- అధికారుల హామీతో ధర్నా విరమణ



నవతెలంగాణ-కూసుమంచి

పాలేరు పాత కాలువ పరిధిలో వేలాది ఎకరాల వరి పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని, తక్షణమే పాలేరు జలాశయం నుంచి నీటిని విడుదల చేసి, పంటలను కాపాడి, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి ఎర్రా శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం నుంచి పాతకాలువకు నీళ్లు ఇవ్వాలంటూ ఆయకట్టు పరిధిలోని రైతులు, తెలంగాణ రైతు సంఘం నాయకులు జలాశయం ఎదుట రోడ్డుపై ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలాశయంలో 9 అడుగుల నీటి మట్టం ఉన్న సమయంలోనూ పంటలకు నీటిని విడుదల చేశారని, ప్రస్తుతం 13.5 అడుగుల నీళున్నా వదలకపోవడం సరికాదన్నారు. నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని, కండ్లముందే పంట పొలాలు ఎండిపోతుంటే తట్టుకోలేక రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఆవేదనను అర్థం చేసుకొని వారం రోజులపాటు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.

తెలంగా ణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ.. ఎస్ఆర్ఎస్పీ నుంచి పాలేరు జలాశయానికి నీటిని విడుదల చేసి నింపాలని కోరారు. దాని వల్ల వరి పంటలను కాపాడుకునేందుకు పాలేరు జలాశయం నుండి నీటిని పాత కాలువకు విడుదల చేయొచ్చని తెలిపారు. ఇప్పటికే రైతులు ఎకరానికి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టి ఉన్నారని, పంట పొలాలు పొట్ట దశలో ఉన్న సమయంలో నీరు అందక ఎండిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ముళ్ళ కంపలను దాటుకుంటూ గేట్లు ఎత్తిన రైతులు..

జలాశయం వద్దకు రైతులు వస్తున్నారని సమాచారం తెలుసుకున్న ఎన్ఎస్పీ అధికారులు పాతకాలువ గేట్ల దగ్గర ముళ్ళకంపను అమర్చారు. గేట్లు తెరవడానికి వీలు లేకుండా చుట్టూ మొత్తం ముళ్ళ కంపను పెట్టారు. దాంతో ఆగ్రహించిన రైతులు పెద్ద ఎత్తున పాతకాలువ గేట్ల దగ్గరకు వచ్చి కంపలు తీసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, రైతులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రైతులు పంటను కాపాడుకోవాలని నీళ్ల కోసం ముళ్ళ కంపలను తొలగించి జలాశయం గేట్లను పైకి ఎత్తి కాలువకు నీటిని విడుదల చేశారు. రైతులు ఎత్తిన జలాశయం గేట్లను ప్రభుత్వ ఒత్తిడితో పోలీసుల ఆధ్వర్యంలో ఎన్ఎస్పీ అధికారులు దించి నీటి విడుదలను ఆపేశారు. దాంతో రైతులకు ఎన్ఎస్పీ అధికారులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం రైతు సంఘం నాయకులు ఎన్ఎస్పీ అధికారులతో చర్చలు జరిపారు. అనంతరం ఎన్ఎస్పీ అధికారులు మాట్లాడుతూ.. ఉన్నతాధికారులతో చర్చించి, రెండు రోజుల తర్వాత పంట పొలాలకు నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. దాంతో రైతులు తమ ధర్నాను విరమించారు.

మార్చి ఒకటికి జీఆర్ఎంబీ భేటి వాయిదా

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గోదావరి నది యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ) సమావేశం మార్చి ఒకటికి వాయిదా పడింది. మంగళవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరగాల్సిన ఈ భేటికి తెలంగాణ అధికారులు హాజరయ్యారు. కానీ ఏపీ అధికారులు రాలేదు. మార్చి 11 వరకు తాము హాజరు కాలేమని ఏపీ అధికారులు జీఆర్ఎంబీ బోర్డు చైర్మెన్‌కు విజ్ఞప్తిచేశారు. అయితే మార్చి ఒకటినే జీఆర్ఎంబీ సమావేశం జరుగుతుందని ఉన్నతాధికారులు ప్రకటించడం గమనార్హం. ఏపీ అధికారులు వచ్చినా, రాకున్నా సమావేశం జరుగుతుందని ఈ చర్యతో స్పష్టమవుతున్నది. ఇదిలావుండగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణను తామే చేపడతామని కేఆర్ఎంబీ బోర్డు చైర్మెన్‌కు ఏపీ లేఖ రాయడం చర్చనీయాంశమవుతున్నది.

ఇంటర్ మూల్యాంకనం రెమ్యూనరేషన్ చెల్లించాలి

- ఒకేషనల్ అధ్యాపకుల సంఘం నాయకులు పీటర్ మహేష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు-2023లో నిర్వహించిన మూల్యాంకనం రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలని ఒకేషనల్ అధ్యాపకుల సంఘం నాయకులు పీటర్ మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ రెమ్యూనరేషన్ నుంచి రూ.మూడు వేలు కోత విధించారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది అయినా తమ ఖాతాల్లో ఆ డబ్బులు జమ కాలేదని పేర్కొన్నారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమ వుతాయనీ, మళ్లీ మూల్యాంకనం ప్రారంభమవుతుందని వివరించారు. గతేడాది రెమ్యూనరేషన్ బకాయిలను ఇంత వరకు చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇంటర్ బోర్డు అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కోత విధించిన రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

జేఎల్ఎంలను విధుల్లోకి తీసుకోవాలి

- ఉప ముఖ్యమంత్రికి చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోర్టు ఉత్తర్వుల ప్రకారం 2006-07 అర్హత పొందిన జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం)లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన మంగళవారం లేఖ రాశారు. 2006-07 నోటిఫికేషన్‌లో అర్హత పొందిన కొందరు జేఎల్ఎంలకు ఉద్యోగాలివ్వకుండా పక్కన పెట్టారని తెలిపారు. వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారనీ, న్యాయమైన డిమాండ్‌గా పరిగణించి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించిందని పేర్కొన్నారు. కానీ గత ప్రభుత్వం ఆ ఉత్తర్వులను పెడచెవిన పెట్టిందని తెలిపారు. నూతన ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుని వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

ఇంటర్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సులను నడపాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా నడపాలనీ, అన్ని బస్టాపుల్లో ఆపాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిమిషం నిబంధన కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యే ప్రమాదముందని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల అన్ని బస్టాపుల్లో బస్సులను ఆపడం లేదనీ, దీనివల్ల విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు. సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దేవుడికి, మోడీకి సంబంధం లేదు

- దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాజీవ్‌గాంధీది: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పెట్టుబడిదారుల ప్రయోజనం కోసమే బీజేపీ ప్రభుత్వం వికసిత్ భారత్ కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. దేవుడికి, మోడీకి ఎలాంటి సంబంధం లేకపోయినా బీజేపీ తన రాజకీయాల కోసం దేవుడిని ఉపయోగించుకుంటున్నదని విమర్శించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్పనేత రాజీవ్‌గాంధీది అని గుర్తు చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర పేరుతో కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నదన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే అన్నదాతలు సోమరిపోతులంటూ బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అంబానీ, ఆదానికి ఎన్ని కోట్ల రుణాలు మాఫీ చేసినా తప్పు లేదా? అని ప్రశ్నించారు.

రోజా ఓ డైమండ్ రాణి

- సీఎం రేవంత్ ఫైటర్...జగన్ ఆక్సిడెంటల్ సీఎం : టీపీసీసీ అధికార ప్రతినిధి బండ్ల గణేష్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆర్‌కే రోజా ఓ డైమాండ్ రాణి అని టీపీసీసీ అధికార ప్రతినిధి బండ్ల గణేష్ ఎద్దేవా చేశారు. అలాంటి నాయకులు కూడా సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. 'రేవంత్ ఫైటర్, జగన్ ఆక్సిడెంటల్ సీఎం. ఆయన నాన్న చనిపోతే సీఎం అయ్యారు. మంత్రి రోజా ఐటం రాణి. పులుసు వండి పెట్టావ్ కాబట్టి పులుసు పాప అయ్యావు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాటా్లడారు. మేడిగడ్డకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తారని ప్రశ్నించారు. మేడిగడ్డను మీరు ఎలా నాశనం చేశారో చూసి వస్తారా? అని నిలదీశారు. అది కూలిపోతే తమదే బాధ్యత అంటూ బీఆర్ఎస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మూడు పిల్లర్లు ముప్పై పిల్లర్లు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతున్నదని తెలిపారు. తండ్రి పేరును అడ్డం పెట్టుకునే కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని గుర్తు చేశారు. 'కేసీఆర్ గారి అబ్బాయిగా తప్పా ఆయనకు ఎలాంటి గుర్తింపు లేదు. రేవంత్ పోరాట యోధుడు. బీఆర్ఎస్ పెట్టిన చిత్ర హింసలు, మానసిక క్షోభం అధిగమించి ముఖ్యమంత్రి అయ్యారు. కేటీఆర్ చుట్టూ ఈగో వైఫైలాగా ఉంటుంది. రేవంత్ సీఎం కావడంతో కేటీఆర్ బాధపడుతున్నాడు' అని ఎద్దేవా చేశారు.

గచ్చిబౌలి డ్రగ్స్ కేసులో కొనసాగుతున్న విచారణ

- ఆ పార్టీలో పాల్గొన్న డైరెక్టర్ క్రిష్
- మాదాపూర్ డీసీపీ వినీత్

అబ్బాస్‌ను అదుపులోకి తీసుకున్నట్టు వెల్లడి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

హైదరాబాద్ గచ్చిబౌలి రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ పట్టుబడిన కేసులో విచారణ కొనసాగుతుందని మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. సోమవారం డ్రగ్ ఫెడలర్ అబ్బాస్‌ని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను డీసీపీ వివరించారు. వివేకానందకు అబ్బాస్ 10 సార్లు కొకైన్ డెలివరీ చేశాడని తెలిపారు. ఈ కేసుకు సంబంధం ఉన్న లిషి, శ్వేత, సందీప్ పరారీలో ఉన్నారని చెప్పారు. చరణ్ అనే మరో వ్యక్తి బెంగళూరులో ఉన్నాడని తెలిసిందన్నారు. డైరెక్టర్ క్రిష్ ఆ పార్టీలో ఉన్నట్టు తేలిందన్నారు. విచారణకు వస్తానని క్రిష్ చెప్పారన్నారు. వివేకానంద, కేదార్, నిర్భయ్ కూడా కొకైన్ తాగినట్టు తెలిసిందన్నారు. మిగిలిన వాళ్ళు కొకైన్ తీసుకున్నారా లేదా అని పరీక్షలు చేసి నిర్ధారిస్తామన్నారు. అబ్బాస్ మంజీర గ్రూప్‌లో గతంలో పని చేశాడని, వివేకానంద ఆర్డర్ మేరకు అబ్బాస్ కొకైన్ సప్లయ్ చేశాడని తెలిపారు. కేసు విచారణ వేగవంతం చేసి, మిగతా వారిని త్వరలో పట్టుకుంటామని చెప్పారు.

విద్యుత్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర సంక్షేమ డైరీ-2024, కేలండర్‌ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. మంగళవారంనాడిక్కడి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవల్ని అందిం చాలని కోరారు. గృహలక్ష్మి పథకం అమల్లో విద్యుత్ ఉద్యోగులదే కీలకపాత్ర అనీ, ప్రభుత్వ విధాన నిర్ణయాన్ని ఉద్యోగులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి శ్యామ్ మనోహర్, రమేష్ మేడి, రాష్ట్ర అసోసియట్ ప్రెసిడెంట్ ఆర్ నాంపల్లి, సోమ్లా నాయక్, రవీందర్, కూరపాటి రమేష్, కోశాధికారి క్రిష్ణ, నాలుగు కంపెనీల అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ బాబు, బీచుపల్లి, ఆనందం, నాగరాజు, రమేష్, సత్యనారాయణ, సురేష్, నర్సింహ రావు, లక్ష్మణ్ నాయక్, అనిల్, మల్లయ్య పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల కన్నెర్ర

- దిష్టిబొమ్మలు దహనం
- చర్యలు తీసుకోవాలని పోలీస్టేషన్లలో ఫిర్యాదు



నవతెలంగాణ- విలేకరులు

రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాల్లో మంగళవారం బండి సంజయ్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. సిద్ధిపేట పట్టణ కేంద్రంలో, బెజ్జంకిలో నంగునూర్ మండల కేంద్రంలో, హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. దిష్టిబొమ్మలు దహనం చేశారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా చౌరస్తాలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకొని నిలువరించగా.. కాంగ్రెస్ శ్రేణులు రోడ్డుపై ధర్నా చేశారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో నిరసనలు, దిష్టిబొమ్మ దహనాలు చేశారు. ఎంపీ బండి సంజయ్‌పై పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేశారు.

బాండ్ డబ్బులు చెల్లించండి

ప్రభుత్వానికి టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు 2013 వేతన ఒప్పందం అరియర్స్ బాండ్ డబ్బుల్ని వెంటనే చెల్లించాలని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈనెల 12న ఆర్టీసీకి చెందిన కొత్త బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2013 వేతన ఒప్పందం అరియర్స్ బాండ్ డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క సమస్యపైనా ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదనీ, దీనివల్ల కార్మికులు తీవ్ర నిరాశతో ఉన్నారని మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పెట్టినట్టు 2017, 2021 వేతన ఒప్పందాలు చేసి, వాటి అరియర్స్ కూడా చెల్లించాలని, విలీన ప్రక్రియను పూర్తి చేసి, సంస్థలో కార్మికోద్యమంపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని కోరారు. 2013 పే స్కేల్స్ బాండ్స్ కోసం రూ.281 కోట్లు విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారనీ, 15 రోజులు దాటినా ఇప్పటికీ దానిపై యాజమాన్యం, ప్రభుత్వం మౌనంగానే ఉండటాన్ని కార్మికుల్లో పలు అనుమానాలు, చర్చలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. తక్షణం దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,840	-	---
22 క్యారెట్లు	57,600	-	---
కిలో వెండి	75,500	▼	900



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	140
రిటైల్ (లైవ్)	రూ.	162
స్కిన్‌తో	రూ.	235
స్కిన్‌లెస్	రూ.	267

సామూహిక జకాత్ దానాలతో ముస్లీంల వెనుకబాటుతనం నిర్మూలన..

నవతెలంగాణ-ధూల్ పేట్

ముస్లీంలు సామూహిక జకాత్ వ్యవస్థను పటిష్టపరచాలని, దీంతో ముస్లీంల వెనుకబాటుతనం నిర్మూలన ఉంటుందని జకాత్ సెంటర్ ఇండియా సెక్రటరీ అబ్దుల్ జబ్బార్ సిద్ధీఖీ అన్నారు. దీనివల్ల ముస్లీం సమాజానికి ఎంతో లబ్దిచేకూరుతుందన్నారు. మంగళవారం మీడియా ప్లస్ ఆడిటోరియంలో ప్రెస్ కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడారు. జకాత్ దానాల వల్ల ఎన్నో ముస్లీం దేశాలు పేదరికం ఊబి నుంచి బయటపడ్డాయని చెప్పారు. భారతదేశం అన్ని రంగాల్లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదో ముస్లీములు అంతేవేగంగా వెనుకబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లీంలు చిత్తశుద్ధితో జకాత్ విరాళాలను కేటాయిస్తే ముస్లీంల ఎన్నో సమస్యలను అధిగమించవచ్చన్నారు. జకాత్ పేదలకు పంచే దానం కాదని ఇది ఆర్థికపరమైన ఆరాధనగా ఆయన అభివర్ణించారు. ఇస్లామ్ మూల స్తంభాల్లో నాలుగోది జకాత్ వల్ల సగటు ముస్లీం ఆర్థిక స్థితి మెరుగుపడి, కొన్నాళ్లకు జకాత్ పుచ్చుకునేవారు జకాత్ ఇచ్చేవారిగా మారాలన్నదే జకాత్ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

సిటీ కళాశాలలో మెగా జాబ్ మేళా..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రభుత్వ సిటీ కళాశాలలోని తెలంగాణ స్కిల్స్ ఫర్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్కేసీ) ఆధ్వర్యంలో ఈనెల 28న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బాల భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. దాదాపుగా 50 కి పైగా కంపెనీలో ఉద్యోగాల కోసం ఈ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేళాకు హాజరయ్యేందుకు విద్యా అర్హత పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, ఏదైనా బ్యాచిలర్ ఆఫ్ డిగ్రీ పాసైన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు తెలంగాణ వ్యాప్తంగా పైన పేర్కొన్న విద్యార్హతలు కలిగిన వారు ఎవరైనా పాల్గొనవచ్చని టి.ఎస్.కే.సీ కోఆర్డినేటర్ డా.ఎస్ ఝాన్సీ రాణి తెలిపారు. సమాచారం కొరకు 8977599042, 8978270606 నంబర్లను సంప్రదించగలరనీ తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-అంబర్‌పేట:

కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అది ఓర్వలేక కేటీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంబుల ఉషాశ్రీ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం అంబర్‌పేటలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో 4 గ్యారంటీలు అమలు చేసిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మహిళలకు స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని హామీలు నేరవేరుస్తున్న సమయంలో బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ ఓర్వలేక మితిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని మరోసారి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తరిమికొడతారని ఆమె హెచ్చరించారు. మాజీ ఎంపీ హనుమంతరావు, డీసీసీ ఖైరతాబాద్ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, అంబర్‌పేట అభివృద్ధి కోసం రూ.20 కోట్లు ప్రత్యేక నిధులతో తీసుకొని వస్తే కొంత మంది ఓర్వలేక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో దేవి, ప్రసన్న ఆర్షియా, షహనాజ్, పారిజాత, తదితరులున్నారు.

29న తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి డైరీ క్యాలెండర్ల ఆవిష్కరణ ఈనెల 29న గురువారం జరుగుతుందని సమితి అధ్యక్షుడు రూబీ స్టీవెన్సన్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్నను ఓ ప్రకటనలో తెలిపారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులందరూ పార్టీలకతీతంగా కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

'ఫాసిజం నాసిజం తరహాలో దేశంలో పరిపాలన'

- ఫాసిజం మూలాలు పుస్తకావిష్కరణ సభలో పలువురు వక్తలు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ఫాసిజం నాసిజం తరహాలో దేశంలో పరిపాలన సాగుతుందని వివిధ రంగాలకు చెందిన పలువురు వక్తలు అన్నారు. మతోన్మాదాన్ని, మతతత్వాన్ని ప్రతిఘటించకపోతే దేశం ఫాసిజం వైపు పయనిస్తుందని స్పష్టం చేశారు. ఫాసిజం మూలాలను ధ్వంసం చేయడానికి మరో ఎర్రసేన అవసరమని నొక్కి చెప్పారు. ఆల్ ఇండియా ప్రొగ్రెసివ్ ఫోరం (ఏఐపిఎఫ్) ఆధ్వర్యంలో కె.ఎల్. మహేంద్ర రాసిన ఫాసిజం మూలాలు పుస్తకావిష్కరణను ఏఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, ఏఐపిఎఫ్ నాయకులు మర్ల సోమసుందర్, వీక్షణం సంపాదకులు కె.వేణుగోపాల్, రచయిత పింగలి చైతన్య, స్కైలాబ్ బాబు, ఏఐపిఎఫ్ నాయకులు అన్వర్ పాషాలు మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సభలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.వేణుగోపాల్ మాట్లాడుతూ ఫాసిజం దేశంలో జడలు విప్పి నాట్యం చేస్తుందన్నారు. ఎక్కడ అధికారం, సంపద ఉంటుందో అక్కడ ఫాసిజం ఉంటుందని చెప్పారు. విద్య, రాజకీయంలో మతం ఉండకూడదని, లౌకిక వాదం అంటే అసమానతలు లేని సమానత్వాన్ని సూచించేదని ఆయన గుర్తు చేశారు. మతంలో రాజ్యం ఉండకూడదని, జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేశారు. ఫాసిజం నాలుగు పాదాల మీద నడుస్తుందని ఆర్ఎస్ఎస్ అంటే హింసా, దోపిడీ, పీడన చేసే సంస్థ అని అన్నారు.

అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయ కేంద్రం

నవతెలంగాణ-ముషీరాబాద్



పేద మధ్యతరగతి ప్రజలకు అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయ కేంద్రం ఏర్పాటు చేశారు. మంగళవారం దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో అప్స ఆధ్వర్యంలో ఉచిత సహాయక ఫోన్ నంబర్స్ బోర్డ్సను దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ అప్స లాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సత్వర న్యాయం జరగడానికి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. ప్రతి బస్తీల్లో తమ బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సహాయం కొరకు కావాల్సిన ఉచిత కాల్ నెంబర్ ఎవరైనా సైబర్ క్రైమ్‌కు గురైతే రెండు గంటల లోపు ఈ నంబర్లకు కాల్ చేసి సరైన న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కింద సూచించిన నెంబర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 100 పోలీస్‌స్టేషన్, చిల్డ్ర లైన్ 1098, అంబులెన్సు 108/ 102, భార్య భర్తల తగాదాలు పరిష్కరించడానికి 040 27852355 ఉచిత న్యాయ సలహాల కొరకు లీగల్ సర్వీస్ అథారిటీ 040 23446670/ సైబర్ క్రైమ్1930, సీనియర్ సిటిజెన్ వృద్ధులకు హింసకు గురి ఐతే వెంటనే 14567 తమ న్యాయ పరిష్కారాల కొరకు జిల్లా కలెక్టరేట్ 04023232113, ఆపదలో ఉన్న మహిళలకు సహాయం కొరకు 181, 100, ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి 101 పైన తెలిపిన నంబర్స్ ఉచితంగా సామజిక పౌరులు సహాయం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అప్స సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందచేత

నవతెలంగాణ-నేరేడ్ మెట్:

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం (టీజీపీవీడబ్లుఏ) ఆధ్వర్యంలో నడుస్తున్న 'ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా పథకం' కింద మల్కాజిగిరి సభ్యుడు విజయ్ కుటుంబానికి రూ.1,55000ల చెక్కు, మల్కాజిగిరి అసోసియేషన్ పిలుపు మేరకు మల్కాజిగిరిలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అందరూ కలిపి రూ .17 వేలు వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం కోశాధికారి మునగాల శైలేందర్, తెలంగాణ రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్‌ఛార్జీ బోలుగురి నాగరాజు హాజరై అందజేశారు. ఏ కుల సంఘాలు ఆదుకోలేని విధంగా ఫోటోగ్రాఫర్ల కుటుంబాల కొరకు కుటుంబ భరోసా పథకాన్ని నడిపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసోసియేషన్ అధ్యక్షులు రాములు, జనరల్ సెక్రెటరీ అశోక్‌కుమార్, కోశాధి కారి జగదీష్ కుమార్, ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, తదితరులున్నారు.

'పది'లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి
- స్లిప్‌టెస్ట్‌లనూ సీరియస్‌గా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్
- నాట్కో ప్రభుత్వ పాఠశాలకు కలెక్టర్.. విద్యార్థులతో ముచ్చట





నవతెలంగాణ-సిటీబ్యూరో

పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యార్థులకు సూచించారు. మంగళవారం షేక్‌పేట మం డలం బోరబండ పెద్దమ్మనగర్‌లోని నాట్కో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకటవ తరగతి క్లాస్ రూమ్‌లోని విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. తరగతి గదిలోని పిల్లల తో మాట్లాడుతూ ఏం రాస్తున్నారు.. ఎలా చదువుతు న్నారు.. బ్లాక్ బోర్డ్‌పై ఉన్న అంకెను చూపిస్తూ ఈ అంకె ఎంతని, అంకెల కూడిక చేసి చూపెట్టమని మ్యాథ్స్ అడిగి తెలుసుకున్నారు. బాగా చెప్పిన విద్యార్థికి కలెక్టర్ చాక్లెట్ అందించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు మెరుగైన భోజనం మెనూ ప్రకారం అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆ తర్వాత పదవ తరగతి క్లాస్ రూమ్‌ను సందర్శించి విద్యార్థులతో ఫైనల్ ఎగ్జామ్స్‌కు ఎలా ప్రిపేర్ అవుతున్నారు.. ఉపాధ్యాయులు సరిగా బోధిస్తున్నా రా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాటాడుతూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు పరీక్షల గురించి ఆందోళన చెందకుండా ప్రశాం తంగా కాన్ఫిడెన్స్‌తో పరీక్షలు రాయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా డౌట్స్ ఉంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. పరీక్షలకు ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నందున విద్యార్థులు తప స్సులాగా ప్రశాంతంగా ఉదయం సమయంలో బాగా చద వాలన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. బయట చిరుతిళ్లుతినవద్దని, పరిశుభ్రమైన నీటిని తాగాలన్నారు. స్లిప్ టెస్టులనూ సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఏదైనా సబ్జెక్టులో వెనుకబడి ఉంటే ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. రోహిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీత, ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్ట్..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఈజీ మనకి అలవాటు పడిన ఓ ముగ్గురి దొంగలు చాకచక్యంగా బుల్లెట్ బండిలను చిన్న పిన్నిస్‌తో తీసి ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న ఓ దొంగల ముఠా సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. మంగళవారం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పు మండలం డీసీపీ రావుల గిరిధర్, ఏసీపీ శంకర్, ఇన్ స్పెక్టర్ కే ముత్తులతో కలిసి వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లా తంగేడ కు చెందిన గుంజి రామాంజనేయులు (21), గోగుల గోపాలకృష్ణ (20), షేక్ కసినాపల్లి భాష (24)లు కలిసి హైదరాబాదులోని ఎంజీబీస్‌కు వచ్చి నగరం లోని పలు ప్రాంతాలలో పార్కింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనాలను చాక చక్యంగా ఓ పిన్నిస్‌తో వాహనాల లాక్కుని తీసి ఈజీగా దొంగలించేవారు. ఈ క్రమంలో ముగ్గురు కలిసి రెండు బుల్లెట్ల పైన రామ్ కోఠి చౌరస్తా నుంచి వెళ్తుండడంతో అక్కడే తనిఖీలు నిర్వహిస్తున్న సుల్తాన్ బజార్ పోలీసులు ద్విచక్ర వాహనాలకు సంబంధించిన పత్రాలు అడగడంతో వారు పొంతన లేని సమాధానం చెప్ప డంతో అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా దొంగలు గుంటూరు నుంచి వచ్చి ఇక్కడ ద్విచక్ర వాహనాలను దొంగిలించి తక్కువ రేటును రామకోటిలో సెకండ్ హ్యాండ్ రేట్లు అమ్మి సొమ్ము చేసుకునే వాళ్ళని తేలింది. వీరు సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో టీఎస్ 09- ఈఎఫ్ 8158 నెంబర్ గల బులెట్ బండి, పోలీస్ స్టేషన్ పరిధిలో మరో బుల్లెట్ బండి, బాలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మరో బుల్లెట్ బండి, టూ టౌన్ లో మరో బుల్లెట్ బండి, సూర్యాపేట్ చింతలపాలెం పిఎస్ పరిధిలో హీరో డీలక్స్ అనే ద్విచక్ర వాహనాన్ని దొంగిలించాలని తేలింది. దాదాపు 8 లక్షల విలువ చేస్తే ఈ ఐదు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీన పరుచుకొని వాహనాల యజమానులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు నిందితులను రిమాండుకు తరలించారు. కేసును చేదించిన ఇన్‌స్పెక్టర్ ముత్తు, ఎస్ఐ నరేష్‌లను డీసీపీ రావుల గిరిధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కిరణ్ రెడ్డి. మధుసూదన్, పోలీసులు సాయిలు, సురేష్, జై కిరణ్, చందన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ పేరుతో.. ఉస్మానియా ఆటో స్టాండ్‌ను తొలగించొద్దు

- సీఐటీయు జిల్లా రవాణా రంగం కార్యదర్శి ఎల్.కోటి రెడ్డి
- ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్‌కి వినతి పత్రం



నవతెలంగాణ-ధూల్‌పేట్

స్పెషల్ డ్రైవ్ పేరుతో ఉస్మానియా ఆసుపత్రి ముందు ఆటో స్టాండ్‌ను అక్కడి నుండి తొలగించొద్దని సీఐటీయు జిల్లా రవాణా రంగం కార్యదర్శి ఎల్.కోటిరెడ్డి డిమాండ్ చేశారు. సీఐటీయు సౌత్ జిల్లా ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో కలిసి ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పెషల్ డ్రైవ్ పేరుతో గడిచిన కొద్ది కాలంగా ఉస్మానియా పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసుల హడావిడి ఆటో కార్మికులపై ఎక్కువైందన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు వేలాదిగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న పేద ప్రజలు, ఉస్మానియా హాస్పిటల్‌కి రావడం సహజమన్నారు. ఈ క్రమంలో గడిచిన 80 ఏళ్ల నుంచి ఉస్మానియా హాస్పిటల్ ప్రాంతంలో రోగులు, ఆసుపత్రి సిబ్బంది ఆటో రిక్షాలు తోలుకొని, నడుపుతూ రోగులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఉస్మానియా ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ప్రధానమైన బేగంబజార్ పెద్ద మార్కెట్ ఉందని, ఆ మార్కెట్ కు వచ్చే కస్టమర్లు కూడా ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ప్రాంతంలో దిగి వెళ్తుంటారన్నారు. దీంతో ఉస్మానియా ఆసుపత్రి ప్రాంతంలో చాలా రద్దీ ఏర్పడుతున్న మాట వాస్తవం, కానీ గడిచిన దశాబ్దాల నుంచి ఆటోలపై జీవించేవారు వారి ఉపాధి కోల్పోతారన్నారు. చాలా క్రమశిక్షణతో ఉంటూ అక్కడి రోగులకు అట్లాగే స్థానిక పోలీసు అధికారులకు సహకరిస్తూ ఉంటారన్నారు. గత రెండు రోజుల నుంచి ఆటో డ్రైవర్లని ఆటో స్టాండ్‌లో ఉండకుండా వేధింపులకు గురి చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. గతంలో కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి అక్కడే ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఆటో పార్కింగ్ అవకాశం పొందామన్నారు. కానీ ఈ మధ్యకాలంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ పేరుతో అక్కడ ఆ హాస్పటల్ వారికి చేదోడుగా ఉన్నటువంటి ఆటో స్టాండ్ ను తొలగించాలని చెప్పడం బాధాకరమన్నారు. ఈ విషయం పై ఆటో స్టాండ్ కార్మికుల తరపున ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్‌ని సీఐటీయు నాయకత్వంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో కమిషనర్ ఆటో డ్రైవర్లకు సానుకూలంగా స్పందించారనీ, ఆటో కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా రవాణా రంగం ఉపాధ్యక్షులు కె జంగయ్య, బాబా, అక్బర్, అత్తర్ సలీం, షర్పు, హకీం, మహమ్మద్ ఖాదీర్, హమీద్ హుస్సేన్, సుమీన్, కుందన్ సింగ్, లడ్డు బాయ్, శివ, బీర్బల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బోర్ నీళ్లకు నీటి మీటర్ల పెట్టే ప్రతిపాదనను రద్దు చేయాలి

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్
- కేంద్రమంత్రి జీ.కిషన్‌రెడ్డికి బహిరంగ లేఖ

నవతెలంగాణ-సిటీబ్యూరో




సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో అన్ని నివాస గహాల బోర్ వెల్స్‌కు నీటి మీటర్ల ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేయాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కేంద్రమంత్రి జీ.కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. బోర్ వెల్స్‌కు నీటి మీటర్ల ఏర్పాటు చేయాలని కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఫిబ్రవరి 14న పబ్లిక్ నోటీస్‌లు జారీ చేశారని తెలిపారు. ప్రజల అభ్యంతరాలు, సలహాల కోసం 10రోజుల గడువు ఇచ్చారన్నారు. బోర్ వెల్ ద్వారా వాడిన ప్రతి కిలో లీటరుకు రోజుకు మూడు రూపా యల చొప్పున చెల్లించాలని, నీటి మీటర్ పనిచేయకపోతే రూ. 5000 పెనాల్టీ వేస్తామనే ప్రతిపాదన అర్థరహితమ న్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మంచినీటి సరఫరా సరిపడడంలేదని, నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు బోర్ వెల్స్ మీదే ఆధారపడుతున్నారని తెలిపారు. లక్ష రూపాయలు పెట్టి బోర్ వెల్ వేసుకొని, కరెంటు మీటర్లను ఏర్పాటు చేసుకున్న సామాన్య ప్రజలపై నీటి మీటర్ల ఏర్పా టు పేరుతో భారం వేయడం ఏమీ న్యాయమని ప్రశ్నిం చారు. 20వేల లీటర్ల వరకు రాష్ట్రప్రభుత్వం ఉచితంగా తాగునీటి సరఫరా చేస్తోందని, ఇలాంటి తరుణంలో కేంద్రప్రభుత్వం మాత్రం బోర్ నీళ్లకు కూడా నీటి మీటర్లు పెట్టి చార్జీలు వసూలు చేయడం ఏ విధంగా సమంజ సమని ప్రశ్నించారు. సామాన్య, పేద ప్రజలకు నీళ్లను కూ డా ఉచితంగా సరఫరా చేయకుండా ఖరీదుగా మారుస్తారా అని మండిపడ్డారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకే బోర్‌వెల్స్‌కు డిజిటల్ నీటి మీటర్లు ఏర్పాటు చేపడుతున్నట్టు బోర్డు అధికారులు ప్రకటించారని చెప్పారు. బోర్ నీళ్లకు నీటి మీటర్లు పెట్టి చార్జీలు వసూలు చేసే ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై సీఎంతో చర్చిస్తా

- ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-కల్చరల్



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లే విషయంలో జర్నలిస్టులతో కలసి వస్తానని తెలంగాణ జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే అంశంపై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో సానుకూలం ధోరణిలో ఉందన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని, ముఖ్యంగా చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడా జర్నలిస్టుల పాత్ర ఉందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఒకటి రెండు చోట్ల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిం చి, తిరిగి తీసుకున్న సంఘటనలు ఉన్నాయని, సంఘటనలు పునరావృతం కాకుండా సమస్య సానుకూలంగా పరిష్కా రం జరిగే విధంగా త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇప్పించే అంశంపై తనవంతు కృషి చేస్తానన్నారు. హైదరా బాద్ జిల్లా సహకారశాఖ అధికారి (డీసీఓ) డి. రమాదేవి మాట్లాడుతూ తమశాఖ తరఫున జర్నలిస్టులకు సంబంధిం చిన సమస్యల పరిష్కారం విషయంలో సంపూర్ణ సహ కారం ఉంటుందన్నారు. 2008 లో స్థాపించిన ఈ సొసైటీ లోని సభ్యులందరూ బాధ్యతగా ఉండాలని, సొసైటీ బైలా చట్టం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగా ణ జన సమితి నగర అధ్యక్షుడు నర్సయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి పిల్లి రాంచందర్, కార్యవర్గ సభ్యులు యర్రమిల్లి రామా రావు, భాస్కర్ రెడ్డి, వీరేశం, సీనియర్ జర్నలిస్టులు పులి పలుపుల ఆనందం, షోయబుల్లాఖాన్, బీఆర్‌కే మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

వచ్చే నెల మూడో తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ అన్నారు. మంగళవారం కోఠిలోని డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. క్లస్టర్ పరిధిలోని ఆరు ప్రాథమిక కేంద్రాలలోని 193 పల్స్ పోలింగ్ బూతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, బస్తీ దవాఖానాలు, బస్‌స్టాప్‌ల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 0 నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నామన్నారు. చిన్నపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తీసుకోవాలని సూచించారు. క్లస్టర్ పరిధిలో 138 హై రిస్క్ కేంద్రాలను గుర్తించామన్నారు. వాటి వద్ద ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 28 411 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 900 మంది సిబ్బందిని సంసిద్ధం చేస్తున్నామని తెలిపారు. నర్సింగ్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, నర్సింగ్ విద్యా ర్థులు, ఆశ వర్కర్లు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ రమేష్, హెల్త్ సూపర్‌వైజర్ నర్సు బాయి, క్లస్టర్ డి ఈ ఓ శ్రీవిద్య, అకౌంటెంట్ ప్రకాష్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

'గోపన్‌పల్లిలో ఉద్యోగులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలి'

- తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గోపన్‌పలిలో ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి సహకారం అందించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకం కొమురెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము అశోక్‌రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి జి.సూర్యకళ తదితరుల నేతృత్వంలోని ప్రతినిధి బృందం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఇళ్ల స్థలాల కేటాయింపు విషయమై విన్నవించగా సమగ్ర వివరాల కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారని గుర్తు చేశారు. దీని దృష్ట్యా జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డిని కలిసి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరితగతిన అందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాల విషయంలో తమకు జరిగిన అన్యా యాన్ని వివరించినట్లు చెప్పారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించారని వివరించారు. రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వంపై ఉద్యోగులు, పెన్షనర్లకు నమ్మకం ఉం దని, కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవ హరించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అధికారులు నివేదిక సమర్పించిన తర్వాత మరోసారి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కె.యాదగిరి, ఝాన్సీ రాణి, డి.పవన్ కుమార్, అబ్దుల్ సాదిక్, కె.లక్ష్మణ్ రావు, ఎం.స్వర్ణకుమారి, కె.జయసేన తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీకి 19 మంది నామినేషన్లు

చివరిరోజు కాంగ్రెస్ నుంచి ఇద్దరు, మజ్లీస్ నుంచి ఏడుగురు నామినేషన్ల దాఖలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీకి 19 నామినేషన్లు దాఖలయ్యాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. బీఆర్ఎస్ నుంచి 10 మంది కార్పొరేటర్లు నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం చివరిరోజు కాంగ్రెస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, మజ్లీస్ నుంచి ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. మొత్తం 19 మంది బరిలో నిలిచారు. చివరి రోజు 9 నామినేషన్లు దాఖలు కావడంతో ఉత్కంఠ నెలకొంది.

నేడు నామినేషన్ల పరిశీలన

జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 147 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఏడాది కాల పరిమితితో ఉండే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులుగా ఉంటారు. గత శనివారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో ఈ నెల 20 నుంచి నామినేషన్ల పర్వరం మొదలైంది. 27వ తేదీ వరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లను స్వీకరించారు. మూడు పార్టీల నుంచి 19 అభ్యర్థులు నామినేషన్ వేశారు. 28న నామినేషన్లను పరిశీలన చేయనున్నారు. వచ్చే నెల 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణ, ఆ తర్వాత అభ్యర్థుల వివరాలను అధికారులు ప్రకటిస్తారు. పోటీలో 15 మంది కన్నా ఎక్కువ మంది నిలిస్తే 7వ తేదీన జీహెచ్ఎంసీ కమిషనర్ కార్యాలయంలో ఎన్నిక పక్రియను నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తారు. లేదా ఎవరైన నామినేషన్‌ను ఉపసంహరించుకుంటే న్నిక ఏకగ్రీవం అవుతుంది.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి తదితరులు

నవతెలంగాణ-అంబర్‌పేట



జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడతానని మీడియా అకాడమీ చైర్మెన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రముఖ సంఘ సేవకులు సంపత్ ఆధ్వర్యంలో అకాడమీ చైర్మన్ కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాలు, శాలువతో ఘనంగా సత్కరించారు.



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



నవతెలంగాణ-బోడుప్పల్

వేసవి కాలంలో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యరాకుండా చూడాలని జలమండలి అధికారులను బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో జల మండలి అధికారలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ బి.రామలింగం, జలమండలి డీజీఎం నిర్మల, మేనేజర్ మమత, కార్పొరేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో అన్ని కాలనీలకు ప్రజలకు సరిపడ తాగునీటిని సరఫరా చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో వాటర్ మెన్‌లను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్త రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం.. కేసు నమోదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓ భర్త తన కూతురిని స్కూల్‌లో దించి వచ్చేసరికి భార్య ఇంటి నుంచి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జవహర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ నుంచి నరేష్, శ్రీలత దంపతులు వలస వచ్చి తన కూతురుతో కలిసి హనుమాన్ మార్కెట్ రోడ్ జమ్మిగడ్డలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. నరేష్, వృత్తి రీత్యా సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం నరేష్(30)తన కూతురిని స్కూల్‌లో దింపడానికి వెళ్లి వచ్చేసరికి భార్య శ్రీలత (26) కనిపించలేదు. శ్రీలత కోసం తెలిసిన అన్ని ప్రదేశాలలో వెతికినా ఆచూకి లభించకపోవడంతో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో తన భార్య శ్రీలత ఏఎస్‌రావు నగర్‌కు చెందిన రవితో కలిసి మూడుసార్లు వెళ్లి తిరిగి వచ్చిందని, ఇప్పుడు అదే వ్యక్తిపై అనుమానం ఉందని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్, కృష్ణానగర్ కాలనీల్లో రూ.50 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్నో అభివృద్ధి చేస్తామన్నారు. కాగా శ్రీనివాస్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం, కృష్ణానగర్ అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైప్ లైన్, ఓపెన్ జిమ్, వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, వాటర్ వర్క్స్ వేణుగోపాల్, సంక్షేమ సంఘ నాయకులు సుఖేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, వెంకన్న, నర్సింహా, బాలరాజు, కుమార్ గౌడ్, అశోక్ రెడ్డి, బాలరాజు, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, రంగు ప్రసాద్, సాయి కుమార్, నవీన్ గౌడ్, కుమార్, శివాజీ, శేఖర్ గౌడ్, నిస్సార్ అహ్మద్ ఘోరి, ప్రజలు పాల్గొన్నారు.

2వ డివిజన్ అభివృద్ధికి సహకరించాలి



- మేయర్‌ను కలిసిన కార్పొరేటర్ సుభాష్, కాలనీవాసులు

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని పీర్జాదిగూడ 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్, ధరణి కాలనీలలో నెలకొన్న భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్డు సమస్యలను పరిష్కరించాలని కాకతీయ కాలనీ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ ధరణి కాలనీ అధ్యక్షుడు ప్రకాష్‌లతో కలిసి మేయర్ జక్క వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ..నగర ప్రజలకు మౌలిక సదుపాయల కల్పనే లక్ష్యంగా సీసీరోడ్డు, భూగర్భ డ్రయినేజీ, ఇతర నిర్మాణ పనులు ప్రణాళిక బద్ధంగా చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎంపల్ల అనంతా ఒడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, కాకతీయ నగర్ జనరల్ సెక్రటరీ యాదగిరి, ధరణి కాలనీ జనరల్ సెక్రటరీ తండా శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వాసు నాయక్, సందీప్, బద్రునాయక్, వేణు, శేఖర్ పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్‌లో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య యోధుడు షహీద్ చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని కమలానగర్ ఆఫీసులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి విజ్ఞాన నేత శివప్రసాద్, సామాజిక ఉద్యమ నాయకులు రాజమల్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో తెల్లవారిని గడగడలాడించిన గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు. సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు మాట్లాడుతూ.. చంద్రశేఖర్ ఆజాద్ అసలు పేరు చంద్రశేఖర్ సీతారాం తివారి అయినప్పటికీ ఆజాద్‌గా అతి చిన్న వయసులోనే స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని పొందారని చెప్పారు. జైలు జీవితం గడపడి కొరడా దెబ్బలు గురయ్యారని చెప్పారు. భగత్ సింగ్, సుఖదేవ్ లాంటి వీరులతో కలిసి పని చేశారని చెప్పారు. విప్లవ పోరాటంలో బ్రిటిషు వారికి చిక్కకుండా ఎన్నో రకాలుగా ఉద్యమాలు నిర్వహించారన్నారు. చివరికి బ్రిటిషు వారికి చిక్కడతో తన దగ్గర ఉన్న తుపాకితో బలిదానం చేసుకున్నారని పేర్కొన్నారు. 25 ఏండ్లకే మరణించిన ఆజాద్ స్ఫూర్తి నేటి తరరానికి ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. ఆయన మరణించి 93 ఏండ్లు గడిచినా ఇంకా భారత ప్రజలకు స్ఫూర్తిదాయకంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త శివప్రసాద్, లక్ష్మయ్య, ఏఆర్‌వి ప్రసాద్ , గిరీశం , రాజమల్లు , శారద ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేకే. ఉన్నికృష్ణ, శ్రీనివాస్, గౌసియా, శ్రీనివాసులు, ఎం భాస్కర్ రావు, శోభ రాజమల్లు శారద, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిమ్ సెంటర్‌ను పరిశీలించిన వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలో నాగలక్ష్మి నగర్ కాలనీలోని జిమ్ సెంటర్‌ను జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి తో కలిసి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భం గా జిమ్ సెంటర్‌లో మరమ్మతులు చేయాల్సిన మెషినరీ, కావాల్సిన ఇతర సామగ్రి వివరాలను స్పోర్ట్స్ అధికారికి తెలిపారు. ఓల్డ్ మల్లాపూర్ లో జిమ్ సామగ్రి, నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 2, వెంకటరమణ కాలనీలో, జనప్రియ టౌన్, మే ఫ్లవర్ పార్క్, దత్తాత్రేయ నగర్ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్‌ను కార్పొరేటర్, ఆయా కాలనీవాసులు కోరారు.

పూడికతీత పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా

నాచారం పరిధిలోని పెద్దనాలాలో పేరుకుపోయిన పూడికతీత పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాచారం పెద్దనాలాపై ఇప్పటికే ఐదు కొత్త బ్రిడ్జిలు నిర్మించామని, మరో రెండు బ్రిడ్జిల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణం పూర్తయితే పూడిక సమస్య పెద్దగా ఉండదని కార్పొరేటర్ తెలిపారు. పూడికను వెంటనే ఇక్కడి నుంచి తరలించాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, సాయి జన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ స్టేడియంలో 'సెలబ్రెటీ' లీగ్

- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- రాచకొండ సీపీ తరుణ్ జోషి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ స్టేడియంలో జరగనున్న 'సెలబ్రిటీ' టీ20 లీగ్ మ్యాచ్‌ల నేపథ్యంలో రాచకొండ పోలీసులు భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఫిబ్రవరి 17న ప్రారంభమైన పదో ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2024 క్రికెట్ పోటీలలో భాగంగా ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మ్యాచ్‌ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచ కొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నేరేడ్‌మెంట్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలతోపాటు ఏసీపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ తరుణ్ జోషి అధికారులకు పలుసూచనలు, సలహాలను అందించారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణ ఎంతో ప్రతిష్టాత్మకమైనదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. మ్యాచ్‌లను తమిళనాడు, కన్నడ, తెలుగు సినీపరిశ్రమలకు చెందిన సెలబ్రిటీలు, ప్రేక్షకులు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలన్నారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియం పరిసరా ల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు గిరి పద్మజ, కరుణాకర్, అరవింద్ బాబు, ఏసీపీలు శ్రీధర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నరేష్ రెడ్డి, నరేందర్ గౌడ్‌తోపాటు సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణువర్ధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యాలను అధిగమించేలా పని చేయాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

2024 ఏడాదికిగాను హరితహారం లక్ష్యాలు అధిగమించేలా పని చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో హరితహారం కార్యాచరణ ప్రణాళికపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారంలో గతేడాది ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శాఖల వారీగా మొక్కలు నాటేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాలన్నారు. హరిత నిధిలో ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలుకున్నారు. గ్రామాల్లోని ఖాళీ స్థలాల్లో గ్రామ పంచాయతీలకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలన్నారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ జానకి రామ్, పరిశ్రమ శాఖ అధికారి, పీడీ డీఆర్‌డీవో సాంబశివ రావు, ఉద్యానవన శాఖ అధికారి నీరజాగాంధీ, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లల్లో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించాలి

- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-కాప్రా

ఇండ్లల్లో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించి, వారికి ఈఎస్ఐ, పీఎఫ్, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇండ్లల్లో పనిచేసే మహిళా కార్మికులతో ఈసీఐఎల్‌లోని కమలానగర్ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి శ్రీనివాసుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లలో పాచిపని చేసి జీవనోపాధి పొందుతున్న మహిళలను కార్మికులుగా గుర్తించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఇండ్లలో పనిచేసే కార్మికులు అంటేనే చులకనా భావంతో చూస్తున్న పరిస్థితి ఉందని, వారు కూడా ఆత్మాభిమానంతో జీవిస్తున్నారని చెప్పారు. వారికి ఎలాంటి భద్రత లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొన్ని సందర్భాలలో దొంగలుగా చిత్రించి పోలీసు కేసులు పెట్టి అనేక చిత్రహింసలకు గురి చేసిన సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వం కార్మికులుగ గుర్తించి పీఎఫ్, ఈఎస్ఐ, ఆరోగ్య భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

చౌరస్తాల విస్తరణకు రూ.4.73 కోట్లు కేటాయింపు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్‌లోని చౌరస్తాల విస్తరణకు రూ.4.73 కోట్ల కేటాయింపు అభినందనీయం అని కాంగ్రెస్ పార్టీ ఏఎస్‌రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తా విస్తరణ కోసం రూ.1.5 కోట్లు, రాధిక చౌరస్తా విస్తరణకు రూ. 90 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. దీంతోపాటు మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ఎఫ్‌సీ చౌరస్తా విస్తరణ కోసం రూ. 66 లక్షలు, మల్లాపూర్ చౌరస్తా విస్తరణకు రూ. 1.13 కోట్లు, నాచారం చౌరస్తా విస్తరణ కోసం రూ. 55.00 లక్షలు కేటాయించిందన్నా రు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హీల్స్ కాలనీ కల్వర్టు నుంచి మాణిక్ చంద్ రోడ్డు వరకు రూ. 54 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులను కేటాయించిందన్నారు. ఈ పనులు చేపట్టేందుకు శనివారం ఈ ప్రొక్యూర్ మెంట్ టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించడం అభినందనీయమన్నారు. ఈ చౌరస్తాల విస్తరణతో ట్రాఫిక్ ఇబ్బందులు తీరుతాయని తెలిపారు.

మల్లికార్జునుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న శ్రీగంగా భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు హాజరయ్యారు. వారికి ఆలయ ఫౌండర్, చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి, వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం హెూమం, పూర్ణాహుతిలో పాల్గొన్నారు. స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటంతో ఆశీర్వచనం అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీగంగా భ్రమరాంభికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, కీసర ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ నియోజకవర్గంలో నీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. ప్రతి డివిజన్‌కు కోటి రూపాయలు మంజూరు చేసి అండర్ గ్రౌండ్ డ్రయినేజీ మరమ్మతులు, ఇతర పనులపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎండీ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, జల మండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చౌదరిగూడ తై బజార్ వేలం రూ.1.32 లక్షలు

- దక్కించుకున్న కేశపావుల వినోద్ కుమార్



నవతెలంగాణ-ఘట్‌కేసర్

చౌదరిగూడ గ్రామపంచాయతీ తై బజార్‌ను వేలం పాటను మంగళవారం పాడారు. తై బజార్ వేలాన్ని రూ.1లక్ష32 వేలకు కేశపావుల వినోద్ కుమార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో డీఎల్‌పీవో సాంభిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శశికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రయినేజీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి భరత్‌నగర్ కాలనీవాసులు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ కౌకూరు 133 డివిజన్ పరిధిలోని భరత్ నగర్‌లో సీసీ రోడ్లు, డ్రయినేజీ పైప్‌లైన్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని భరత్‌నగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీకి సీసీ రోడ్లు మంజూరు అయినా గిట్టని కొందరు రాజకీయ నాయకులు టెండర్లు రద్దు చేయిస్తున్నారని తెలిపారు. భరత్ నగర్ గవర్నమెంట్ స్కూల్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి బాటిల్స్ పగలకొటడంతో విద్యార్థులకు గాయాలు అవుతున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నారని, పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, సతీష్, సందీప్ రెడ్డి, మనోజ్, హనుమాన్ చారి, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా : మల్లారెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని, ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్‌లో ఇటీవల రాజకీయంగా ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా, మంగళవారం మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు మల్లారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో తాను చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌కు అమ్ముడుపోయిన కార్పొరేటర్లను వదిలే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు మాజీ ఎంపీటీసీ పరశురాం, జిట్ట శ్రీనివాస్ రెడ్డి, నరసింహ యాదవ్, ఆరూరి నరసింహ, పిన్నోజు సుధాకర్ చారి, బిర్రు యెల్ల స్వామి, పాము భాస్కర్, బిర్రు ప్రకాష్, యువజన నాయకులు భాను, శివ తదితరులున్నారు.

దివ్యాంగురాలికి ఉపాధి కల్పించిన శ్రీ శంకర ఫౌండేషన్


- ప్రతి నెలా 25 మందికి నిత్యావసరాలు పంపిణీ
- ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా జోషి



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓ నిరుపేద దివ్యాంగురాలికి శ్రీ శంకర ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు సుధా జోషి స్వయం ఉపాధి కల్పించారు. జవహర్ నగర్ వికలాంగుల కాలనీలో భాగ్య అనే దివ్యాంగురాలు ఐదేండ్ల నుంచి జీవనోపాధి లేక ఇబ్బంది పడుతోంది. విషయం తెలుసుకున్న శ్రీశంకర ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు సుధాజోషి రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగుశివకృష్ణ ఆధ్వర్యంలో దివ్యాంగురాలికి జీవనోపాధి కోసం పాన్ షాప్ ఏర్పాటు చేసి, కిరాణ సరుకులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంతోమంది దివ్యాంగులకు చేయూతనందిస్తున్నామని తెలిపారు. ప్రతినెలా 25 మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల నాయకులు మాట్లాడుతూ మంచి మనసుతో దివ్యాంగురాలికి ఉపాధి కల్పించినందుకు శ్రీశంకర ఫౌండేషన్‌కు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ కుమార్, మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోదా సంపత్ కుమార్, ఆరూరి ప్రశాంత్, గుర్రపు శ్రీధర్, రజిత, శృతి, మల్లిక, రుక్మిణి, వికలాంగుల కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

మేడ్చల్ ఏసీపీ, సీఐలను సన్మానించిన నారెడ్డి శశిధర్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ జోన్ ఏసీపీగా, మేడ్చల్ పోలీస్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శంకర్‌రెడ్డి, సత్యనారాయణలను మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి, ఎన్ఎస్ఆర్ జూనియర్ కళాశాల చైర్మెన్ నారెడ్డి శిధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కళాశాల సిబ్బంది కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, ఎలకరి రమేష్, పరాశరచారి, శాంసన్ కుమార్ అధ్యాపక బృందం సంజయ్, సతీష్ రెడ్డి, ఇందిరమ్మ ఉన్నారు.

వైద్య ఖర్చుకు రూ.10వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన నిరుపేద జర్నలిస్టు చిన్నప్పాక సంజయ్ కుమార్ కిడ్నీలు ఫెయిల్ అయ్యి డయాలసిస్ చేయించుకుంటున్నందున ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సన్‌రైస్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుందర్‌రావు, సభ్యులు శ్రీకాంత్, ఐలయ్య, వీరారెడ్డి, అనీల్ కుమార్ సింగ్, వరికుప్పల లింగస్వామి, స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు లంబ రాజు, తాల్క రాములు, జహిరోద్దీన్, బొడ్డు నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న బస్సు కండక్టర్

- రూ. లక్షా 80వేల విలువ గల బంగారు నగల బ్యాగు అందజేత



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఆర్టీసీ డిపో బస్సులో బ్యాగును మర్చిపోయిన ఓ ప్రయాణికురాలి బ్యాగును ఆమెకు బస్సు కండక్టర్ అందజేసి నిజాయితీ చాటుకున్నారు. మంగళవారం మేడ్చల్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఏపీ 29 జెడ్ 3246 సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు వస్తుండగా అందులోని ప్రయాణికురాలు జి.సంతోషి కుమారి తన బ్యాగును బస్సులో మర్చిపోయారు. కాగా అందులో ఉన్న ఒక లక్ష 80వేల విలువ కలిగిన మూడుతులాల నల్ల పూసల దండ, రూ.2వేల నగదును కండక్టర్ బి.సక్రి, డ్రైవర్ బి. మహేష్ డిపో మేనేజర్ ఏ.సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో ఆ బ్యాగును బాధిత మహిళలకు అందజేశారు.

శానిటేషన్ పనుల పరిశీలన

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ పనుల నిర్వహణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మల్లికార్జున్ నగర్ కమాన్ నుంచి అంబేద్కర్ నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న డ్రయినేజీ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ మాధవచారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



చేవెళ్లలో జరిగే భారీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి నియోజక వర్గం, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు, కూకట్‌పల్లి డివిజన్ నుంచి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున సభకు వెళ్ళడం జరిగింది. నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు హాజీ పాషా, పదిమంది బీఆర్ఎస్ మైనారిటీ మహిళలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఎండి జమీర్, ఎండి అబ్దుల్లా, వాహిద్ జనరల్ సెక్రెటరీ, నజీర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోలేనిదని వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రజలకు హామీ ఇచ్చారు. మంగళవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేను కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేయడంతో పాటు వివిధ కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనుల పై వినతి పత్రం అందజేశారు. దీంతో ఆయన ప్రతి ఒక్కరి సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో దాదాపు అన్ని కాలనీలలో పనులు పూర్తయ్యాయని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, నూతన పనులు చేపడతామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే, నిరంతరం అందుబాటులో ఉంటూ పరిష్కారం కోసం పని చేస్తానని భరోసా ఇచ్చారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2024-25 బడ్జెట్ రూ.111.50 కోట్లు

- మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశం హాల్‌లో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ రామకృష్ణారావు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం 2024-25, సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సర అంచనా బడ్జెట్, సంవత్సర సవరణ బడ్జెట్‌ను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో ముఖ్యంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2024-2025 బడ్జెట్ అంచనా 111.50 కోట్లు, దీనిలో భాగంగా పురపాలక సంఘం ఆదాయంను జీతాలు, పొరుగు సేవల ఉద్యోగుల జీతాలు, పారిశుద్ధ్య నిర్వహణ, కరెంట్ బిల్లులు, ఋణ వాయిదాల చెల్లింపులు, 10 శాతం నిధులను(పురపాలక సంఘం సొంత ఆదాయ వనరులు, పట్టణ ప్రగతి నిధులు, అలాగే 15వ (యునైటెడ్) నిధులు ఆర్థిక సంఘం నిధుల నుంచి) హరితహారం గ్రీన్ బడ్జెట్ పనులకు 10 కోట్ల,71లక్షల, 25 వేలు కేటాయించడం జరిగింది. 1/3 వ వంతు బడ్జెట్ కొత్తగా విలీనమైన ప్రాంతాలలో క్లిష్టమైన మౌలిక సదుపాయాల అవసరాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు బలహీన వర్గాల, మైనార్టీలు, మురికివాడల్లో నివసించే ప్రాంతాలకు, రూ.13 కోట్ల,29 లక్షల,58 వేలు కేటాయించారు.. బడ్జెట్ కేటాంపులు 2024-25 శాతాల వారీగా వివరములు వేతనం ఖర్చులు 14శాతం, పారిశుద్యం ఖర్చులు 9శాతం,సీసీ ఛార్జీలు 2శాతం, రుణం తిరిగి చెల్లింపులు 4శాతం, గ్రీన్ బడ్జెట్ 10శాతం, ఇతర నిర్వహణలకు 22శాతం,బడ్జెట్ 1/3వ వంతు బ్యాలెన్స్ 13శాతం,ప్రజా సౌకర్యాలు 5శాతం,వార్డుల వారీగా పనులు 21శాతం, మున్సిపల్ జనరల్ పండ్స్ నుంచి పలు అంశాలను ప్రస్తావించడం జరిగింది. దీనిలో భాగంగా రోడ్లు, డ్రయినేజీ, యూజీడీ, పార్కులు, మంజీర వాటర్ లైన్స్, సీసీ ప్యాచ్ వర్క్స్, డంప్ యార్డ్, అన్నపూర్ణ పథకం, వీధి దీపాలు, లేక్ డెవలప్మెంట్స్, పబ్లిక్ టాయిలెట్స్, కల్వర్టు, వంటి పలు అంశాలను తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఇంజనీరింగ్, పరిపాలన, పట్టణ ప్రణాళిక, హార్టికల్చర్, పారిశుద్యం, ఆరోగ్య, పారిశుద్ద్యం, వంటి విభాగాలకు సంబంధించి ప్రతిపాదనలు, అదే విధంగా కార్పొరేషన్ 33 డివిజన్ల పరిధిలో ఆయా డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పలు నిర్మాణాభివృద్ధి పనులకు నిధులు, కావాల్సిన మౌళిక సదుపాయాలు, పెండింగ్ దశలో ఉన్న పనులు, వాటి పూర్తి, స్వచ్ఛ నిజాంపేట్ దిశగా చర్యలు, గృహ సముదాయాలు, కాలనీలు, బస్తీల్లో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికి కృషి విషయాలు చర్చించారు. అదే విధంగా వీధి కుక్కల బెడద, ట్రాఫిక్ ఇబ్బందులు, దోమల ఫాగింగ్ తగు చర్యలు వంటి పలు కీలక ప్రధాన అంశాలపై గౌరవ ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలతో చర్చా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, హార్టికల్చర్, ఎలక్ట్రికల్, ఇతర ముఖ్య విభాగాల సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పార్క్‌ను సుందరవనంగా తీర్చిదిద్దుతాం

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ

పార్క్‌ను సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో గల పార్క్ పరిసరాలను జీహెచ్ఎంసీ, హార్టికల్చర్ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అడ్డగుట్ట కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో గల పార్కుని పరిశీలించడం జరిగిందన్నారు. పార్క్‌ను అత్యుత్తమ సౌకర్యాలతో, ప్రజలకు ఆహ్లాదం పంచేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా పార్క్‌కు వచ్చేలా వాతావరణం కల్పించాలని, పిల్లలు ఆడుకునేందుకు అనువుగా ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. వాకింగ్ చేసుకోవడానికి వచ్చే ప్రజలకు ,వృద్దులకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాకింగ్ ట్రాక్‌ను పార్క్ ను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. పార్క్ అభివృద్ధి పనుల వేగవంతంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని కోరారు. చెరువుల పూడికతీత నుంచి వచ్చే మట్టిని వినియోగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మీ కాలనీలో, బస్తీలలో గల ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, హార్టికల్చర్ దాసు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం



- కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి
- కాంగ్రెస్ గాజులరామారం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ప్రతిపాదించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఆమోదించారు. డివిజన్ అధ్యక్షులుగా మొహమ్మద్ లాయక్, ఉపాధ్యక్షులుగా రహీం ఖాన్, మోయిన్, మున్నా అంజద్, రెహానా బేగం కార్యనిర్వాహక అధ్యక్షులుగా షేక్ కలీం, జి.కిష్టా రెడ్డి, బి.అనిల్ రెడ్డి, ఎండి.అమీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా షేక్ అహ్మద్, సహాయ కార్యదర్శులు డి.శ్రీనివాస రావు, జి.శ్రీలత, సంయుక్త కార్యదర్శులుగా షేక్ అహ్మద్, కె.వెంకటేష్, సిహెచ్.వంశీ, అసిఫ్, అజర్, కార్యదర్శులుగా ఆసిఫ్ మౌలానా, జాఫర్, వహీద్, లక్ష్మికోశాధికారిగా విజయ్ రెడ్డి, కమిటీ సభ్యులుగా గురు ప్రసాద్, శ్యామ్, సంగ్రామ్, బేబీ, భరత్, మహమ్మద్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలని ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాలలోని కాలనీ ప్రజలు, దోమల బెడద ఎక్కువగా ఉందని సమస్యను స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకుని రాగా, కార్పొరేటర్ తక్షణమే స్పందించి జీహెచ్ఎంసీ ఎంటమాలజి సిబ్బందితో చెరువులోని గుర్రపుడెక్కను తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతినగర్ పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న డ్రయినేజీ నీరు ఎల్లమ్మ చెరువులో కలిసి కలుషితం అవ్వడం వల్ల దోమల బెడద, దుర్వాసన రావడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ సహకారంతో, సుమారు రెండున్నర కోట్ల నిధులతో పైప్ లైన్ నిర్మాణం చేపట్టి పైనుంచి వస్తున్న డ్రయినేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. పైపులు వచ్చి ఉన్నాయి కాబట్టి, నిర్మాణ పనులు తొందరలో మొదలుపెడతామని పేరొన్నారు. పైప్ లైన్ నిర్మాణం పూర్తయిందంటే ఎల్లమ్మ చెరువులో ఒక్క చుక్క డ్రయినేజీ నీరు కూడా కలవదు. కాబట్టి చెరువు నీరు శుభ్రంగా ఉండి గుర్రపుడెక్క పెరగడం, దుర్వాసన రావడం, దోమల బెడద వంటి సమస్యలు తొలగిపోతా యని అన్నారు. అలాగే మన ఇంటితో పాటు చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలు కూడా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవలని కాలనీ ప్రజలకు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే దోమల బెడద ఉండదని తెలిపారు. ఆలాగే తడిచెత్తా, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, చెరువులలో గాని, వేయవొద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, రాజిరెడ్డి, పాండు, వాసుదేవరావు, ఎంటామాలజీ సూపర్ వైజర్ నరసిం హులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌ను శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యవజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిటకోరు కృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులుగా ఇటీవలే ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన బల్మూర్ వెంకట్ నర్సింగ్ రావును వారి నివాసంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె. క్రాంతి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగేష్, వి. నర్సింగరావు, ఎండీ రావూఫ్ తదితరుల శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ అదనపు పాఠశాల భవనం



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రారంభానికి సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల అదనపు భవన నిర్మాణాన్ని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల వీరేందర్ రెడ్డి... డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పైఅంతస్తు భవనం ప్రారంభం సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఆదనపు పాఠశాల భవనాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ.మహమ్మద్ రషీద్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతమ్మ, స్థానిక నాయకులు శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గ్రూప్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని అర్హత గల నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు తెలంగాణ తెలంగాణ ఎస్సీ స్టేట్ స్టడీ సర్కిల్ (టీఎస్ఎస్సీఎస్సీ) రంగారెడ్డిలో ఐదు నెలల పాటు రాష్ట్ర ఉద్యోగ, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, ఎస్ఎస్‌సీ అర్హత పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణా శిబిరంలో చేరడానికి ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఞఞఞ.ఱరర్బుఎం-ఎఱతీఎశ్రీవ.ఎశీ.ఱఅ వెబ్ సైట్ ద్వారా మార్చి 6వ తేదీ లోపు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మార్చి 10వ తేదీన జరిగే ప్రవేశ పరీక్షలో మార్కుల ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. 11 జిల్లా బ్రాంచీల్లో ఎక్కడైనా రెగ్యులర్‌గా ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు తీసుకున్న వారు, రాష్ట్ర స్టడీ సర్కిల్ హైదరాబాద్ వద్ద సివిల్ సర్వీస్ కోసం కోచింగ్ తీసుకున్న వారు అర్హులు కాదని తెలిపారు. మరింత సమాచారం కోసం 9618266091 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.శ్రీనివాసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.శ్రీనివాసులు తెలిపారు. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా శామీర్‌పేట మండల కేంద్రంలో 2కె రన్, ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెడ్పీటీసీ అనిత, ఎంపీడీఓ మమత, ఎంఈఓ వసంత లక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ శామీర్‌పేట పిల్లలతో నిర్వహించిన అవగాహనా కార్యక్రంలో హెడ్ మాస్టర్ వేణు మాట్లాడుతూ ఆర్థిక క్రమ శిక్షణ, పొదుపు, డిజిటల్ లావా దేవీలు చేసే సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిన్, పాస్‌వర్డ్, ఓటీపీ, సీవీవీ నెంబర్, బ్యాంక్ ఖాతా వివరాలను ఇతరులకు చెప్పొదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్‌డీఎం, ఎంపీటీసీ, స్థానిక బ్యాంకులు కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, జెడ్పీ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

దుండిగల్ మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ సమావేశం మంగళవారం దుండిగల్ ఛైర్ పర్సన్ సుంకరి కృష్ణవేణి క్రిష్ణ అధ్యక్షతన నిర్వహించారు. మొదట ఛైర్ పర్సన్ సంవత్సరానికి గాను నిధుల ప్రతిపాదనను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ ఆదాయం-రూ.5445.18 లక్షలు అందులో ఇప్పటివరకు వ్యయం-రూ.5222.85 లక్షలు కాగా, మిగులు - రూ.222.33. లక్షల, గాను సమావేశంలో తెలపడం జరిగింది. ఈ బడ్జెట్ సమావేశలో పలు అభివృద్ధి పనులపై చర్చించి కౌన్సిలర్‌లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ తుడుము పద్మారావు, కమిషనర్ కే.సత్యనారాయణ రావు, తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్, కౌన్సిలర్ సుంకరి క్రిష్ణ, అన్ని వార్డ్ కౌన్సిలర్స్, మేనేజర్ టి.నర్సింహులు, రెవిన్యూ ఆఫీసర్ ఎస్.సునంద్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, అకౌంటెంట్ అబ్దుల్ మునీమ్ హైహ్మద్, పీహెచ్‌సి అధికారి డాక్టర్ నిర్మల, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు గిరినగర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (సూరారం)ఆధ్వర్యంలో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్, గిరినగర్ ప్రాంతంలో పల్లె దవాఖాన ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పల్లె దవఖాన వైద్యురాలు సత్యజ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ పరీక్షలతో పాటు వివిధ విభాగాల వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరానికి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రయివేటు పాఠశాలల సంఘం ఎన్నిక



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మండల ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ఎన్నికలు సెయింట్ మోసెస్ హైస్కూల్, కుత్బుల్లాపూర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా చింతల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా వీర్ల రవికుమార్, కోశాధికారిగా చిన్నంగారి గోవర్ధన్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించే క్రమంలో అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతానన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి పాటు పడతానని, మండల సంఘాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయిలో నిలబెడతానని తెలియజేశారు. కోశాధికారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పెద్దల సలహాలను తీసుకొని సంఘానికి వన్నె తెచ్చే విధంగా నిస్వార్థంగా పనిచేస్తానన్నారు. సంఘ పూర్వ అధ్యక్షులు రావుల వరప్రసాద్ కొత్త అధ్యక్ష కార్యదర్శి, కోశాధికారులకు అభినందనలు తెలుపుతూ.. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి, సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచన చేశారు.

సందడిగా ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చింతల్ రాయల్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే మంగళవారం వైఎంఎస్ ఫంక్ష ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన క్యాట్ వాక్, ఫ్యాషన్ షో, తదితర కార్యక్రమాలు ఆకటుకున్నాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అలాగే, శనివారం విడుదలైన డిగ్రీ సెమిస్టర్‌లో 9.76/10 జీపీఏ సాధించిన విద్యార్థి, షాభా తరణంను, ప్రియాంక, అష్షా 9.6 సాధించిన విద్యార్థులను సన్మానించారు. యాజమాన్యం ఆ విద్యార్థులకు ఎటువంటి ట్యూషన్ ఫీజు లేకుండా ఉచిత విద్యను అందిస్తామని కళాశాల యాజమాన్యం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మేనకా పాటిల్, డైరెక్టర్లు, సి.హెచ్ గోవిందరెడ్డి, ఎన్.వెంకట్ రెడ్డి, జి.రమేష్ బాబు, కె రామకృష్ణ, నల్ల జై శంకర్ గౌడ్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ దంపతులకు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాల యంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి, మలిదశ ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డిని ఓయూ, మాణికేశ్వరి నగర్ కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడారు.

కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

పేద, మధ్య తరగతి ప్రజలకు చేయూతను అందించాలనే సదుద్దేశంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ కార్యక్ర మాలను ప్రారంభించారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణగౌడ్, ఆకులరూప పాల్గొన్నారు.

తెలుగు భాషను పరిరక్షించాలి

- ఓయూలో తెలుగు విభాగం పూర్వ విద్యార్థుల సమావేశం



నవతెలంగాణ-ఓయూ

తెలుగు భాషను పరిరక్షించాలని తెలుగు సాహిత్య కారులు కోరారు. మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ విద్యార్థుల సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ అధ్యక్షులు డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణకు పౌర సమాజం, ప్రభుత్వం ముందుకు రావాలని, తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో ఇరవై శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. తెలుగును ఉపాధి అవకాశాలు కల్పించే భాషగా తీర్చిదిద్దాలన్నారు.దీని కోసం సమాజమంతా భాషోద్యమం చేయాలని, రాజకీయ పార్టీ లు భాషాభివృద్ధి కోసం కావాల్సిన ప్రణాళికను తమ మేనిఫెస్టోలో పెట్టేలా ప్రజలు ఒత్తిడి చేయాలని సూచించారు. తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలుగును ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్చితేనే ఉద్యోగం అవకాశాలు ఉత్పన్నమవు తాయని, అధికార భాషగా తెలుగు అమలు వివిధ రంగాలల్లో ఎలాఉందో ఈ పూర్వ విద్యార్థుల సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. తెలుగు విశ్వ విద్యాల యం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్వీ సత్య నారా యణ, సీనియర్ సాహితీవేత్త డా.అమ్మంగి వేణుగోపాల్, తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, తెలంగాణ చరిత్రకారులు డా.సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడారు. తెలుగుభాష, సాహిత్యం, పరిశోధన, సాంస్కృతిక వికాసానికి తోడ్పడు తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యఅండమ్మ ఆచార్య సూర్యధనంజ య్, ఆచార్య కె. లావణ్య, డా. వెల్దండి శ్రీధర్, డిసిపి గిరిధర్, డా.ఏనుగునరంహారెడ్డి, డా. కాంచనపల్లి, డా. రాకేష్ భవాని, ఆచార్య వి.త్రివేణి, కందుకూరి శ్రీరాములు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

డిస్పెన్సరీని తనిఖీ చేసిన కార్పొరేటర్ దీపిక



నవతెలంగాణ-కంటోన్మెంట్

మారేడపల్లిలోని ప్రభుత్వ డిస్పెన్సరీని మంగళవారం కార్పొరేటర్ దీపిక ఆకస్మిక తనిఖీ చేసి ఆస్పత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న సిబ్బందితో మా ట్లాడుతూ ప్రతి రోజు ఆసుపత్రికి ఎంతమంది పేషంట్లు వస్తున్నారని, ఎలాంటి వైద్య చికిత్సలు వారికి అందజేస్తున్నారని అని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.



పలు ప్రాంతాల్లో తాగునీటి అంతరాయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహా నగరానికి తాగు నీరు సరఫరా చేసే మంజీరా వాటర్ సప్లై ఫేజ్-1, 2 పంప్ హౌజుల్లో స్లూయిస్ వాల్వ్ రిపేర్లు, కలబ్‌గూర్,రాజంపేట్, పటాన్ చెరు సబ్ స్టేషన్లలో ఎలక్ట్రికల్ పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు.ఈపనులు 29న గురువారం ఉదయం 11గంటల నుంచి సా యంత్రం 5 గంటల వరకు కొన సాగు తా యి. ఈ 6 గంటలు కొన్ని ప్రాంతాల్లోలో ప్రెజర్ నీటి సరఫరా, మరికొన్ని ప్రాంతాల్లో పూర్తిగా నీటిసరఫరాలో అంతరాయం కలగనుంది.

అంతరాయం కలిగే ప్రాంతాలు

- ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్‌పేట్, ఆఫ్ టేక్ పాయింట్స్, బల్క్ కనెక్షన్స్, కేపీహెచ్ బీ కాలనీ, కూకట్ పల్లి, భాగ్యనగర్ కాలనీ, వసంత నగర్‌తోపాటు ఆర్.సి పురం. అశోక్ నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, దీప్తి శ్రీ నగర్, మదీనాగూడ, మియాపూర్, బీరంగూడ, అమీన్ పుర్, బొల్లారం ప్రాంతాలల్లో వినియో గదారులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని వాటర్‌బోర్డు అధికారులు కోరారు.

సీఎంఏ ఇంటర్ ఫలితాలలో మాస్టర్ మైండ్స్ ప్రభంజనం..

నవతెలంగాణ-బంజారాహిల్స్

ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెన్స్ ఆఫ్ ఇండియా వారు ప్రకటించిన (సీఎంఏ), ఇంటర్ ఫలితాలలో మాస్టర్ మైండ్స్ ప్రభంజనం సృష్టించింది. ఈ ఫలితాలలో మాస్టర్ మైండ్స్ హైదరాబాద్ బ్రాంచ్ విద్యార్థులు ఆలిండియా ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు అమీర్‌పేట్ బ్రాంచ్ జోనల్ అడ్మిన్ ఇన్‌చార్జి ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ర్యాంకులుసాధించిన బి.ప్రీతం(5) బి.లక్ష్మి ప్రసన్న (8) సి.హెచ్ ప్రదీప్ (45) ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తమ విజయానికి మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థ అకాడమిక్ ప్రణాళిక,అత్యున్నత విద్యాబోధన తో పాటు తమ తల్లిదండ్రుల ప్రోత్సాహం కారణమని వారు తెలిపారు.



న్యాక్ గుర్తింపు కోసం ఓయూలో రెండు రోజుల జాతీయ సదస్సు



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు పై రెండు రోజుల జాతీయ సదస్సును మంగళవారం ఓయూ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు నిపుణులు హాజరై తమ ఆలోచనలను పంచుకుంటున్నారు. సమావేశానికి ముఖ్యవక్తగా న్యాక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ డైరెక్టర్, ప్రొ. వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ. విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో నాణ్యతా హామీ యంత్రాంగాల ప్రాముఖ్యతను వివ రించారు. న్యాక్ గుర్తింపులో వస్తున్న మార్పులు, అందుకు అను గుణంగా మెరుగు కావాల్సిన విభాగాలపట్ల దృష్టిసారిం చాలని సూచించారు. అధ్యాపకుల నిరంతర అధ్యయనం, సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా మెరుగవ్వటం, నూతన విద్యాబోధన పద్ధతులను అలవరచుకోవటం సహా ఆధునిక సాంకేతికతను అనుకూలంగా మలచుకో వటం లాంటి అంశాలపై ఆయన వివరించారు. ఓయూ వీసీ ప్రొ. రవిందర్ స్వాగతోపన్యాసం చేస్తూ బోధనలో నాణ్యత ప్రాముఖ్యతను వివరించారు. న్యాక్ అసెస్‌మెంట్‌కు సిద్ధం కావాల్సిన అవసరాన్ని వివరించారు. వివిధ అంశాలను పరిశోధించడం ఈ సెమినార్ లక్ష్యమని ఓయూ ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ సెల్ ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొ.బి. శిరీష వివరించారు. రెండు రోజుల సెమినార్ లక్ష్యాలను ఆమె వివరించారు. ఓఎస్డీ ప్రొ.బి.రెడ్యా నాయక్, యజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.జి.మల్లేశం, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. విజయ భాస్కర్ రెడ్డి, స్టాటిస్టికల్ సెల్ నుండి ప్రొఫెసర్ జె.ఉపేందర్, ప్రిన్సిపాల్స్, డీన్స్, డైరెక్టర్లు, దాదాపు రెండు వందల మంది అధ్యాపకులు క్యాంపస్,అనుబంధ కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి రావాలి

- కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ స్వామి



నవతెలంగాణ-ఓయూ

యువత రాజకీయా ల్లోకి రావాలని, దేశ భవి ష్యత్ యువత చేతుల్లోనే ఉందని సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరువున పోటీచేయడానికి ఆసక్తి చూపిస్త సీఎ వేణుగోపాల్ స్వామి అన్నారు. దేశ జనాభాలో యువకుల శాతమే అధికంగా ఉందని తెలిపారు. ఏ దేశానికైనా శక్తివంతమైన యువత పెట్టనికోటని, ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశం భారతదేశమని, యువత బాగుంటే దేశం బాగుంటుందన్నారు. యువత ప్రగతిపథంలో దూ సుకెళ్తే, దేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలబడుతుందని, యువతతోనే రాజకీయాల్లో మార్పు సాధ్యమని వేణుగోపాల్ స్వామి పేర్కొన్నారు. పాలన, రాజకీయపరమైన నిర్ణయాల్లో యువత పాత్ర తప్పక ఉండాలని, ప్రభుత్వం ఏం చేస్తుందో యువత పట్టించుకోవడం మొదలు పెట్టాలన్నారు. రాజకీయ వ్యవస్థలో మార్పు తెచ్చే సత్తా యువతకు ఉందని, వర్తమానంలో పాలనపరమైన, రాజకీయపరమైన నిర్ణయాల్లో యువత పాత్ర తప్పక ఉండాలని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం బలంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు.

మౌలిక వసతులు కల్పిన,ఉపాధి కల్పనకు కృషి

- టెక్నాలజీని కళాశాల ఆలూమిని అధ్యక్షుడు ఎం.రాజమహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఆలూమిని అసోసియేషన్ (ఓయూసీటీఏఏ), నూతన అధ్యక్షుడుగా యం.రాజమహేందర్‌రెడ్డి నూతనంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థుల సహకారాన్ని తీసుకొని ఇప్పటి వరకు 4 ప్రయోగశాలాలు, క్లాస్ రూమ్స్, మరమ్మతులు చేపట్టి, 50 లక్షలతో క్యాన్స్ ల్యాబ్ ,పరీక్షల విభాగం, పాలిమర్ ల్యాబ్స్ మరమ్మతులు చేపట్టినట్లు రాజమహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల ఉపాధి కల్పన కోసం, వారి నాలెడ్జ్ పెంపొందించటానికి ప్రతి నెల నిపు ణులతో రెండు మెటివేషన్ లెచ్చర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మార్చి 7 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ శ్రీ వెంకటేశ్వ రాస్వామిఆలయంలో 4వ వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి7నుంచి 17 వరకు బ్రహ్మాం డనాయకుని బ్రహ్మోత్సవాలు టీటీడీ నిర్వహిస్తుందని ఆలయ ఉప కార్యనిర్వహణ అధికారి ఏం, రమేష్ బాబు వెల్లడించారు. ఆలయంలో మంగళ వారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో టీటీడీ స్థానిక సలహా మండలి ఉపాధ్యక్షులు రాజాశేఖర్‌రెడ్డి, ఏం.ఏం. రాఘవేందర్, ఎల్ఏసీ సభ్యుల తోకలసి శ్రీ వెంకటేశ్వరా స్వామి 4 వ వార్షిక బ్రహ్మో త్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏం.రమేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి సంక్షే మాన్ని కాంక్షించడంతో పాటు శ్రీ వేంక టేశ్వర స్వామివారి దివ్యమైన ఆశీస్సులను భక్తులందరికీ అందించేందుకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను తిరుమల తిరుపతి మాదిరిగానే హైదరాబాద్‌లో టిటిడి నిర్వహి స్తోందని తెలిపారు. రాజాశేఖర్ రెడ్డి, ఏం.ఏం. రాఘవేం దర్‌లు మాట్లాడుతూ మార్చి 7వ తేదీ నుండి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయని, 17వ తేదీన పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగిస్తాయని వెల్లడించారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ శ్రీవెంకటేశ్వ రా స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా జరిగే బ్రహ్మోత్స వాలలో వెంకన్నస్వామి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఇచ్చిన గ్యారెంటీలు చిత్తశుద్ధితో అమలు హర్షణీయం : డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాల ప్రారంభం, ప్రజలకు ఆరు గ్యారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో మాట తప్పొద్దని కాంగ్రెస్ ప్రభు త్వం మళ్ళీ నిరూపించిందని, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులోకి మరో రెండు గ్యారెంటీలు అమల్లోకి తెచ్చిన తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికీ రెండు గ్యారెంటీలు ప్రజలకు అందు బాటులో ఉంటూ నేడు మరో రెండు గ్యారెంటీలు సామాన్య ప్రజలకు అందుబా టులోకి తెచ్చిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోతే శోభన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు తావులేదు



- బహుజన టీచర్స్ ఫెడరేషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కొందరికి బిటీఫోతో ఆ ఉపాధ్యాయులకు సంబంధం లేదని బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు దేవ శంకరోతో కలిసి ఆయన మాట్లాడారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన నౌసు యాదగిరిని ఫెడరేషన్ నుండి బహిష్కరిస్తున్నట్లు 27న జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొని ఈ బహిష్కరణ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. బహుజన టీచర్స్ ఫెడరేషన్ లక్ష్యాలకు అనుగుణంగా తదుపరి నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సంఘం పేరును వాడుకుంటూ రియల్ ఎస్టేట్ దందాలకు యాదగిరి పాల్పడినట్లు తమ దృష్టికి రావడంతో ఆయనపై చర్యలు తీసుకుంటున్నట్లు, ఆయనకు సహకరించిన మేడ్చల్ జిల్లా టీమ్‌ను మొత్తాన్ని రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం ఇటీవల ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ ద్వారా 317 బాధితులకు న్యాయం చేసి బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఉపాధ్యాయుల బదిలీలను వేసవి సెలవుల్లో పూర్తి చేసి పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే నాటికి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గౌరవ అధ్యక్షుడు చిలుక దేవ శంకర్, బి. రమేష్, తమ్మిడి సుధీర్, బొల్లారం రాజయ్య, రాజలింగం పాల్గొన్నారు.

పాదయాత్రతో చట్టసభల్లో బీసీ వాటా తేల్చాలి



- సామాజిక, ప్రజా సంఘాల పిలుపు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉద్యమాల కేంద్రం, త్యాగాలకు పుట్టినిల్లు తెలంగాణ నుండి ప్రారంభమయ్యే బీసీమహా పాదయాత్రను విజయవంతం చేసి చట్టసభల్లో బీసీ వాటా సాధించాలని ఆల్‌ఇండియా ఓబీసీ నాయకులు, వివిధ సామాజిక సంఘాల ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాసంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హిం చారు. ఈ సమావేశానికి పలువురు నాయకులు పాల్గొని పాదయాత్ర గోడ పత్రికలను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ సమాజహితం కోసం ఎంతో శ్రమ చేస్తున్న బి.సి కులాలకు చరిత్రలో ఈ దేశాన్ని ఏలిన చరిత్ర ఉందని, ప్రజల హక్కుల కోసం, అధికారం కోసం పోరాడిన వీరుల చరిత్ర ఉందని ఆ వీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ వాటా సాధించడానికి ప్రతిఒక్క బీసీ ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మెన్ సాయిని నరేందర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, బి.సి చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రమణ, జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ పటేల్, పటేల్ వనజ, తెలంగాణ బి.సి జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్, తెలంగాణ పెరిక సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, డాక్టర్ కంటే సాయన్న, బి.సి సేన నాయకులు వాసు కె యాదవ్ తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు. సకల సామాజిక రంగాల్లో మనమెంతమందిమో మనకంత వాటా దక్కాలంటే చట్టసభల్లో బీసీ వాటాతోనే సాధ్యమవుతుందని, చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం మహా పాదయాత్ర విజ యవంతం చేయడానికి ఏర్పాటు చేసిన సామాజిక పాదయాత్ర కోసం మార్చి 1న మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మం డలం మిరిగోన్ పల్లి మహా వీరుడు పండుగ సాయన్న గ్రామం నుండి మొదలై బి.సి వీరులు కొండా లక్ష్మన్ బాపూజీ, బెల్లి లలి తక్క, శ్రీకాంతచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మల గ్రామాల నుండి బి.సి మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గ్రామం ఖిలాశాపూర్ వరకు మార్చి 20 న చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆల్ ఇండియా ఒబిసి నాయకులు చాపర్తి కుమార్, సింగారపు అరుణ, బుల్లెట్ వెంకన్న, ఏడుకొండలు, చంద్రకళ, రోజా నేత, పర్వత సతీష్ కుమార్, దుబ్బకోటి ఆంజనేయులు, బత్తుల రాంనర్సయ్య, పంతుల మల్లయ్య, ఆది సంజీవ, సద్గుణ, లీలావతి, గిరగాని బిక్షపతి, ఎర్ర శ్రీహరి, పాపాని నాగరాజు, దేశం మహేష్, సుజ్జి, కల్యాణి, అబ్దుల్ రషీద్, నగిరి ప్రవీణ్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

బోయిన్‌చెరువు పరిశీలించిన బండి రమేష్



- ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వం చర్యలు చేపడుతుంది
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

పాత బోయినపల్లి పరి ధిలోని బోయిన చెరువుల పునరుద్ధరణకు, పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, చెరువుల అక్ర మాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ఉన్నా రు. మంగళవారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని హస్మాత్‌పేట్ బోయి న్‌చెరువు పరిసరాలను ఆకస్మికంగా నియోజకవర్గ నాయ కులతో సంద ర్శించారు. చెరువు చుట్టు బఫర్ జోన్(ఎఫ్.టి.ఎల్) పరిధిలోని భూములను సుందరీకరణ పేరుతో బీఆర్ఎస్ నాయకులు అమ్ముకొని కోట్లాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు. బోయిన్ చెరువు వాస్తవిక విస్తరణ ఎంత ఉందో, లేదో సర్వే ద్వారా తనకు నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. చెరువు చుట్టూ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే కనీసం రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొనేందుకు కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏది ఏమైనా బోయిన్‌చెరువు అక్రమార్కులను కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టదని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, టీసీసీ సెక్రటరీ యాదగిరి, డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ యాదవ్, మహేష్ యాదవ్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ,కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, శేరి సతీష్ రెడ్డి, మధు గౌడ్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

పార్టీ వెన్నంటి ఉన్న వారికి సముచిత స్థానం కల్పించాలి

- కాంగ్రెస్ అధిష్టానానికి డాకా రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారాహిల్స్

కష్టకాలంలో పార్టీ వెన్నంటి ఉన్న నేతలను గుర్తించి అవకాశం కల్పించాలని డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో అధికార దాహంతో గద్దెనెక్కిన నేతలు అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురి చేసినా పార్టీ సిద్ధాంతాల కోసం పోరాటం చేసిన వారికి అవకాశం ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. గత 40 ఏండ్లుగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్న తాను ఇటీవల మల్కాజ్‌గిరి ఎంపీ స్థానాన్ని తనకు కేటాయించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేసినట్లు, అందుకోసం దరఖాస్తు కూడా చేసుకున్నట్లు ఆయన తెలిపారు. తనతో పాటు క్రమశిక్షణ గల సైనికులుగా పార్టీ కోసమే పని చేసిన వారికి టికెట్లు కేటాయించి ప్రజల కోసం పనిచేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

- కార్పొరేటర్ విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇచ్చిన హామీలను తూ.చా.తప్పకుండా నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి లక్ష్యమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.500 రూపాయలకే సిలిండరు, ఉచితంగా 200 యూనిట్లలోపు కరెంటు బిల్లు మంగళవారం అమలుపరచిన సందర్భంగా



ఫిలింనగర్‌లో, గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా రథయాత్ర



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి న్యూ సిటీ కాలనీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం 22వ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయ చైర్మెన్ జంపన్న ప్రతాప్ అధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి రథ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, భక్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రథయాత్ర బాపూ జీనగర్, వనిత కాలనీ , పవన్ విహార కాలనీ , ఎయిర్ లైన్స్ కాలనీ, న్యూసిటీ కవులనిలా మీదుగా కన్నుల పం డుగగా నిర్వహించారు.రథయాత్రలో మహిళా కళాకా రులూ చేసిన కోలాటం నృత్యాలు బోయినపల్లి వాసులను విశేషంగా ఆకర్షించారు. భక్తులు తమ ఇండ్ల ముందు దారి పొడవునా రంగు రంగుల ముగ్గులు వేసి స్వాగతం పలి కారు. కార్యక్రమమంలో బోర్డు మాజీ సభ్యురాలు జంపన్న విద్యావతి, లావణ్య , రాధికా, ఆలయ ప్రధాన అర్చ కుడు పవన్ స్వామి, అర్చకులు దీపక్ స్వామి శ్రీధర్ స్వాములు ఆలయ ప్రెసిడెంట్ నారాయణ, సెక్రెటరీ లక్ష్మణ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ కార్యకర్తకు ఎమ్మెల్యే నివాళి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోదాస్ కిరణ్‌ను మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. కిరణ్ తండ్రి యాదగిరి సోమవారం రాత్రి స్వర్గస్థులైయ్యారు. అనంతరం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎస్ ఆర్ నగర్‌లో వారి నివాసానికి వెళ్లి యాదగిరి పార్థీవ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచి, కిరణ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలి పారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | ఫిబ్రవరి 28, 2024 | www.navatelangana.com

ప్రతీ విద్యార్థి చిరుప్రాయం నుంచే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

- అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారు.
- బి.ఎస్.రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి







నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతీ విద్యార్థి చిరు ప్రాయం నుంచే లక్ష్యాన్ని ఎంచుకోవాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని బి.ఎస్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి బి.ఎస్.రెడ్డి నగర్ పరిధిలోని చైతన్య నగర్‌లో గల బొబ్బిలి దామోదర్ రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన వికాస్ ఐఐటి ఓలంపియాడ్ స్కూల్ పదో వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నీరు కార్చకుండా పట్టుదలతో, మంచి క్రమశిక్షణతో మెలుగుతూ చదువుతూ, క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాల్లో రాణిస్తూ అటు మీరు చదువుతున్న పాఠశాలకు, చదువు నేర్పిన గురువులకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం, ఆహ్లాదకరంగా, కోలహాలంగా, ఉల్లాసంగా సాగిందని ఇంత చక్కటి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోష కరంగా ఉందని పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, డైరెక్టర్లు శ్రీధర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి , జయంత్ రావు , బీజేపీ ఉపాధ్యాయ మోర్చా కన్వీనర్ భూపాల్ రెడ్డి ,చైతన్య నగర్ కాలనీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగదీశ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ ఫైల్స్‌ను క్లియర్ చేయాలి

- ప్రతీ 2 వారాలకు ఒకసారి పెండింగ్ ఫైల్స్ పై సమీక్ష
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజల, ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఫైల్స్ ను యుద్ధ ప్రాతిపదికన క్లియర్ చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్‌ల రికార్డు అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరిండెంట్‌లతో సెక్షన్‌ల వారీగా పెండింగ్ ఫైల్స్ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల, ప్రజా ప్రతినిధుల సమస్యలకు సంబంధించిన, ఇతర ఏ ఒక్క ఫైల్స్ పెండింగ్ లేకుండా యుద్ధప్రాతిపదికన పరిష్కారం చేయాలని ఆదేశించారు. అన్ని సెక్షన్‌ల సిబ్బంది ఫైల్స్ ను సరిగ్గా నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫైల్స్ ను ప్రతీ 2 వారలకు ఒక సారి సమీక్షించుకోని ఫైల్స్ పెండింగ్‌లో లేకుండా చూడాలని అన్నారు. ప్రతీ రెండు వారాలకు ఒకసారి మంగళవారం రోజున పెండింగ్ ఫైల్స్‌పై సమీక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సిబ్బంది తమ పనితనంను మెరుగుపరచుకొని పెండింగ్ ఫైల్‌లు చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకట చారి, ఏఓ సదానందం, సెక్షన్ సూపరింటెండెంట్స్, ఆర్ఏ,జూనియర్, సీనియర్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

పూసపల్లి కుట్ర కేసును తక్షణమే ఎత్తివేయాలి

- మానవ హక్కుల వేదిక కోఆర్డినేటర్ జీవన్ కుమార్
- న్యూడెమోక్రసీ రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రజా ఉద్యమ నాయకులపై రాజద్రోహం కేసులు, ఉద్దేశ్యపూర్వకంగా కుట్ర కేసులు పెట్టడాన్ని తక్షణమే ఎత్తివే యాలని మానవ హక్కుల వేదిక కోఆర్డినేటర్ జీవన్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం, మంత్రి మండలి, పరిపాలనా యాంత్రాంగం ఉండగా, ఇంకా కమ్యూనిస్టు పార్టీలు, హక్కుల సంఘాలు ఎందుకు అనే భావనలో ప్రభు త్వం ఉన్నట్టు ఆయన ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లాలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకత్వంపై అక్రమంగా మోపిన పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలను పాలించడానికి ఎన్నికైన ప్రభుత్వాలు పోలీసులు లేకుంటే పాలించలేమనే భావనకు లోనవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల పరిపాలనపై సమీక్ష జరగాలని డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లా రెడ్డి మాట్లాడుతూ. దేశంలో ఆత్మరక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. నిజంగా నేరస్థులను పట్టుకోవాల్సి వస్తే.. అసెంబ్లీలో ఉన్నవాళ్లంతా జైల్‌లో, జైల్‌లో ఉన్న ప్రజా నాయకులు అసెంబ్లీలో ఉండాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వాలు పోలీసుల ద్వారా పెట్టించే ఉద్దేశపూర్వకంగా కుట్ర, రాజద్రోహం కేసులు ఇప్పటి వరకూ రుజువైన దాఖలాలు లేవ న్నారు. ప్రతీ ప్రభుత్వం ఎన్నిక కాకముందు ప్రజాస్వామ్యాన్ని కాపాడతాం అని వాగ్దానాలు చేసి, ఆ తర్వాత అధికారంలోకి వచ్చాకా.. వినతి పత్రం ఇవ్వడానికి కూడా రానివ్వడం లేదని ప్రభుత్వాల తీరును తీవ్రంగా విమర్శించారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. గోవర్ధన్ మాట్లాడుతూ. పోలీసు రిమాండ్ రిపోర్టులో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులను నిషేధిత నక్సలైట్ పార్టీకి చెందిన వారిగా పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాలుగు దశాబ్దాలుగా పైగా ప్రజలలో, ప్రజా సంఘాలలో బహిరంగంగా పనిచేస్తున్న సాధినేని, గోవర్ధన్, గౌని ఐలయ్య, జె. సీతారామయ్యలపై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కుట్ర కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. తక్షణమే పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని, 10 రోజులకు పైగా కస్టడీలోకి తీసుకున్న నాయిని కొమరయ్యను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ గ్రామాలలో గాలింపు చర్యలు తక్షణమే నిలిపివేయాలన్నారు.ఈ సమావేశంలో రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, వీక్షణం వేణుగోపాల్, పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రొ. లక్ష్మణ్, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు కె. రమ, అమరుల బంధుమిత్రుల కమిటీ నాయకురాలు పద్మకుమారి, ఎస్ యుసిఐ కార్యదర్శి మురహరి, ఎంసీపీఐ(యు) కార్యదర్శి గాదగోని రవి తెలంగాణ లోక్‌సత్తా అధ్యక్షులు మన్నారం నాగరాజు, ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు ఎ. నర్సింహారెడ్డి, పివోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరళ, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



తక్షణమే వేతన సవరణ చేయాలి

- అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి
- కలెక్టరేట్ ముందు ధర్నాలో బీఎంఎస్ నేతల డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పన్నెండేండ్లుగా పెండింగ్ లో ఉన్న వేతన సవరణ ప్రక్రియను వెంటనే చేపట్టాలని, దానికి సంబంధించిన జీవోలను సవరించాలని బీఎంఎస్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి తూర్పు రాంరెడ్డి, తెలంగాణ సంఘటన కార్యదర్శి జె.రామ్మోహన్ బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కే.రాము బీఎంఎస్ ఆలిండియా సెక్రటరీ టి.కృష్ణలతో కూడిన నేతల బృందం డిమాండ్ చేసింది. మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో లక్డీకాపూల్ లోని హైదరాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం వారు అదనపు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వారికి కూడా ఈఎస్ఐ, పీఎఫ్ లను వర్తింపజేయాలన్నారు. అంగన్ వాడి, మిడ్ డే మీల్స్, ఎన్‌హెచ్‌ఎం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి, వారికి ఉద్యోగ భద్రత కల్పిం చాలని, పదేండ్లుగా అమలు చేయని స్టేట్ వెండర్స్ పాలసీని పకడ్బందీగా అమలు చేయాలని, దారి మళ్లించిన సుమారు రూ. 1004 కోట్ల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. బీడీ పరిశ్రమను కాపాడి, ప్రతి బీడీ కార్మికుడికి రూ. 5 వేలు చెల్లించాలని, ఈపీఎఫ్ పెన్షన్ ను వెంటనే రూ. 5 వేలకు పెంచి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ హెడ్ ఆఫీసు బ్రాంచి కార్యదర్శి రూపే ష్ కుమార్, ఖైరతాబాద్ జోన్ ప్రధాన కార్యదర్శి జి. సుదర్శన్, జనరల్ సెక్రటరీ ఆర్. వెంకటేశ్, అర్బన్ మలేరియా సెక్షన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ ఫుడ్‌తో మానసిక ఆరోగ్యం



- న్యూట్రిషన్ ఫుడ్‌తో మానసిక ఆరోగ్యం
- డిస్ట్రిక్ట్ 2వ గవర్నర్ డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి, పద్మా కమలాకర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

న్యూట్రిషన్ ఫుడ్ పిల్లలకు ఇవ్వడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని డిస్ట్రిక్ట్ 2వ గవర్నర్ డా.మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్న భవిత సెంటర్(మానసిక వికలాంగులు స్కూల్లో)లో పళ్ళు, గుడ్లు, న్యూట్రిషన్ ఫుడ్, పుస్తకాలను మంగళ వారం డా.హిప్నోకమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైకియాట్రిస్ట్ డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి, లయన్ అంజయ్య, జోనల్ చైర్ పర్సన్ లయన్ సి.హెచ్. గోపాలకష్ణ, అధ్యక్షుడు బెల్లం కొండ వినయ్, పి.స్వరూపా రాణి, బి.వనిత, డా.హిప్నో పద్మా కమలాకర్ , స్కూల్ హెచ్ఎం. స్వరూపా రాణి, విజయ లక్ష్మి పిల్లలకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. వారి వైకల్యం ఫలితంగా వారి ఆరోగ్యం తరచుగా ఇబ్బంది పడుతుందని.. తగినంత పోషకాహారం అందించడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, స్థిరత్వం కొంత వరకూ ఉంటుందన్నారు. స్కూల్‌లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి అదనపు ప్రయత్నం చేస్తామన్నారు. పోషకాహారంతో పాటు ప్రతిరోజూ మూడు నుంచి నాలుగు లీటర్ల నీళ్ల తప్పని సరిగా తాగాలన్నారు. వీటితోపాటు పండ్లు తరచూ తీసుకుంటూనే వ్యాయామం, యోగా, ధ్యానం వంటివి చేస్తుంటే శరీరకంగా, మానసికంగా బలంగా తయారవుతారని తెలిపారు.

CHANGE OF NAME

I, NISHTALA VENKATA SATYANARAYANA MURTHY S/O NISHTALA VARAHA NARASIMHA MURTY, R/O 11-13-11/205, ROAD NO.1 ALKAPURI, R.K.PURAM HYDERABAD CHANGED MY NAME TO NISHTALA VENKATA SATYANARAYANA MURTY FOR ALL PURPOSES.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM-II ADDL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR O.S.NO: 845 OF 2023

Between:
1.Mrs Gande Anitha Rani,
2.Mrs Gande Roshini,
3. Mrs Gande Dhanush,
...Plaintiffs
AND
1.The Tahsildar, Saroornagar Mandal. Ranga Reddy District.
2.Allconcerned.
...Defendants

That the plaintiffs had filed the above suit for declaration to declare the plaintiffs as legal heirs of Late. Gande Srinivas who expired intestate **on 30-10-2017** for the purpose of getting the properties mutated in their names.
That the Honorable court was pleased to order for publication of this notice for your appearance in the above suit and those who ever are concerned in the estate of Late. Gande Srinivas. The suit is posted **on 28-03-2024 at 10-30 Am.** Therefore you may appear before the Hon'ble court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in accordance with the law. Hence this notice

//BY ORDER OF THE COURT//
PALADUGU SANTHOSH REDDY ADVOCATE
Off: 1-74, Near Hanuman Temple, Chowdarigud Ghatkesar (M), Medchal-Malkajgiri Dist- Cell: 9966565623

SUMMONS
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT: CHEVELLA I.A.No.177 of 2024 IN O.S.No.16 of 2014

Between:
Paili Lakshmi and Another ...Petitioners/Plaintiffs
And
Paili Pochaiah Died as per LR's and Others ....Respondents/Defendants

To,
D6.Smt.Gowri W/o.Sri Raju Singh, Aged about 45 years, Occ: House Wife, R/o:H.No.5-106, Himayath nagar Village, Moinabad Mandal, R.R.Dist.
07.Smt.Aruna Deshpande, W/o. Sri Purushotham Deshpande, Aged about 60 years, Occ: House Wife, R/o:H.No.9-2-113, Langer House, Hyderabad.
...Defendant No.6 and 7

Please take summons that the Plaintiffs filed the above Suit for Parution and Separate Possessine against Detendants & in the said case you arrayed as Defendant No. 6 and 7, where in you are required 10 enter appearance personally or through an Advocate in **05-03-2024 at 10:30 A.M.** in the above said Court,, falling which the matter will be decided basing on the doo documents availanie on record in your absence

//By Order of the Court//
B.KUMAR YADAV Advorate
O/o: Opp: Opp: Upparpally Court Complex, Rajendranagar. Ph: 9951871995

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE, M.M. DIST, AT: KUKATPALLY O.S.No. 614 of 2023

Between:
Mohammed Afzal S/o.Mohammed Bashu Miya, Aged about: 58 years. Occ: Business, R/o.H.No.1 3-5-179/A/1, Ramarao Nagar, Motinagar, Babuguda Village, Medchal-Malkajgiri District, Telangana.
...PLAINTIFF
AND
1)The Tahasildar. Balanagar-Mandal, Medchal-Malkajgiri Dist.
2) All concerned
...Defendants

NOTICE

To,
All Concerned
Whereas you are hereby informed that the above-named Plaintiff filed the above O.S. against you for **SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFF AS THE LEGAL HEIR OF LATE. MD FARZANA BEGUM** In the above suit, the matter is coming for your appearance. The matter stands posted **to 19-03-2024** for your appearance and if you have any objections. You have to appear in person or through an Advocate on that day in the above court **at 10.30 A.M.** otherwise the matter will be decided in your absence, as per law.

(By order of the court)
SHAIK ZAKIR HUSSAIN Advocate,
H.No: 14-1-88/4/2/A, Friends Colom Allapur, Borabanda, Hyderabad-500 018. PH: 09246536715

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE AT BIDAR OS NO. 153/2023.

Md. Pasha Plaintiff
Versus
Feroz Khan and others Defendants
Sub:Suit for perpetual injunction etc.,

To.
Notice to defendant No.1 to 4:
1. Feroz Khan s/o Late Iqbal Khan age major occu: private work.
2. Saber Khan s/o Md. Afzal Khan, age major occu: private work.
3. Ayub Khan S/o Mohd Sattar Khan age major occu: private work.
4. Md. Shmshuz-Zama Khan S/o Khudrat Khan age major occu: private work, All R/o H-No.8-3-633/9 Tawakkal Nagar Yellareddy Gudda Hyderabad.

Whereas, the above named plaintiff has filed the said suit against the defendants for perpetual injunction, in respect of the suit property situated at village Ashtoor tq and dist. Bidar, this Honble court has issued notices and suit summons through Baileef and also through RPAD, but you have failed to put in to appearance in the instant case in spite of notice by the court. Therefore you are hereby summoned to appear before this Honble court on or before 27-03-2024 at 11.00 am to answer the claim.
Take notice that, in default of your appearance on the day before mentioned, the matter will be heard and determined in your absence.
Given under my hand and the seal of the 26th day of February 2024 at Bidar.
By Order of the court.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT JANGAON E.P.NO. 457 OF 2022 IN ARB NO. 41 OF 2016

Between :
Shriram City Union Finance Limited... ...DHR
And
Chinthakindi Ramesh & others
Jdr1) Chinthakindi Ramesh, S/o. Gopal, Age : 42 yrs, Occ : Business, R/o. 10-4-38/23, Hanumannagar, Pochammabasti, Hyderabad.

Whereas DHR Company above E.P for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this 20th day of March 2024, At 10.30 A.M. To show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT //
CHATLA NARSINGA RAO Advocate for Dhr.
Date : 23-02-2024

CHANGE OF NAME

RAAVI Paul Nithin Kingstan S/o Raavi Anand Paul, R/o 6-1-127, Balanagar, Hyderabad, Telangana, have changed my name to Raghumudri Nithin Kingstan for all records purpose. (S/1819/C04552)

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MAHABUBNAGAR DISTRICT AT: MAHABUBNAGAR Transfer O.P. No. 09 of 2023

Between:
Rangineni Sulochana (died rep. by LRs) & Others ...Petitioners
AND
G.Srinivas Reddy (died rep. by LRs) & others ...Respondents

To,
R2
Gunna Shashikala, W/o. G: Jayakar Reddy, Age: about 58 Years, Occu: Housewife R/o.Flat No.104, SAMA Towers, H.No. 7-10, Madhurapuri Colony, Beside Sai Ram Hospital, Dilsukhnagar, Hyderabad
R9
M/s Sujatha Feeds Pvt. Ltd., Rep. By its Director Mr. Srinath Reddy Dendi, O/o At House. No. 5-9-22/40, JVR Amrut Enclave, Adarshnagar, Hyderabad-500063. T.S. India.
Email.ID. sujatha.purchase@gmail.com

NOTICE

Please take notice that the above transfer O.P. is coming up for your appearance on 15-03-2024 at 10:30 AM before the said Hon'ble Court and please make it convenient to be present either in person or through counsel on the said date and time, failing which the Hon'ble Court shall pass appropriate orders in your absence.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
Sd/-
P.V.V. Gopala Krishna Murthy Advocate,
Flat. No. G-4, 3-4-543 & 544, Laxmi Nilayam Apts, Adj: YMCA Grounds Narayanguda, Hyderabad-27.

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT. AT: L.B.NAGAR I.A.No.533 of 2022 IN O.S.No.448 of 2002

Between:-
Mohd.Faiyaz and others ...Petitioners/Plaintiffs
And
Mohd.Sardar and others ...Respondents/Defendants

To
R-21.M/s.Madhupala Estates Private Ltd., Rep.by Its Manager Sri.Sunkoju Suresh, S/o.S.Achary. R/o.H.No.16-11-741/10/A/A, Dilsukhnagar, Hyderabad

Take notice that in the above suit, the Petitioners/Plaintiffs filed I.A. No.533/2022 in O.S.No.448/2002 Under Order-27 Rule 13 r/w Sec. Under 151 of C.P.C. against you and others and the said I.A. No.533/2022 in O.S.No.448/2002 is stands posted **to 19-03-2024** for your appearance and Counter if any. Hence you are hereby directed to appear either in person or through an Advocate on the said date i.e. **19-03-2024 at 10.30 a.m.** before the above Court, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF COURT)
Sd/-
P.Amarnath Reddy Advocate Counsel for the Petitioner/ Plaintiff

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDITIONAL METROPOLITAN MAGISTRATE, AT RAJENDRA NAGAR I.A. No. of 2023 In O.S No. 125 of 2022

Between:
Shabnam Fathima, and others ..Petitioners /Petitioners.
And
Tahasildar, Rajender nagar, All concerned. ..Respondents /Respondents.

NOTICE

Take notice that the plaintiffs filed the above Suit for Declaration to declare that the plaintiffs legal heris. That Plaintiff No. 1 Wife and 2 to 5 are sons of the late Mohammed Abdul Rashid who died on 16-08-2020 at Jiddah Saudi Arabia. death was registred vide Death Certificate Regd. No.06 /2003 dated: 21-10-2003, his death was registered vide Death Certificate Regd. Serial No. 826/2020 dated 27-08-2020 issued by Consualte General of India, Jeddah Saudi Arabia. The said case is posted for any claims or objections from any concerned Hence, If any persons is are having any claims or objections they may be appear before this Hon'ble court on 01-03-2024 at 10:30, either in person are through an advocate duly instructed by you, will all relevant documents falling which the matter will be decided on merits inex- parte.

By Order of the Court //
(Abdul Muddasir) Advocate
10-5-2/1/8, Ground Floor Maheshwari Complex, Masab Tank, Hyderabad 500028., Cell : 9948334404

మహారాజ శ్రీ తిరువూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 39/2014

బిట్వీన్:
మండపాటి శ్రీనివాసరెడ్డి ...వాది
మరియు
మండపాటి బాలకృష్ణారెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు

టు:
మందా నవ్య W/o.నవీన్ కుమార్ రెడ్డి హిందూ, వయస్సు 25 సం॥లు. గృహిణి %.ఇండియన్ ఆయిల్ బంకు దగ్గరా, బాచుపల్లి, E.K.V. రంగా రెడ్డి జిల్లా

పై నెంబరు దావాలో వాది, మాపై మిగిలిన ప్రతివాదుల పై దావా ఆస్తిని రిజిస్టరు చేయించు కోనుటకు స్పెసిఫిక్ ఫర్ ఫెరమెన్స్ దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు ఉన్న యెడల నీవు మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో తేది: 05.03.2024 న ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గాని నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయుడ -మైనది

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
హైదరబాదు
ది:

శ్రీ నాగుబండి రామకృష్ణ
అడ్వకేట్ తిరువూరు
సెల్: 9885636625.
NTRజిల్లా, ఆంధ్రప్రదేశ్

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT:MALKAJGIRI O.S.NO.56 OF 2024

Between:-
V.Sampath Kumar ...Plaintiff.
And
M/s.Sri Aditya Constructions, rep. by its Managing Director Sri. V.Rama Murthy and another ...Defendants.

To
1)M/s.Sri Aditya Constructions, rep.by its managing Director Sri. V.Rama Murthy S/o.V. Ramanaiah, R/o.H.No.1-9-527, First Floor Savitha Residency, Adikmet, Hyd
2)Smt.Vemula Padmavathi W/o.V. Rama Murthy, aged about 60 yrs, Occ: House wife, R/o.H.NO.1-9-5 27, First floor, Savitha Residency, Adikmet, Hyderabad,
(Defendant No.1 & 2).

Please take notice that the plaintiff herein filed the above suit against No.1 & 2 of you for declaration to declare that the Regd.Sale **Deed Doct.No.4657 of 2005 Dt.13. 05.2005, Regd, at SRO Uppal**, executed in favour of Defendant No.2 in respect of Flat No.202 on Plot Nos.118 & 119, in Sy.Nos.24 to 28 and 30 to 34, situated at Mangapuram colony, Meerpet village, Uppal Mandal, Kapra Municipality, Ranga Reddy District (Now Medchal-Malkajgiri Dist.) with a plinth area adm. 751 Sft. with U/D.Share of land adm.34.6.Sq. Yds., as Null and void and not binding on the Plaintiff, and the said suit stands posted to **12-03-2024.** If you fail to appear **on 12-03-2024 at 10-30 A.M.** the case will be decided in your absence.

//By the Order of the Court//
S.G.POORNACHANDER RAO Advocate
Office at Door No.3-2-4, Ist floor R. P. Road, Secunderabad-500 003. (Mobile No. 9346356367)

గౌరవనీయుల కోర్టులో1st ADDL. జూనియర్ సివిల్ జడ్జి కమ్ SPL. ఎక్సైజ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద : సంగారెడ్డి
O.S.No. 1781 ఆఫ్ 2022

మధ్య :
మహ్మద్ చాతీబేగం & మరొకరు. .. వాదులు
మరియు
జబేరా బేగం మరియు ఇతరులు, ...ప్రతివాదులు

నోటీసు

D6- M/s. రెప్పాన్స్ హోమ్స్, దాని భాగస్వామి శ్రీ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది, నాగు సాయి తేజా రెడ్డి తండ్రి రవీంద్రా రెడ్డి, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, office - ఫ్లాట్ నెం. 502, MN క్యాపిటల్ 5వ అంతస్తు, సై.నెం. 131,164, 165, నార్సింగి గ్రామం, గండిపేట, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500075

D7- అవని ప్రాజెక్ట్స్ అండ్ డెవలపర్స్, గోగిశెట్టి నరసింహారావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు, వయస్సు 51 సంవత్సరాలు, R/o.H.No.1-648/3/1, గాంధీ నగర్, కెనరా బ్యాంక్ దగ్గర, Hyd, T.S. పిన్-500080.

D8-దిసెక్రటరీ, P.A.C.S. కొల్యూర్, డిస్ట్రిక్ట్ - ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, కొల్యూర్.
....ప్రతివాదినం.6 నుండి 8 వరకు

మీపై మరియు ఇతరులపై విభజన మరియు ప్రత్యేక స్వాధీనం కోసం వాది పైన దావా వేశారు దావా షెడ్యూల్ ఆస్తిపై ప్రతివాదులు. పైన పేర్కొన్న కేసు 13-03-2024న ఉదయం 10-30 గంటలకు పోస్ట్ చేయబడింది. పైన పేర్కొన్న తేదీలో మరియు పైన పేర్కొన్న కోర్టులో మీరందరూ వ్యక్తిగతంగా లేదా న్యాయవాదిద్వారా హాజరుకావాలి. ఒకవేళ మీరు పైన పేర్కొన్న కోర్టుకు ఏదైనా కారణాల వల్ల హాజరుకాకపోతే దావాచట్టంప్రకారం నిర్ణయించబడుతుంది

// కోర్టుఆదేశంప్రకారం//
డి. రాజ్కుమార్
ఎం. నందకిషోర్రావు
న్యాయవాదులుజి, సంగారెడ్డి
సెల్: 9030701176

LOST OF PASSPORT

నేను అనగా నాంపల్లి శివ కుమార్ S/o అజయ్ చిరునామా: 5-3-91 శివ వీధి, జగిత్యాల ప్రాంత నివాసిని. నేను గతంలో జగిత్యాలలో ఉండగా పాస్ పోర్టు పొందినాను. జాబ్ నిమిత్తము హైదరాబాద్ లోని అల్వాల్ లో ఉంటున్నాను. కాగ అల్వాల్ నుండి మా యొక్క కుటుంబం శామీర్‌పేట గ్రామానికి నివాసం మార్చినప్పుడు నా యొక్క పాస్ పోర్టు పోగొట్టుకున్నాను. అట్టి పాస్ పోర్టు నెంబర్:k6433186. నా పాస్ పోర్టు ఎవరికైన దొరికిన చో క్రింద ఉన్న మొబైల్ నెంబర్‌కు సంప్రదించాలని మనవి.

ఇట్లు
తమ విధేయులు
యస్.శివ కుమార్
మొబైల్ నెం:9032723063

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR I.A.No. 420 OF 2018 IN O.S.No.1495 of 2014

Between:
C.Laxma Reddy ...Petitioner/plaintiff
AND
Marri Venkat Reddy & others ...Respondents/Defendants

To
1.M/s.Siri Infra and Developers A partnership office at H.No.3-4-1 81/115. Opp: Bakers Point, Pillar No.147 Attapur, Rajendra Nagar Ranga Reddy District. Rep by its partners Sri.Barla Manohar Sri.M.Siddeswar Reddy Sri.Muppala Mohan Raju
2.Sri.Barla Manohar, S/o.Sri. Pentaiah Aged about 45 years, Occ: Business R/o.Flat No.201. Sri.Sai Venkata Residency.Keshav Nagar, Rajendra Nagar Hyderabad
3.Sri.M.Siddeswar Reddy, S/o.Sri. M.Venkat Reddy Aged about 45yrs Occ: Business R/o.H.No.3-3-110/9 5, Pleasant park,Hyderguda, Hyd
4.Sri.Muppala Mohan Raju. S/o. Sri.SR Muppala Aged about 40 years, Occ: Business,R/o.H.No.1-4 73/65. Saidabad Hyderabad.
...Respondents /Defendants No.2 to 5

NOTICE

Please take Notice, that the above petition is filed by the Petitioner /plaintiff against the Respondents/ Defendants i.e **Under order-I Rule-10 r/w.Sec.151 of C.P.C** and the same stands posted **to 21.03.2024 for Respondents/Defendants No. 2 to 5** appearance either by you personally or through their counsel on the above said date before Hon'ble I Addl.District Judge, R.R.District at L.B.Nagar and otherwise the case will be decided as for law. Hence this Notice.

[By Order of the Court]
VISWANATH REDDY
G.RAJENDER REDDY Advocates
Hyderabad, Ph: 98489 33550

Summons for Settlement of Issues
(Order 5 rules 1 and 5)
Commercial Court No.-3, Jaipur Metro - Second, Jaipur
Case no:-41/2023
Cl3.No-388/2022
Ashutosh Gupta
Vs
Sri.Sai Vishnu Trading Pvt.Ltd.& Oth.
To
1.Sri Sai Vishnu Trading Pvt.Ltd. C/o-1/2/30/31/1, Flat.No.-304, Prith vi Mansion, Domalguda, Hyderabad-500029 And Plot No.-3 611 & 3612, Sai Krishna Estates, Pragati Nagar, Bachyupally,Hydera bad-500029
2.Shri Aishwara Krishna Vankyala S/o.Shri Ramachandra Rao Vanky ala, Director/Auth. Signatory Sri Sai Vishnu Trading Pvt.Ltd., C/o 1/2/30/31/1, Flat.No.-304, Prithvi Mansion, Domalguda, Hyderabad-500029 And Plot No.3611 & 3612, Sai Krishna Estates, Pragati Nagar Bachyupally, Hyderabad-500029 And 2-41/6/1,Khanamet,Madhapur, Hyderabad-500029
3.Shri kedareshwari Manga Thayaru Vankyala Director Sri Sai Vishnu Trading Pvt.Ltd., C/o 1/2/30/31/1, Flat No.-304, Prithvi Mansion, Domalguda,Hyderabad 500029 And Plot No.-3611 & 3612, Sai Krishna Estates. Pragati Nagar, Bachyupally, Hyderabad-500029 And 2-41/6/1, Khanamet, Madhapur, Hyderabad - 500029

Whereas Plaintiff Ashutosh Gupta has instituted a sult against you for you are hereby summoned to appear in this Court in person, of by a pleader who is duly instructed, and able to answer all material questions relating to the sut, or who shall be accompanied by some person able
to answer all such questions, **on the day of 14-03-24 at10:00.A.M.** to in to answer the claim and you are hereby further directed to file on that day a written statement of your defence, and to produce on the same day all documents in your possession or power upon which you base your defence or setoff or counter-claim, and
where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defence or setoff or Counter-claim, you shall enter such documents in a list to be added or annexed to the written statement
Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined musur absence
Given under my hand and the seal of the Court this **22-02-2024**

బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ భూపతికి సన్మానం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్‌స్టేషన్ నూతన ఇనిస్పెక్టర్ తోట భూపతిని మంగళవారం ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొర్ర రవి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీరాములు, ఉమేష్, సుధాకర్, చిన్న, సురేష్, కిష్టయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర కాలనీలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ - చైతన్యపురి

వెంకటేశ్వర కాలనీలో యశోద నర్సింగ్ కళాశాల, ఎన్ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మలక్‌పేట్ యశోద హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఈసీజీ, కంటి తదితర పరీక్షలు నిర్వహించాలి. అనంతరం సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగ సంతోష్ కుమార్, డాక్టర్ రఘు, డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ సంతోషి, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డి. వి. మీణకుమారి, సోఫియా, రేణుక, శ్రీధర్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ధనం రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి, విజయ కుమార్, సాయి రెడ్డి, శాంతిప్రసాద్, వెంకట్రావు, శ్రీనివాస్ రావు, గోవర్ధన్ రెడ్డి, సందీప్, సుధాకర్ చారి, నగేష్, మధుసూదన్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.



గ్రేటర్‌లో 576 పరీక్షా కేంద్రాలు

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు.. హాజరుకానున్న 4.54 లక్షల మంది విద్యార్థులు..

నవతెలంగాణ- సిటీ బ్యూరో

ఇంటర్ వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షలకు సుమారు 4,54,893 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందుకోసం ఇంటర్మీడియట్ బోర్డు సుమారు 576 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారులను, పర్యవేక్షణ కోసం సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. మరోవైపు పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి ఇంటర్మీడియట్ విద్యాధికారి కన్వీనర్‌గా ఐదుగురు సభ్యులతో కూడిన జిల్లా పరీక్షల కమిటీ, హైపవర్ కమిటీలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. పరీక్షా కేంద్రాలపై సీసీ కెమెరాల నిఘా కొనసాగనుంది. పరీక్షా కేంద్రాల రూట్లలో ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడిచే విధంగా చర్యలు చేపట్టారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా వారి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. పరీక్షలు ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనున్నాయి. పరీక్షలు రాస్తున్న ప్రతీ విద్యార్థి పరీక్ష సమయం కంటే గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని బోర్డు అధికారులు సూచిస్తున్నారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతించరు.

పరీక్షలకు ఇలా..

హైదరాబాద్ జిల్లా పరిధిలో మొదటి సంవత్సరం పరీక్షలకు 80,583 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 93,784 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందు కోసం 242 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ కోసం 4 ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు.

రంగారెడ్డి జిల్లాలో 74,875 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలకు, 74,191 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందుకోసం 195 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో ప్రథమ సంవత్సర పరీక్షలకు 65965, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 65495 మంది పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం 139 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

గ్రేటర్‌లో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, కేంద్రాలు ఇలా..

జిల్లా	కేంద్రాలు	ప్రథమ సంవత్సరం	ద్వితీయ సంవత్సరం
హైదరాబాద్	242	80,583	93,784
రంగారెడ్డిజిల్లా	195	74,875	74,191
మేడ్చల్ జిల్లా	139	65,965	65,495

కాంగ్రెస్ హామీలను చూసి మోసపోయాం..!





కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులే నమ్మలేదు

విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

నవతెలంగాణ-తుర్కయంజాల్

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను చూసి మోస పోయామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వేద కన్వెన్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఆ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ..కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ఎందుకు ఓటేశామని జనం బాధపడుతున్నారని అన్నారు. పట్నం ప్రజలు ఎంతో ఆలోచన చేశారని, గ్రామీణ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలను నమ్మి మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని కిషన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, ఫాక్స్ కాన్ లాంటి ప్రతిష్టాత్మక కంపెనీలు తీసుకొచ్చారన్నారు. పాలమూరు ఎత్తిపోతల ద్వారా శివన్న గూడెం రిజర్వాయర్‌ను నింపి ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు సాగు, తాగు నీటిని ఇవ్వాలని అనుకున్నామని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం ప్రజలు మంచి నాయకుడిని విస్మరించారన్న బాధ తనలో ఉందన్నారు.

అప్పుడు అందరికీ అన్నారు..ఇప్పుడు కొందరికే అంటున్నారు..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నేతలే నమ్మలేదన్నారు. అందుకే ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అందరికీ అన్నీ ఇస్తామని చెప్పి...ఇప్పుడు కొందరికే హామీలు వర్తిస్తాయని అంటున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టి జనం సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో 18 ఏండ్లు నిండిన వారు కోటి 67 లక్షల మంది మహిళలు ఉన్నారని.. అందరికీ రూ.2500 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చి 17వ తేదీకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు నిండుతాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేకపోతే బొంద పెడతామని హెచ్చరించారు. మార్పు అని ఓటేస్తే.. రేవంత్ ప్రభుత్వం తమ కడుపు కొట్టిందని ఆటో డ్రైవర్లు బాధ పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కోటి 37 లక్షల 50 వేల కరెంట్ మీటర్లు ఉన్నాయని..వాళ్లలో కొంత మందికి మాత్రమే గృహజ్యోతి ఇస్తామని చెబుతున్నారని అన్నారు. ఇదే విషయం ఎన్నికల ముందు చెబితే కాంగ్రెస్ నేతలను తన్ని పంపేవారని మండలించారు. భువనగిరి పార్లమెంట్ స్థానంలో గులాబీ జెండా ఎగరాలని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేష్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, క్యామ మల్లేష్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఎంపీపీ కృపేష్, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, దండెం రాంరెడ్డి, కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవ రెడ్డి, సత్తు వెంకట రమణారెడ్డి, రమేష్, బహదూర్, కాకుమాను చిన్నయ్య, బొక్క రవీందర్ రెడ్డి, చెవుల దశరథ, బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఇంటర్ పరీక్షలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు'



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంటర్ పరీక్షల సందర్భంగా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. నేటి నుంచి వచ్చే నెల 19వరకు జరగనున్న ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల కోసం ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు టీఎస్ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. విద్యార్థులు పరీక్ష సెంటర్లకు వెళ్లేటప్పుడు తిరిగి వచ్చేటప్పుడు ఈ బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్టు ఆయన చెప్పారు. అవసరమైన సమాచారాన్ని తెలియజేసేందుకు బస్సు స్టాండ్‌ల వద్ద ఆర్టీసీ అధికారులు, సూపర్ వైజర్లను పర్యవేక్షణ కోసం నియమించామని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట బస్సుపాసుతోపాటు హాల్ టికెట్లు తీసుకురావాలని ఈడీ సూచించారు. హాల్ టికెట్ మాత్రమే ఉంటే కండక్టర్లు సాధారణ టికెట్‌ను తీసుకుంటారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయితే మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేయాలంటే, ఉచిత లేదా రాయితీ బస్సు పాస్ ఉన్నవారు కాంబినేషన్ టికెట్ తీసుకోవాల్సిందేనని, పాస్‌లు ఏవీ లేకుంటే పూర్తి స్థాయిలో టికెట్ తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఇక మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో మహిళ విద్యార్థులకు జీరో టికెట్ జారీ చేస్తామని ఈడీ తెలిపారు. విద్యార్థులకు ప్రయాణంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కోఠి బస్టాండ్–99592 26160, రేతిఫైల్–99592 26154 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ముఖ్య నాయకులు మంగళవారం టీకేఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు జేటవాత్ రవి నాయక్, మహేశ్వరం నియోజకవర్గం ఎంబీసీ కార్పొరేషన్ అధ్యక్షుడు వజ్రోజు రవీంద్ర చారి, మీర్‌పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గండికోట అంజయ్య, నర్సింహా ఉన్నారు.

మీడియా అకాడమీ చైర్మెన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-చైతన్యపురి

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియామకమైన కే శ్రీనివాస్ రెడ్డిని మంగళవారము వి3 న్యూస్ ఛానల్ అధినేత కాచం సత్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రిపోర్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రభుత్వం నుండి అందాల్సిన పథకాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఉచిత వైద్యము అందజేయాలని చైర్మన్ ను కోరారు. అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వం అందించే పథకాలలో ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో నవీన్ ,దివ్వెల వీరు, నెలంటి మదు, శ్రీనివాస్ రెడ్డి, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

' నేటి బాలలే రేపటి పౌరులు '

నవతెలంగాణ-సిటీ బ్యూరో

నేటి బాలలే రేపటి పౌరులు అని చైర్మన్ రవికుమార్ అన్నారు. లిటిల్ ఏంజెల్ స్కూల్ అండ్ విజేతల స్కూళ్ల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ ఎంఈఓ హిర్య నాయక్, స్కూల్ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువులో రాణించాలంటే ఒక లక్ష్యం పెట్టుకోవాలని సూచించారు. విద్యతోనే సమాజంలో గౌరవం ఉంటుందన్నారు. తల్లీదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం స్కూల్స్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ప్రదర్శించిన కార్యక్రమాలు అందర్నీ అలరించాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు వారి తల్లీదండ్రులు పాల్గొన్నారు.



వీరన్నగుట్టలో శివరాత్రి వేడుకల పరిశీలన

నవతెలంగాణ - హయత్‌నగర్

ప్రాచీనమైన వీరన్నగుట్టలో నిర్వహించే శివరాత్రి వేడుకల ఏర్పాట్లను మన్సూరాబాద్ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు హయాత్ నగర్ సర్కిల్–3 డిప్యూటీ కమిషనర్ యాదయ్యా, లైట్స్ సీనియర్ డిప్యూటీ ఇంజనీర్ పుణ్యా నాయక్‌లు మంగళవారం వివిధ కాలనీల సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వీరన్నగుట్ట చుట్టూ ఉన్న ఆలయ భూములను రక్షించాలని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలతో కబ్జాకు గురైన వాటిని వెలికి తీయాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈ పరిశీలనలో డిప్యూటీ ఇంజనీర్ లావణ్య, చంద్రశేఖర్, జవాన్ శ్రీనివాస్, శానిటేషన్ సూపర్వైజర్లు, స్థానికులు పాల్గొన్నారు.



ఉత్పత్తి పెంపుపై అవగాహన ఉండాలి : సుధీర్ కుమార్



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రతి పాడి రైతు తప్పనిసరిగా ఉత్పత్తి పెంపుపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ సుధీర్ కుమార్ సూచించారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా హయత్‌నగర్‌లో ఉన్న క్రీడా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం తిరుమలపుర్, రేగడి దోస్వాద, ముద్దే గూడ పాడి రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా దాణా, మినరల్ మిక్సర్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సాధారణంగా వ్యవసాయంతో పాటు 1 లేక 2 పాడి అపశువులను పెంచడమనేది అనాదిగా వస్తున్న పద్ధతి అని అన్నారు. ఈ మిశ్రమ వ్యవసాయ పద్ధతిలో పాడి పశువులను వ్యవసాయ ఉప ఉత్పత్తులతో పెంచి అదనపు ఆదాయం, ఉపాధి పొందుతున్నారన్నారు. తగినంత వర్షపాతం లేకపోవడం వలన తెగుళ్ళు, వ్యాధులు వచ్చి పంట నష్టం జరిగినప్పుడు రైతులకు పాడి పశువుల నుండి వచ్చే ఆదాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కొన్ని ఏండ్ల నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఈ పాడి పరిశ్రమను ప్రధానమైన వృత్తిగా ఎన్నుకుంటున్నారని చెప్పారు. సరైన పద్ధతిలో ప్రారంభించకపోవడం వలన అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేకాదు కొన్ని సమయాలలో ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అందుచేత పాడి రైతులకు పాడిపశువుల పెంపకం, పోషణ, యాజమాన్యం, పశుగ్రాసాల సాగు, వ్యాధి నివారణ, మొదలగు విషయాలు ముందుగా తెలియాలని వివరించారు. పాడి పశువుల యాజమాన్యం గురించి సాంకేతిక పరిజ్ఞానం పొందాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, డా.శ్రీధర్, డా.విజయ్ కుమార్, డా. రామక్రిష్ణ, కార్గిల్ కంపెనీ ప్రతినిధి సుమన్, వెటర్నరీ మైక్రో లాబ్స్ కంపెనీ ప్రతినిధులు శంకర్, వెంకటేష్, పాషా, సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం పాడి రైతులు ప్రవీణ్, సుదర్శన్ మాధవ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ - నాగోల్

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చి 4న జరిగే మహిళా దినోత్సవ కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ -ఐవీఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ -ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస గుప్త అధ్యక్షతన ఆయన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. దీంట్లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా మహిళలకు పలు కార్యక్రమాలను నిర్వహించాలని, అదేవిధంగా ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిలను ఆహ్వానించాలని నిర్ణయించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన ఐవీఎఫ్ వివిధ విభాగాలలోని కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు జాహ్నవి, హైదరాబాద్ అధ్యక్షురాలు చంద్రకళ, కార్యదర్శి జ్యోతి, వనస్థలిపురం అధ్యక్షురాలు సవిత, సెక్రటరీ భవాని, ఆర్కేపురం అధ్యక్షురాలు కె.అరుణ, కార్యదర్శి టి.గీత, ఐవీఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ పబ్బ చంద్రశేఖర్, మహిళా విభాగం జనరల్ సెక్రటరీ మంజుల, ఉప్పల స్వప్న, నరేష్ గుప్తా, కటకం శ్రీనివాస్, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ చింతల రజినీకాంత్, భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం

రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాపోలు లింగస్వామి



నవతెలంగాణ - సంతోష్‌నగర్

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మెట్రో ఉదయం సీనియర్ జర్నలిస్టు ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ చంపాపేట్‌లో రంగనాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాపోలు లింగస్వామి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంతోపాటు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర, జిల్లాల స్థాయి కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల జర్నలిస్టులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ - బడంగ్‌పేట్

నేటి సమాజంలో యువతీ యువకులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కల్గుతుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ గిరిజన సంక్షేమ సంఘం యువ నాయకులు కేతావత్ బహుగుణ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ క్రికెట్ పోటీలు 2024 ఎల్బీస్టేడియంలో మంగళవారం జరిగిన క్రికెట్ పోటీలలో కే.ఎస్.ఎం క్రికెట్ అకాడమీ జట్టు ఎంతో ప్రతిభ కనపర్చి విజయం సాధించిందని అన్నారు. ఈ పోటీలో విజయం సాధించిన జట్టుకు రూ.1లక్ష నగదు బహుమతి పొందడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





వైజ్ఞానిక రంగంలో వనితలు



జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని విజయాలు సాధించిన మహిళా శాస్త్రవేత్తలు ఎందరో ఉన్నారు. అవకాశం ఇవ్వాలే గాని తాము ఎవ్వరికీ తీసిపోమని, కృషిలోగానీ, మేధస్సులోగాని అగ్రగాములుగా నిలుస్తామని నిరూపించారు, నిరూపిస్తూనే ఉన్నారు. కనుక వైజ్ఞానిక పరిశోధనల్లో వివక్ష లేని సంపూర్ణ మహిళా భాగస్వామ్యమే నూతన ప్రపంచ నిర్మాణానికి దోహదం చేస్తుంది. ఈ రోజు 'జాతీయ సైన్స్ దినోత్సవం' (నేషనల్ సైన్స్ డే) సందర్భంగా సైన్సులో మహిళల ప్రాతినిధ్యాన్ని, శాస్త్ర విజ్ఞాన ప్రగతిలో వారి భాగస్వామ్యం గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

భారతదేశానికి సైన్సులో తొలి నోబెల్ బహుమతి తెచ్చిన గొప్ప శాస్త్రవేత్త సి.వి.రామన్. ఆయన తన పరిశోధనా ఫలితాలను వెల్లడించిన ఫిబ్రవరి 28వ తేదీని 'జాతీయ సైన్స్ దినోత్సవం'గా ప్రతి ఏటా జరుపుకుంటున్నాం. అయితే సైన్సు, టెక్నాలజీ వంటి రంగాల్లో వివక్షకు తావుండదని అనుకునే వారు మనలో చాలా మంది ఉంటారు. పురుషులతో పోల్చిచూస్తే విద్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో స్త్రీల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా తక్కువగా ఉన్నదన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ అసమానతలు మరీ ఎక్కువ. కాలేజీల్లో అమ్మాయిల ప్రవేశాలు ముఖ్యంగా సైన్సు టెక్నాలజీ, ఇంజనీరింగ్, వైద్య కోర్సుల్లో తగినంత ఉండటం లేదు. ఒకవేళ సైన్సులో పట్టభద్రులయినా, డాక్టరేట్లు చేసినా సైన్సును వృత్తిగా కొనసాగించటం చాలా కష్టంగా ఉంది. సెకండరీ విద్యలో కొంత వరకు జెండర్ వివక్ష సమసిపోయిందని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ 2016లో వెలువరించిన గణాంకాలు చెబుతున్నాయి. పోస్టు గ్రాడ్యుయేట్ వరకు మహిళల శాతం కొంత మెరుగ్గా ఉన్నా ఆపై పరిశోధనా పరమైన చదువుల్లో (ఎం.ఫిల్., పిహెచ్.డి) మహిళల నిష్పత్తి పడిపోతున్నది. ఉద్యోగాల్లో తగిన ప్రోత్సాహం లేకపోవడమే కొంతమేరకు కారణం.



ఇండియాలో మరీ ఎక్కువ

వైజ్ఞానిక పరిశోధనా రంగంలో ప్రపంచ వ్యాప్తంగా మహిళలు 30శాతం కంటే తక్కువగా ఉన్నారని ఐక్యరాజ్యసమితి గుర్తించింది. మహిళల పట్ల ఈ వివక్ష ప్రపంచమంతటా ఉన్నా ఇండియా వంటి వర్ధమాన దేశాల్లో మరీ ఎక్కువ. మన దేశంలోని శాస్త్రవేత్తలు, టెక్నాలజిస్టులు, ఇంజనీర్లలో మహిళలు కేవలం 14శాతమే. నిజానికి అమెరికాలో సైతం పరిస్థితి ఇంతకంటే మెరుగ్గా ఏమిలేదు. అక్కడి ఇంజనీర్లలో మహిళలు కేవలం 11శాతం మాత్రమే. ఉద్యోగాల్లో కూడా 12శాతం మహిళలే ఉన్నారు. జీవశాస్త్రంలో ఐదు శాతం, ఇంజనీరింగ్‌లో 8శాతం, కమ్యూనికేషన్ టెక్నాలజీ చదువుల్లో కేవలం 3శాతం మంది మాత్రమే మహిళలున్నారని లెక్కలు చెబుతున్నాయి. ఇస్రో వంటి ప్రతిష్ఠాత్మక అంతరిక్ష పరిశోధనా సంస్థ సిబ్బందిలో కూడ మహిళలు 8శాతానికి మించి లేరు. ఇక అటువంటి సంస్థలకు నేతృత్వం వహించే డైరెక్టర్లుగా మహిళలను అస్సలు ఊహించలేం. పురస్కారాలు, ప్రోత్సాహకాల విషయంలో కూడా మహిళల పట్ల చిన్నచూపే వుంది. మన దేశంలో పద్మశ్రీ అందుకున్న తొలి మహిళా శాస్త్రవేత్త జానకి అమ్మాళ్. ఆమెకు ఆ పురస్కారాన్ని 1977లో ఇచ్చారు.

సైన్స్‌లో తమదైన ముద్ర

ఏది ఏమైనా దశాబ్దాల కిందటే సామాజిక కట్టుబాట్లను, కష్టాలను ఎదుర్కొని సైన్స్‌లో తమదైన ముద్రవేసిన మహిళా స్ఫూర్తి ప్రదాతలుగా ఎందరో ఉన్నారు. తొమ్మిదేండ్లకే పెండ్లి చేస్తే, 14 ఏండ్లకే తల్లై, కొడుకును పోగొట్టుకుని పుట్టెడు దు:ఖాన్ని దిగమింగి డాక్టర్ కావాలని సంకల్పించిన గొప్ప శాస్త్రవేత్త ఆనందీబాయి జోషి. అమెరికాలోని పెన్సిల్వేనియా మెడికల్ కాలేజీలో 1886లోనే పాశ్చాత్య వైద్యంలో శిక్షణ పొందిన తొలి భారతీయ మహిళ ఈమె. ఇక సైన్స్ చదవాలని, పరిశోధనలు చేయాలని ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రవేశానికి కమలా సోహ్నీ ఆరాట పడితే కేవలం మహిళ అనే కారణంగా ఆమెకు ప్రవేశం నిరాకరించారు. సి.వి.రామన్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఆమె డాక్టరేట్ పూర్తి చేశారు. దేశంలో మొట్టమొదట పిహెచ్.డి పొందిన మహిళా శాస్త్రవేత్త కమలా సోహ్నీ. సత్యేంద్రనాథ్ బోస్, రసాయన శాస్త్రంలో పిహెచ్.డి చేసిన తొలి మహిళగా ప్రసిద్ధి చెందిన ఆసిమా ఛటర్జీ మొక్కల్లో ఉండే ఔషధాలను కనుగొన్నారు. కర్ణాటకలో తొలి మహిళా ఇంజనీరుగా పనిచేసిన రాజేశ్వరి ఛటర్జీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో మిచిగాన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. భారత వైజ్ఞానిక సంస్థలో తన భర్తతో కలిసి ఎలక్ట్రిక్ కమ్యూనికేషన్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. మైక్రోవేవ్ ఇంజనీరింగ్‌లో విశేష కృషి చేసిన విజ్ఞానవేత్తగా ఆమె ఖ్యాతి పొందారు.

వైజ్ఞానిక పరిశోధనా రంగంలో...

భారతదేశంలో గణిత పరిశోధకుల్లో మేటిగా పేరుగాంచిన మంగళ నార్లీకర్ గణితాన్ని సులభతరం జేసి మనసుకు హత్తుకునేలా బోధించేవారు. పెండ్లయిన పదహారేండ్లకు ఆమె గణితశాస్త్రంలో పిహెచ్.డి చేశారు. వీరేగాక ఇటీవలి కాలంలో ఎందరో మహిళలు వైజ్ఞానిక పరిశోధనా రంగంలో విశేష కృషి చేస్తున్నారు. ఇస్రో రాకెట్ శాస్త్రవేత్త నందిని హరినాథ్ తన ఇరవై ఏండ్ల సర్వీసులో 14మిషన్స్‌లో పనిజేశారు. మంగళ్‌యాన్‌కు డిప్యూటీ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా ఉన్నారు. రక్షణ రంగ పరిశోధనల్లో పరిశోధనలు చేసి 'అగ్ని' క్షిపణి ప్రాజెక్టులకు నేతృత్వం వహించిన మహిళ టెస్సీ థామస్. క్షిపణి ప్రయోగాలను విజయవంతం చేయటంలో కీలక పాత్ర వహించిన ఈమెను 'క్షిపణి మహిళ', 'అగ్నిపుత్రి'గా పిలుస్తారు.

సమాన ప్రాతినిధ్యం లేకుండా

స్త్రీలకు వైజ్ఞానిక రంగ అవసరం ఎంత వుందో అంతకంటే ఎక్కువగా వైజ్ఞానిక రంగానికి మహిళల అవసరం ఉంది. ప్రపంచంలో సగభాగంగా ఉన్న మహిళల సమాన ప్రాతినిధ్యం లేకుండా సైన్సేకాదు ఏ రంగమూ పురోగమించలేదు. స్త్రీ పురుష సమానత్వం ఒక మానవ హక్కు. దీన్ని నిజం చేయటానికి సైన్స్‌లో మహిళలకు సముచిత స్థానం కల్పించవలసి ఉంది. బాలికలను సైన్స్ పట్ల ఆకర్షించడానికి ఇప్పటికే డాక్టరేట్లు పొందిన మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించి, వారి సృజనాత్మక పరిశోధనలను దేశ ప్రగతికి వినియోగించుకోవటం ఎంతైనా అవసరం. వైజ్ఞానిక పరిశోధనల్లో వివక్ష రహితమైన సంపూర్ణ మహిళా భాగస్వామ్యమే నూతన ప్రపంచ నిర్మాణానికి చేయూతనిస్తుంది.

అవగాహన కలిగిస్తూ...

మహికో విత్తన సంస్థలో పరిశోధనలు చేసిన ఉషా బార్వాలే తొలి జన్యుమార్పిడి ఆహారపంట వంగడాన్ని ఉత్పత్తి చేస్తే.. జన్యుమార్పిడి పంటలతో ప్రజారోగ్యానికి వచ్చే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ సంచలనం సృష్టించారు సుమన్ సహాయ్. ఈమే 'జీన్ క్యాంపేయిన్'ను స్థాపించి స్థానిక ప్రజల, రైతుల హక్కుల కొరకు, కార్పొరేట్ల నుండి వారికి రావలిసిన వాటా రాబట్టేందుకు విశేష కృషి చేశారు. అంటార్కిటికాను సందర్శించిన తొలి మహిళా శాస్త్రవేత్త అదితి పంత్. కృత్రిమ గర్భధారణ పిండాల ప్రక్రియలను సుసాధ్యం చేసిన వారు ఇందిర హిందూజా. అంతరిక్షనౌక కొలంబియా ప్రయోగ ప్రమాదంలో చనిపోయిన మిషన్ స్పెషలిస్టు కల్పనా చావ్లా... ఇలా ఎందరెందరో మహిళా శాస్త్రవేత్తలు వైజ్ఞానిక పరిశోధనలను సమున్నతం చేసి ప్రఖ్యాతిగాంచారు.



మార్చి 1న చలో మేడిగడ్డ

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో కడెం, గుండ్ల వాగు, మూసి, సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ, వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయని గుర్తు చేశారు. కాపర్ డ్యాం నిర్మాణం చేసి కుంగిన మూడు పిల్లర్లకు మరమత్తులు చేయకుండా కాంగ్రెస్ రాజకియాలు చేస్తున్నారని విమర్శించారు. మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే అందుకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే చెప్పామని గుర్తు చేశారు. రాజకీయ వైరుధ్యాలు పక్కన పెట్టి రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ముందు మరమ్మత్తులు చేపట్టి సాగు నీరందించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో వచ్చే వరదతో కుంగిన మూడు బ్యారేజీలు కొట్టుకపోయేలా కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రాజెక్ట్‌పై ఆ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలకు వివరించేందుకు మార్చి 1న తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులతో కూడిన బృందం తెలంగాణ భవన్ నుంచి మేడిగడ్డను సందర్శించేందుకు వెళుతుందని చెప్పారు. కాగ్ రిపోర్టును అడ్డంపెట్టుకుని ఏదో సాధించాలని చూస్తున్నారనీ, ఆ రిపోర్టును కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు సైతం తప్పు పట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని వ్యాఖ్యానించారు. సెంట్రల్ వాటర్ కమిషన్, తుమ్మిడి హట్టి వద్ద సరిపడా నీటి లభ్యత లేదన్న తర్వాతనే నిపుణుల సలహాలు, సంప్రదింపులతో మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు,1531కిలో మీటర్ల కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోత, 240టిఎంసీల వినియోగం కలిపితేనే కాళేశ్వరం ప్రాజెక్టని చెప్పారు. లక్ష కోట్ల కాళేశ్వరం అని ఒకవైపు చెబుతూనే, రూ. 3వేల కోట్లతో కట్టిన మేడిగడ్డను చూపించి దుష్ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గ్లోబల్ ప్రచారాలను ఎండగట్టేందుకు దశల వారీగా అన్ని ప్రాజెక్టులను సందర్శించనున్నట్టు తెలిపారు.

ఒక దేశం - ఒకే ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాలకు హక్కులుంటాయని వివరించారు. అప్పుడే దేశం సమైక్యంగా ఉంటుందన్నారు. ఒక దేశం ఒకే ఎన్నికలను వ్యతిరేకిస్తూ రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ప్రతిపక్ష పార్టీలు అభిప్రాయాలు చెప్పాయని గుర్తు చేశారు. ఇది మంచిదేననీ, అమలు చేయాలంటూ బీజేపీ అభిప్రాయపడిందని చెప్పారు. ఒక దేశం ఒకే ఎన్నికలపై 2018, జులైలో దానిపై లా కమిషన్ రాజకీయ పార్టీల అభిప్రాయాలను కోరిందనీ, అది మంచిది కాదంటూ లా కమిషన్‌కు సీపీఐ(ఎం) చెప్పిందని అన్నారు. ఒక దేశం ఒకే ఎన్నికలపై నిటి ఆయోగ్ చర్చా పత్రం విడుదల చేసిందన్నారు. దీనిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఆ నిర్ణయం దేశ ఐక్యతకు మంచిదా?, లేదా? అనే దానిపై చర్చ చేయకుండా అమలు చేయాలని చెప్తున్నదని అన్నారు. పార్లమెంటు, కేంద్ర క్యాబినెట్, అసెంబ్లీలు, రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోకుండా, ఎక్కడా చర్చించకుండా అమలు చేయాలనుకోవడం సరైంది కాదన్నారు. అత్యధికులు, రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు మంచిది కాదంటే ఆ నిర్ణయం నుంచి కేంద్రం వెనక్కి తగ్గాలని సూచించారు. ఆ నిర్ణయం బాగుందని చెప్తే ముందుకుపోవాల్సి ఉంటుందని చెప్పారు. ఆ ప్రక్రియను చేపట్టకుండా, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, రాజకీయ పార్టీలను ఎగతాళి చేస్తూ రాష్ట్రాలను ఖాతరు చేయకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంటున్నదని విమర్శించారు. వరుస ఎన్నికలతో సమయం, డబ్బు వృధా అవుతున్నాయనే వాదనకు అర్థం లేదన్నారు. ఒకేసారి ఎన్నికలు జరిగితే అధికార సిబ్బంది, ఈవీఎంలు, పోలీసు యంత్రాంగం అధికంగా అవసరమవుతుందని చెప్పారు. వరుస ఎన్నికలు అభివృద్ధికి ఆటంకమనీ, ఎన్నికల కోడ్‌తో పనులు ఆగిపోతాయన్న చర్చను తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ప్రజానుకూల విధానాలను అమలు చేయడానికి ఏ ఎన్నికలు అడ్డం వస్తున్నాయని ప్రశ్నించారు. సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేయడానికే అడ్డం వస్తున్నాయని విమర్శించారు. అమెరికా, బ్రిటన్, ఇటలీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఒక దేశం ఒకే ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. అన్ని మతాలు, కులాలు, భాషలు, ఆహారపు అలవాట్లు, ఎంతో వైవిధ్యం దేశంలో ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కొనసాగాలంటే పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలని కోరారు. అందువల్లే చట్టసభలు, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేస్తాయని వివరించారు. ఈసీ, కాగ్, ఫైనాన్స్ కమిషన్లను స్వతంత్రంగా ఉంచాలని సూచించారు. ఐదేండ్ల వరకు ఎన్నికలు జరపాలని రాజ్యాంగంలో ఉందనీ, మధ్యలో జరగొద్దని దాని ఉద్దేశం కాదన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం అవిశ్వాసం పెట్టొద్దనీ, ఎవరైనా చనిపోతే ఎన్నికలు జరపొద్దని ఎక్కడా లేదని చెప్పారు. గెలిచిన ప్రజాప్రతినిధులు ఐదేండ్ల కాలంపాటు ఉంటారనీ, ఏదైనా తప్పులు చేస్తే రీకాల్ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దామాషా పద్ధతిలో ఎన్నికలను నిర్వహించాలనీ, ప్రభుత్వమే ఖర్చు చేయాలని కోరారు. అవిశ్వాసంలో ప్రభుత్వం కూలిపోతే ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరగకూడదా?అని ప్రశ్నించారు. ఫెడరలిజం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం కోరుకునే వారు ఒక దేశం ఒకే ఎన్నికలను వ్యతిరేకించాలని సూచించారు.

రాష్ట్రపతి పాలన విధిస్తే కేంద్రం పెత్తనం కొనసాగుతుందన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుందని చెప్పారు. అధ్యక్ష తరహా పాలన కోసం వాజ్‌పేయి ప్రయత్నించారనీ, వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గారని గుర్తు చేశారు. ఇప్పుడు మోడీ హయాంలో ఒక దేశం ఒకే ఎన్నికల రూపంలో అధ్యక్ష పాలనకు దారితీసే నిర్ణయాలు తీసుకుంటున్నదని విమర్శించారు. ఈ దేశాన్ని ప్రజాస్వామ్యంవైపు కాకుండా నిరంకుశత్వం, రాచరికపు పాలన సాగించాలని మోడీ ప్రభుత్వం చూస్తున్నదని చెప్పారు. హిందూత్వ రాజ్యం కోసమే బీజేపీ దీర్ఘకాలిక ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నదనీ, దీన్ని నిరోధించాలని అన్నారు. పలువురు అడిగిన పలు ప్రశ్నలకు రాఘవులు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

సబ్సిడీ గ్యాస్ ఉచిత విద్యుత్ షురూ..

(మొదటిపేజీ తరువాయి)

200 యూనిట్లలోపు కరెంటు వినియోగం ఉంటే ఆ నెలలోనే జీరో బిల్లు వస్తుందని స్పష్టత ఇచ్చారు. ఈ సొమ్మును విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తుందనీ, ప్రతినెలా 20వ తేదీలోపు ఆ లెక్కల్ని సర్కారుకు పంపాలని ఆదేశించారు. ఈ మేరకు ఆర్థికశాఖ కూడా ఉత్తర్వులు ఇచ్చినట్టు తెలిపారు. మరోవైపు అర్హులైనవారికి రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేషన్‌కార్డు ఉన్న వారికే ఈ పథకం వర్తింస్తుందని స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో రేషన్‌కార్డు ఉన్న కుటుంబాలు 89.99 లక్షలు ఉన్నాయి. గ్యాస్ కంపెనీలకు నెలవారీగా సబ్సిడీ చెల్లిస్తామని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లబ్దిదారులకు సబ్సిడీ సొమ్మును గ్యాస్ కంపెనీలు బదిలీ చేస్తాయి. గ్యాస్ లబ్దిదారులు తొలుత పూర్తి సొమ్మును చెల్లించి సిలిండర్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారి ఖాతాల్లోకి సబ్సిడీ సొమ్ము వేస్తారు.

నేటినుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరం విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష ఉంటుంది. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఇంటర్ బోర్డు అధికారులు సర్వంసిద్ధం చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,78,718 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. రాష్ట్రంలో 1,521 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 407, ప్రభుత్వ రంగ కాలేజీలు 234, ప్రయివేటు జూనియర్ కాలేజీలు 880 ఉన్నాయి. రాష్ట్రంలో 1,521 మంది చీఫ్ సూపరింటెండెంట్లు (సీఎస్), 1,521 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు (డీవో), 27,900 మంది ఇన్విజిలేటర్లు, 75 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 200 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ఇంటర్ బోర్డు నియమించింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడి, భయాందోళనలకు లోనుకాకుండా ఉండాలని సూచించింది. విద్యార్థులకు మానసిక ఒత్తిడి, ఇతర సమస్యలుంటే టెలీమానస్ ద్వారా టోల్‌ఫ్రీ నెంబర్ 14416 లేదా 1800-914416 నెంబర్లను సంప్రదించాలని కోరింది.

గుజరాత్‌లో మూడేండ్లలో 25,478 మంది ఆత్మహత్యలు

- అందులో 500 మంది విద్యార్థులే

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గుజరాత్‌లో గత మూడేండ్లలో 25,000 మందికిపైగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అందులో దాదాపు 500 మంది విద్యార్థులే ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం, గత మూడేండ్లలో గుజరాత్‌లోని వివిధ ప్రాంతాల్లో 25,478 మంది ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో 495 మంది విద్యార్థులు ఉన్నారు. 2020-21లో 8,307 మంది, 2021-22లో 8,614 మంది, 2022-23లో 8,557 మంది ఆత్మహత్య చేసుకున్నారని రాష్ట్ర హెూం పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేదావాలా అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

'పెండింగ్ వేతనాలూ ఇచ్చారు'

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సాంకేతిక కారణాలతో వేతనాల చెల్లింపులో కొంత ఆలస్యం జరిగినా, కొత్త ప్రభుత్వం పెండింగ్ వేతనాలతో సహా మొత్తం చెల్లించిందని తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం సంఘం ప్రతినిధులు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని శాలువాతో సత్కరించి, వేదాశీర్వచనం అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వాసుదేవశర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంబొట్ల ఫణికుమార్ శర్మ తదితరులు ఉన్నారు.

అదానీ చేతిలో... మందుగుండు సామగ్రి, క్షిపణులు

(మొదటిపేజీ తరువాయి)

అంచనా వేయబడిన 150 మిలియన్ రౌండ్లతో ప్రారంభించి, చిన్న క్యాలిబర్ మందుగుండు సామగ్రిని విడుదల చేయడం ప్రారంభించింది.

"భారతదేశంలోని ప్రయివేట్ రంగంలో మొట్టమొదటిసారిగా ఉన్న ఈ అత్యాధునిక సౌకర్యాలు దేశం యొక్క స్వావలంబన, రక్షణలో సాంకేతిక పురోగతికి గణనీయ ప్రోత్సాహాన్ని అందిస్తాయి" అని అది ఒక ప్రకటనలో పేర్కొంది.

అలాగే "బాలాకోట్ వైమానిక దాడి 'ఆపరేషన్ బందర్' ఐదో వార్షికోత్సవం సందర్భంగా సౌకర్యాల ఆవిష్కరణ, భారత వైమానిక దళం చేసిన చారిత్రాత్మక ఆపరేషన్, ఇది బాహ్య బెదిరింపులపై భారతదేశం యొక్క వ్యూహాత్మక దఢత్వానికి నిదర్శనం," అని ప్రకటన పేర్కొంది.

ఈ సౌకర్యాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే, సెంట్రల్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్‌రాజా సుబ్రమణి జీవోసీ- ఇన్- సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ ఈ సౌకర్యాలలో ఉత్పత్తి చేయబడిన మందుగుండు సామాగ్రి, క్షిపణులు దేశ భద్రతకు దోహదపడటం గర్వించదగిన తరుణమని అన్నారు.

క్షిపణులు, మందుగుండు సామగ్రిలో స్వావలంబన అవసరాన్ని నొక్కి చెబుతూ, ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ఇలా అన్నారు, "ఇటీవలి భౌగోళిక రాజకీయ సంఘటనలు దీర్ఘకాలంగా సాగుతున్న సంఘర్షణకు సంసిద్ధతలో మందుగుండు సామగ్రి కోసం అంతర్గత వనరుల నుండి నమ్మకమైన సరఫరా అవసరాన్ని పునరుద్ఘాటించాయి. ఇటువంటి భారీ పెట్టుబడులు, అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వదేశీకరించడానికి సుముఖత చూపడం వల్ల వ్యూహాత్మక సైనిక సామాగ్రి కోసం భారతీయ ప్రయివేట్ పరిశ్రమపై ఆధారపడాలనే విశ్వాసాన్ని వినియోగదారులు పెంచారు. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా భారతదేశం చేస్తున్న ప్రయాణంలో ఈ కాంప్లెక్స్ ఒక ప్రధాన మైలురాయి" అని చెప్పుకొచ్చారు.అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ అదానీ గ్రూప్ యొక్క ఫ్లాగ్‌షిప్ డిఫెన్స్ కంపెనీ. ఇది మానవరహిత విభాగం, కౌంటర్ డ్రోన్‌లు, ఇంటెలిజెన్స్, నిఘా, నిఘా సాంకేతికతలు, సైబర్ డిఫెన్స్‌లో ప్రత్యేక సామర్థ్యాలను అభివద్ధి చేయడం, అందించడంపై దష్టి సారించింది. అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సీఈఓ ఆశిష్ రాజ్‌వంశీ మాట్లాడుతూ, "ఈ మందుగుండు సామగ్రి, క్షిపణి కాంప్లెక్స్‌ల స్థాపన స్వావలంబన కోసం మా అన్వేషణలో ఒక ముందడుగును సూచిస్తుంది. 3,000 కోట్లకు పైగా ప్రణాళికాబద్ధమైన పెట్టుబడితో, దాని ప్రభావం రక్షణ రంగానికి మించి విస్తరించింది. ఇది 4,000 ఉద్యోగాలను సష్టిస్తుంది, ఎంఎస్ఎంఈలపై ఐదు రెట్లు ఎక్కువ ప్రభావం చూపుతుంది, స్థానిక పర్యావరణ వ్యవస్థ దాని నుండి పరోక్షంగా ప్రయోజనం పొందుతుంది" అని తెలిపారు.

2022లో ఉత్తరప్రదేశ్ ఇన్వెస్టర్ల సమ్మిట్ సందర్భంగా అదానీ గ్రూప్ ప్రకటించిన రెండు సంవత్సరాలలోపు ఈ మందుగుండు సామగ్రి సముదాయ కార్యకలాపాలు ప్రారంభించింది.

ఇంటర్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

- ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో నేటి నుంచి ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా బస్సు సౌకర్యాలను కల్పించాలని అధికారులను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. విద్యార్థులంతా పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షలకు వెళ్ళే విద్యార్థులు అడిగిన చోట బస్సులను ఆపాలనీ, సెంటర్ల వద్ద విద్యార్థులు బస్సు ఎక్కే సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

స్ఫూర్తిదాయకంగా ఆర్బీఆర్ఏ ద్వైవార్షిక మహాసభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రిజర్వ్ బ్యాంక్ రిటైరీస్ అసోసియేషన్ (ఆర్బీఆర్ఏ) ఏడో ద్వైవార్షిక మహాసభను మంగళవారం హైదరాబాద్‌లో అత్యంత స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఆర్బీఐకు చెందిన విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని పాత జ్ఞాపకాలను, అనుభవాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా 75 ఏండ్లు, 85 ఏండ్లు నిండిన వారికి సన్మానాలు చేశారు. టేబుల్ టెన్నీస్ ప్లేయర్ సి.శ్రీనివాస్‌ను కూడా ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్బీఐ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ కె.నిఖిల, జనరల్ మేనేజర్ అనూజ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ఎమ్.ఎ.సొలొమోన్ కవిరాజు, ప్రధాన కార్యదర్శిగా జి.నాగేశ్వర్ రావు, కోశాధికారిగా దేశ్ పాండేను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మరో 10 మందితో ఆఫీస్ బేరర్లను ఎన్నుకున్నట్టు నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

నవచిత్రం

చారి 111 మంచి ఫన్ ఫిల్మ్

అతిథి సోనీ వెన్నెల




హైదరాబాద్ : కిశోర్ హీరోగా నటించిన తాజా చిత్రం 'చారి 111' మంచి ఫన్ ఫిల్మ్‌గా నిలుస్తుందని నిర్మాత అతిథిసోనీ వెల్లడించారు. టీజీ కీర్తీ కుమార్ దర్శకత్వంలో బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఈ సినిమా నిర్మితమైన విషయం తెలిసిందే. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా, మురళీ శర్మ ప్రధాన పాత్రలో నటించారు. ఈ సినిమా మార్చి ఒకటో తేదీన థియేటర్లలో విడుదలవుతోంది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో మంగళవారం చిత్ర బృందం విలేకరుల సమావేశాన్ని నిర్వహించింది. అతిథి సోనీ మాట్లాడుతూ వెన్నెల కిశోర్ ఈ సినిమాలో అద్భుతంగా నటించారన్నారు. రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ మూడు నెలలు సమయం తీసుకుని అద్భుతంగా పాటరాశానన్నారు. సైమన్ కె కింగ్ మంచి సంగీతాన్ని అందించారన్నారు.

మహేష్ ప్రాజెక్టు ఓపెనర్‌గా జేమ్స్‌కామెరాన్




హైదరాబాద్ : హీరో మహేష్‌బాబు.. ప్రముఖ దర్శకుడు రాజమౌళి కాంబోలో రాబోతున్న ఎస్‌ఎస్‌ఎంబీ 20 ప్రాజెక్టుపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఇందులో నటీనటుల పాత్రలపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున కథనాలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా హాలీవుడ్ సన్సేషనల్ డైరెక్టర్ జేమ్స్‌కామెరాన్ ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాబోతున్నట్లుగా సమాచారం. దేశంలోనే క్రేజీ ప్రాజెక్టుగా చెబుతున్న ఈ సినిమా విషయాలపై జాతీయస్థాయి మీడియాను కూడా తీసుకువచ్చే ఏర్పాట్లు కూడా చేస్తున్నట్టుగా సమాచారం. రాజమౌళి 'ఆర్‌ఆర్‌ఆర్'పై పలు అంతర్జాతీయ వేదికలపైన కామెరాన్ ప్రస్తావించిన విషయం తెలిసిందే.

'రాయన్' వరలక్ష్మీ



హైదరాబాద్ : ధనుష్ హీరోగా, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాయన్' చిత్రంలో నటిస్తున్న నటీనటుల వివరాలను చిత్రబృందం వరుసగా విడుదలచేస్తోంది. తాజాగా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న వరలక్ష్మీ శరత్‌కుమార్ లుక్‌ని రివీల్ చేశారు.

ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, సందీప్ కిషన్, అపర్ణ బాలమురళీ, సెల్వ రాఘవన్, ఎస్ జె సూర్య, దుషారా విజయన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు.



ఐపీఎల్‌కు షమి దూరం

2024 టీ20 వరల్డ్‌కప్‌కు సైతం!

ముంబయి : భారత స్టార్ పేసర్, 2023 వన్డే వరల్డ్‌కప్ హీరో మహ్మద్ షమి మరింత కాలం క్రికెట్‌కు దూరం కానున్నాడు. స్వదేశంలో జరిగిన ఐసీసీ వరల్డ్‌కప్‌లో 10.70 సగటు, 12.20 స్ట్రయిక్‌రేట్‌తో 24 వికెట్లు పడగొట్టిన మహ్మద్ షమి.. మోకాలి నొప్పి వేధించినా ప్రపంచకప్‌లో పోరాట పటిమ చూపించాడు. ఇంజెక్షన్స్ తీసుకుని మోకాలి నొప్పి నుంచి ఉపశమనం పొందిన మహ్మద్ షమి.. వరల్డ్‌కప్ తర్వాత గాయం తీవ్రతతో ఆటకు దూరంగా ఉన్నాడు. దక్షిణాఫ్రికాకు పర్యటనకు దూరంగా ఉన్న మహ్మద్ షమి స్వదేశంలో ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు అందుబాటులో ఉంటాడని అనుకున్నారు. కానీ బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో మహ్మద్ షమి ఫిట్‌నెస్ చూసిన వైద్య బృందం.. అతడిని ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు దూరం పెట్టింది. గాయం తీవ్రత దృష్ట్యా మహ్మద్ షమికి శస్త్రచికిత్స అవసరమైని బీసీసీఐ వైద్య నిపుణులు సూచించారు. దీంతో సోమవారం లండన్‌లో మహ్మద్ షమికి శస్త్రచికిత్స చేశారు. శస్త్రచికిత్స విజయవంతం కాగా.. మహ్మద్ షమి కోలుకుని, మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించేందుకు కనీసం 4-5 నెలల సమయం పట్టనుంది. దీంతో రానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 7 సీజన్‌కు సీనియర్ సీమర్ దూరం కానున్నాడు. ఇప్పటికే హార్దిక్ పాండ్య సేవలను కోల్పోయిన గుజరాత్ టైటాన్స్.. ఇప్పుడు పేస్ దళపతి షమిని కోల్పోయింది. ఈ ఏడాది జూన్‌లో కరీబియన్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు సైతం షమి అందుబాటులో ఉండే అవకాశాలు లేవు. మహ్మద్ షమి లేని వేళ భారత్ ముకేశ్ కుమార్, ఆకాశ్ దీప్‌లకు టెస్టు జట్టులో అవకాశాలు కల్పించింది.



ఫైనల్‌కు చేరేదెవరో?

నేడు ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ సెమీఫైనల్స్

నవతెలంగాణ-హైదరాబాద్ : మూడుసార్లు చాంపియన్ పట్నా పైరేట్స్, రెండు సార్లు చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్‌ను ఎదుర్కొనేందుకు తొలి టైటిల్ కోసం ఎదురుచూస్తున్న పుణెరి పల్టాన్, హర్యానా స్టీలర్స్ సిద్ధమయ్యాయి. ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ సెమీఫైనల్స్ నేడు హైదరాబాద్‌లోని జీఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరుగనున్నాయి. తొలి సెమీఫైనల్లో మూడు సార్లు టైటిల్ విన్నర్ పట్నా పైరేట్స్‌తో పుణెరి పల్టాన్ పోటీపడుతుండగా, రెండో సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్‌తో తొలి సారి సెమీఫైనలిస్ట్ హర్యానా స్టీలర్స్ తాడోపేడో తేల్చుకోనుంది. గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన పుణెరి పల్టాన్, జైపూర్ పింక్ పాంథర్స్‌లు నేడు సెమీఫైనల్లో ఫేవరేట్స్‌గా బరిలోకి దిగుతున్నాయి. ప్రొ కబడ్డీ లీగ్ టైటిల్ అందుకోవాలనే తపన పుణెరి పల్టాన్, హర్యానా స్టీలర్స్‌ను ప్రమాదకర ప్రత్యర్థులుగా మార్చింది. రాత్రి 8 గంటలకు తొలి సెమీఫైనల్ ఆరంభం కానుండగా, ఆ వెంటనే రెండో సెమీఫైనల్ ఆరంభం కానుంది. టైటిల్ పోరు మార్చి 1న జరుగనున్న సంగతి తెలిసిందే.

ముంబయి జట్టులో శ్రేయస్!

రంజీ సెమీఫైనల్స్‌కు ఎంపిక

ముంబయి : భారత మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ రంజీ ట్రోఫీలో ఆడనున్నాడు. గాయం నుంచి కోలుకున్న శ్రేయస్ అయ్యర్ తమిళనాడుతో రంజీ ట్రోఫీ సెమీఫైనల్లో ముంబయి తరఫున ఆడనున్నాడు. 16 మందితో కూడిన ముంబయి రంజీ జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు కల్పించారు. ముంబయిలోని శరద్ పవార్ క్రికెట్ అకాడమీ గ్రౌండ్‌లో మార్చి 2 నుంచి తమిళనాడు, ముంబయి రంజీ సెమీఫైనల్ జరుగనుంది. క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో నిరాశపరిచిన సుర్యాన్ష్ షెడ్గె స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఈ మేరకు భారత మాజీ పేసర్ రాజు కులకర్ణి సారథ్యంలోని సెలక్షన్ కమిటీ జట్టును మంగళవారం ప్రకటించింది. గాయం, వరుస వైఫల్యాలతో భారత టెస్టు నుంచి ఉద్వాసనకు గురైన శ్రేయస్ అయ్యర్.. రంజీ ట్రోఫీ సెమీఫైనల్లో వ్యక్తిగతంగా మంచి ఇన్నింగ్స్ ఆడటంతో పాటు ముంబయిని ఫైనల్స్‌కు చేర్చటంలో కీలక పాత్ర పోషిస్తాడని ఆ జట్టు భావిస్తోంది. ముంబయి రంజీ జట్టుకు అజింక్య రహానె కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. పృథ్వీ షా, ముషీర్ ఖాన్, శార్దుల్ ఠాకూర్, తుషార్ దేశ్‌పాండే, ధవల్ కులకర్ణి వంటి కీలక ఆటగాళ్లు జట్టులో ఉన్నారు.



ఎలెనా నార్మన్ నిష్క్రమణ

హాకీ ఇండియా సీఈవోగా రాజీనామా

న్యూఢిల్లీ : హాకీ ఇండియా సీఈవోగా 13 ఏండ్లుగా పని చేసిన ఎలెనా నార్మన్ తన పదవికి మంగళవారం రాజీనామా చేశారు. భారత హాకీ సమాఖ్య పరిపాలన సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో 2011లో సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎలెనా నార్మన్.. భారత క్రీడా రంగంలో సరికొత్త పరిపాలన వ్యవస్థకు నాంది పలికారు. నార్మన్‌తోనే భారత క్రీడా సమాఖ్యల్లో ప్రొఫెషనల్ అడ్మినిస్ట్రేషన్ మొదలైంది. అప్పటి హాకీ ఇండియా కార్యదర్శి నరెందర్ బత్రా చొరవతో సీఈవోగా వచ్చిన ఎలెనా.. ఆ తర్వాత అతడు హాకీ ఇండియా అధ్యక్షుడు, అంతర్జాతీయ హాకీ సమాఖ్య అధ్యక్షుడు సహా భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో హాకీ ఇండియా బాధ్యతలను అన్నీ తానై పర్యవేక్షించారు. ప్రస్తుత హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ సైతం ఎలెనా నార్మన్ సేవలను కొనసాగించేందుకు మద్దతుగా నిలిచినా.. సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు సహా పలు కారణాలతో ఆమె పదవికి రాజీనామా చేశారు. ఎలెనా నార్మన్ రాజీనామాతో హాకీ ఇండియాలో ఓ పరిపాలన శకం ముగిసినట్టైంది.





ఆజాద్ స్ఫూర్తితో ఆజాదీ కోసం పోరాడాలి

వర్ధంతి సభలో కేవీపీఎస్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గొప్ప విప్లవకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో దేశంలో ఆజాదీ కోసం పోరాడాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు పిలుపునిచ్చారు. మంగళశారం హైదరాబాద్‌లో ఆజాద్ 93వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ దొరలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్‌సింగ్, ప్రేమ్‌కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్ సహచరత్వంతో ఆజాద్ చిన్న వయసులోనే స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో ఆయనొకరని అన్నారు. అనేక మంది యువకులను దేశభక్తులుగా తీర్చిదిద్దారని చెప్పారు. సోషలిస్టు భావాలతో దేశంలో అసమానతలు, దోపిడీ లేని సమాజం కోసం బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఆజాద్ స్ఫూర్తితో సామ్రాజ్యవాద ఏజెంట్లు, మతోన్మాదులు మోడీ, షాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, ధరలు పెరుగుతున్నాయనీ, రైతులు ఆందోళనలో ఉన్నారనీ, కార్మిక చట్టాలను సవరిస్తున్నారనీ, దేశాన్ని అంబానీ, అదానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జూనుగరి రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర ఆఫీసు కార్యదర్శి బాలపీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పని దినాలు తగ్గాయ్

- మూడేండ్లలో దాదాపు పది మిలియన్ల పని దినాలు తగ్గింపు
- 61 శాతానికి పడిపోయిన వంద రోజుల పని పొందిన కుటుంబాల సంఖ్య

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ఉపాధి హామీ పని దినాల్లో తగ్గుదల పెరిగింది. మూడేండ్లలోనే ఏకంగా పది మిలియన్ల పని దినాలు తగ్గాయి. కరోనా మహమ్మారి తరువాత నుండి మూడేండ్లలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వద్ద అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమంలో 2020-21లో 38.9 మిలియన్ల పని దినాల నుండి ఇప్పటివరకు 28 మిలియన్లకు తగ్గింది. అదే సమయంలో ఏడాదిలో పూర్తి వంద రోజుల పనిని పొందిన కుటుంబాల మొత్తం సంఖ్య 61 శాతానికి పడిపోయింది. 2020-21లో ఉపాధి చట్టం మిలియన్ల మంది కార్మికులకు జీవనాధారంగా ఉండగా, 7.19 మిలియన్ల కుటుంబాలకు వంద రోజుల పని లభించిందని మంత్రిత్వ శాఖ డేటా స్పష్టం చేస్తుంది. 2023-24లో ఇప్పటివరకు కేవలం 2.75 మిలియన్ కుటుంబాలు మాత్రమే చట్టం ప్రకారం నిర్దేశించిన పూర్తి కోటాను ఉపయోగించుకోగలిగాయి. చెల్లింపులను విడుదల చేయడంలో జాప్యం ప్రభావం చూపిందని నిపుణులు తెలిపారు. ఉపాధి హామీ కార్మికునికి ఇచ్చిన సగటు రోజువారీ వేతనం రూ.219, ఇది స్త్రీ, పురుష కార్మికులకు సగటు కనీస వ్యవసాయేతర వేతనాల కంటే తక్కువగా ఉందని థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్‌కు చెందిన అకౌంటబిలిటీ ఇనిషియేటివ్ అక్టోబర్ 2022 వరకు డేటాను విశ్లేషించింది. ఒక మహిళా కార్మికురాలు రోజుకు రూ.248 పొందుతారు. అదే సమయంలో ఒక పురుష కార్మికుడు రూ.344 అందుకుంటున్నారు.

ఉపాధి హామీ నిర్వీర్యానికి కుట్ర: బి.వెంకట్

కేంద్రంలోని మోడీ సర్కార్ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ విమర్శించారు. అందులో భాగంగా ఉపాధి హామీకి బడ్జెట్ కేటాయింపుల్లో కోత, ఆధార్ ఆధారిత చెల్లింపులు, బయోమెట్రిక్, ఫేస్ అథెంటికేషన్ వంటి చర్యలు తీసుకుంటుందని విమర్శించారు. ఇప్పటికే 2022-23లో 5.18 కోట్ల మంది ఉపాధి కార్మికుల పేర్లు ఉపాధి హామీ నుండి తొలగించబడ్డాయని అన్నారు.

పతంజలి తప్పుడు ప్రకటనలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ : బడా వ్యాపారవేత్త, యోగా గురు రాందేవ్ బాబాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే పతంజలి వ్యాపార ప్రకటనలపై మండిపడింది. కంపెనీ ఉత్పత్తుల ప్రచారం, వాటి సామర్థ్యానికి సంబంధించిన ప్రకటనల విషయంలో కోర్టు ఇది వరకు ఇచ్చిన ఆదేశాలను ఉల్లఘించడంపై రాందేవ్ బాబా, పతంజలి కంపెనీ సీఈఓ బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది. ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) పిటిషన్ దాఖలు చేసింది. గతేడాది నవంబర్‌లో విచారణ జరిపిన న్యాయస్థానం పతంజలిని తీవ్రంగా హెచ్చరించింది. వివిధ రకాల వ్యాధులను నయం చేస్తుందంటూ అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని ఆదేశాలు ఇచ్చింది. లేదంటే కోర్టు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇకపై ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో పతాంజలి కోర్టుకు హామీ ఇచ్చింది. దీన్ని మళ్లీ విస్మరించడంతో ఐఎంఏ కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. కంపెనీ ఉత్పత్తుల ప్రచారం, వాటి సామర్థ్యానికి సంబంధించిన ప్రకటనల విషయంలో కోర్టుకు ఇచ్చిన హామీని ఉల్లంఘించడంపై న్యాయమూర్తులు హిమా కోహ్లీ, అమనుల్లాతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలపాలంటూ రామ్‌దేవ్ బాబాకు, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఆచార్య బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది. ఇతర వైద్య విధానాలపై ప్రభావం చూపేలా ప్రింట్ లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో ఎలాంటి ప్రకటనలూ ఇవ్వొద్దని మరోసారి హెచ్చరించింది. అదే విధంగా ప్రకటనల విషయంలో చూసీ చూడనట్లుగా కేంద్రం వ్యవహరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది.

కుల గణనకు తెలంగాణ సర్కార్ రూ.150 కోట్లు కేటాయించింది

- సుప్రీంకోర్టులో తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్ వాదనలు
- తదుపరి విచారణ ఏప్రిల్ 3 కు వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో కులగణనకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 150 కోట్లు కేటాయించిందని తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్ సుప్రీంకోర్టుకు తెలిపారు. ఈ జనాభా లెక్కలు ఆధారంగా ఆయా వర్గాలకు సంబంధించిన నిర్ణయాలు ఉంటాయన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తమ కులాలను ఓబీసీ జాబితా నుంచి తప్పించారంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ వాయిదా వేసింది. రాష్ట్ర విభజన అనంతరం ఆనాటి తెలంగాణ సర్కార్ కొప్పుల వెలమ, శెట్టి బలిజ సహా దాదాపు 28 వెనకబడిన కులాలు రిజర్వేషన్లను తొలగించింది. ఈ విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నాయంటూ ఆయా వర్గాలకు చెందిన పలువురు 2015లో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇదే వ్యవహారానికి సంబంధించి 2016లో మరికొంత మంది, ఆర్గనైజేషన్స్ పలు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లు మరోసారి మంగళవారం జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరాలేలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందుకొచ్చాయి. తొలుత జస్టిస్ సుధాంశు ధులియా జోక్యం చేసుకొని... ఈ కేసు ఓబీసీలకు సంబంధించినదా? తెలంగాణాకా? ఆంధ్ర ప్రదేకా? అని ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన ఓబీసీల కేసు అని, విభజన తర్వాత పలు కులాలను ఓబీసీల నుంచి తప్పించారని పిటిషనర్ తరఫు అడ్వకేట్ బెంచ్‌కు వివరించారు. తదుపరి విచారణ ఏప్రిల్ 3 కు వాయిదా పడింది.

ఆశయాల సాధనకు సమీక్షించుకోవాలి

రియల్ ఎస్టేట్‌లో ధరల పెరుగుదల అభివృద్ధి కాదు

- ఆముదాల ప్రాసెసింగ్ యూనిట్ గుజరాత్‌కు ఎలా తరలింది..
- స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లులు ఎందుకు మూతపడ్డాయ్
- ద్రవిడియన్ మోడల్ ఆఫ్ డెవలప్‌మెంట్‌ను పరీక్షించాలి
- పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్
- ఓయూలో సోషియాలజీ జాతీయ సదస్సు



నవతెలంగాణ-ఓయూ

ఏ లక్ష్యాలు, ఆశయాల కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించామో.. వాటి సాధనకు తెలంగాణ వాదులు సమీక్షించుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆంధ్రజ్యోతి పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్ ఓయూలో ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 133లో సోషియాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న మూడ్రోజుల జాతీయ సదస్సులో భాగంగా రెండోరోజు మంగళవారం "తెలంగాణ పునర్నిర్మాణం-ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్‌మెంట్ ప్రాస్పెక్ట్" అనే అంశంపై ప్లీనరీ సెషన్ నిర్వహించారు. ఈ సెషన్‌కు ప్రొ.నీలరాములు చైర్మెన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణం అంటే పాత భవనాలు కూల్చి కొత్తవి కట్టడం కాదన్నారు. బంగారు తెలంగాణ అనే భావన ఒక అబద్ధపు ప్రచారమన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న ఉద్యమ సమాజాన్ని రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ వదిలి వేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ఆకాంక్షలు, అభివృద్ధి కోసం ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. పునర్నిర్మాణం అనే భావనలో ప్రధానమైనవి సామాజిక తెలంగాణ, ప్రజాస్వామిక తెలంగాణ అని వివరించారు. సామాజిక సమానత్వంతోపాటు అభివృద్ధిలో వివిధ వర్గాల ప్రజల, వివిధ రంగాల వ్యక్తుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీకే కాకుండా కాంగ్రెస్ పార్టీ కూడా ఒక అభివృద్ధి విధానం లేదన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ధరలు పెరగడం అభివృద్ధి కాదన్నారు. తెలంగాణలో పెట్టే పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు దక్కాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒకసారి తమిళనాడు ద్రవిడియన్ మోడల్ ఆఫ్ డెవలప్‌మెంట్‌ను పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో మానవ వనరులను ఉపయోగించుకోవాలని, ప్రతిభకు తగిన అవకాశాలు దక్కాలని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే పార్టీల ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నాయో చూసి ఇతర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. ఆముదాల పంట దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నా. ఆ పంట ప్రాసెసింగ్ యూనిట్ రాష్ట్రానికి రాకుండా గుజరాత్ రాష్ట్రానికి ఎందుకు తరలి వెళ్లిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కందులు పండించిన రైతులకు లాభాలు దక్కడం లేదని.. దీనికి కారకులు ఎవరని ప్రశ్నించారు. పత్తి పంట అధికంగా ఉత్పత్తి అవుతున్నప్పటికీ రాష్ట్రంలో స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లులు ఎందుకు మూతపడ్డాయని నిలదీశారు. ఇప్పుడు పెద్దగా చేపట్టాల్సిన ప్రాజెక్టులేమీ లేనందువల్లే రాజకీయ ఆదాయాల కోసమే సీఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రాజెక్టు గురించి ప్రాధాన్యత అంశంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఉమ్మడి రాష్ట్రంలో మూతపడిన అజంజాహీ, సిర్పూర్ కాగజ్‌నగర్ మిల్లులను పునరుద్ధరించడం అంటే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానాలను వ్యతిరేకించడమే అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కూడా అనుకున్నవి చేపట్టవచ్చన్నారు. 20 లక్షల మంది నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని చెప్పారు. ఈ ప్లీనరీ సెషన్‌లో పొలిటికల్ సైన్స్ ఎమినెంట్ ప్రొ. కె.శ్రీనివాసులు, ఇక్ ఫై యూనివర్సిటీ ప్రొ.కోటిరెడ్డి, ప్రొ.గంటా చక్రపాణి ప్రసంగించారు. జాతీయ సదస్సు డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చింతా గణేష్, సోషియాలజీ బీఓఎస్ చైర్మెన్ ప్రొ.పి.విష్ణుదేవ్, జాతీయ సదస్సు కో డైరెక్టర్ డాక్టర్ బినవేని రామ్ షఫర్డ్ పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

బిజినెస్

వచ్చే ఏడాది భారత మార్కెట్లోకి స్కోడా కొత్త ఎస్‌యూవీ కారు



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది ప్రథమార్థంలో భారత్‌లో తన కాంపాక్ట్ ఎస్‌యూవీని విడుదల చేయనున్నట్టు లగ్జరీ కార్ల తయారీ కంపెనీ స్కోడా ఆటో వెల్లడించింది. దీనికి వినియోగదారుల నుంచి పేరు ప్రతిపాదనలను స్వీకరిస్తున్నట్టు తెలిపింది. ఆ పేరు కచ్చితంగా కెతో ప్రారంభమై.. క్యూతో ముగియాలని సూచించింది. దీంతో భారత్‌లో 2026 నాటికి లక్ష యూనిట్ల అమ్మకాలను చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగెన్ ఇండియా (ఎస్‌ఏవీడబ్ల్యూఐపీఎల్) ఎండీ, సీఈఓ పియూష్ అరోరా తెలిపారు.

డెంగ్యూ వ్యాక్సిన్ తయారీలోకి బీఈ

జపనీస్ తకెడతో భాగస్వామ్యం

ఏడాదికి 5 కోట్ల డోసుల ఉత్పత్తి



నవతెలంగాణ - హైదరాబాద్

బయోలాజికల్ ఇ (బీఈ) డెంగ్యూ వ్యాక్సిన్ ఉత్పత్తిలోకి ప్రవేశిస్తున్నట్టు ప్రకటించింది. జపనీస్ ఔషధ ఉత్పత్తుల కంపెనీ తకెడతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాక్సిన్లను తయారు చేయనున్నట్టు తెలిపింది. తొలుత ఏడాదికి 5 కోట్ల డోసులను ఉత్పత్తి చేయనుంది. 2030 నాటికి ఏడాదికి 10 కోట్ల డోసుల ఉత్పత్తిని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐడిటి బయోలాజిక జీఎంబిహెచ్ భాగస్వామ్యంతో తకెడ ప్రస్తుతం జర్మనీలోని ప్లాంట్‌లో వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుంది. తకెడా ప్రస్తుతం 'క్యూడెంగ' పేరుతో డెంగ్యూ వ్యాక్సిన్లను అభివృద్ధి చేస్తోంది. దీనికి ప్రపంచంలోని 30 దేశాల్లో అనుమతి ఉంది. యూరప్, బ్రిటన్, ఇండోనేసియా, థాయిలాండ్ తదితర దేశాల్లోని ప్రయివేటు మార్కెట్‌లో పిల్లలకు, పెద్దలకు ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. అర్జెంటినా, బ్రెజిల్‌లో ప్రభుత్వాలు ఈ వ్యాక్సిన్‌ను అందిస్తున్నాయి. 0.5 ఎంఎల్ కలిగిన ఈ డోస్‌ను మూడు నెలల్లో రెండు సార్లు తీసుకోవాల్సి ఉంటుంది.

"సంక్లిష్టమైన వ్యాక్సిన్‌ల తయారీ ప్రపంచంలోనే బలమైన భాగస్వాములను ఆకర్షించే ఒక ఇన్‌స్టిట్యూట్‌ను సృష్టించడం మేము అదృష్టంగా భావిస్తున్నాము. అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును ఇవ్వాలనే మా లక్ష్యానికి ఇది నిదర్శనం." అని బిఇ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా దాట్ల పేర్కొన్నారు.

"డెంగ్యూ నివారణకు తకెడ దీర్ఘకాల లక్ష్యంలో భాగంగా ప్రమాదంలో ఉన్న వారికి విస్తృతంగా టిఎకె-003 వ్యాధి నిరోధక టీకాలను అందుబాటులో ఉంచాలని నిర్దేశించుకున్నాం. తద్వారా రోగులు వ్యాధి నిరోధకత ప్రయోజనం పొందే అవకాశం ఉంది. గతేడాది మేము ప్రయివేటు మార్కెట్‌లలో విజయవంతంగా దీనిని అందుబాటులోకి తీసుకువచ్చాము. ఇప్పుడు కొన్ని పబ్లిక్ ప్రోగ్రామ్‌లలో అందుబాటులోకి తీసుకువచ్చాము. మరింత విస్తృత ప్రజారోగ్య ప్రభావానికి మద్దతు ఇవ్వడానికి వివిధ భాగస్వాములతో కలిసి పని చేస్తున్నాము." అని తకెడ గ్లోబల్ వ్యాక్సిన్ బిజినెస్ యూనిట్ ప్రెసిడెంట్ గ్యారీ దుబిన్ పేర్కొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై ఎస్ఎల్‌బీసీ వాకథాన్

హైదరాబాద్ : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా స్టేట్ లేవల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్‌బీసీ) తెలంగాణ మంగళవారం '2కె వాకథాన్'ను నిర్వహించింది. ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్‌లో ఉదయం 7 గంటలకు ఈ పరుగు సాగింది. ఇందులో ఆర్‌బీఐ, వివిధ బ్యాంక్‌లకు సంబంధించిన 400 మంది అధికారులు, ఉద్యోగులు సహా ఓయూ విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్‌బిఐ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ కె నిఖిలా, ఎస్‌బీఐ హైదరాబాద్ సీజీఎం రాజేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రన్నర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచారు.

మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ బుక్4 సిరీస్

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ మార్కెట్లోకి గెలాక్సీ బుక్4 ప్రో 360, బుక్4 ప్రో, బుక్4 360తో కూడిన పీసీ లైనప్ సీరిస్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు ప్రకటించింది. భారత్‌లో వీటి అమ్మకాలను ప్రారంభించినట్లు పేర్కొంది. ఈ సీరిస్‌ను కొత్త ఇంటెలిజెంట్ ప్రాసెసర్, ఇంటరాక్టివ్ డిస్‌ప్లేతో తెచ్చినట్లు తెలిపింది. వీటి ధరల శ్రేణిని రూ.1,63,990 నుంచి రూ.1, 1,14,990గా నిర్ణయించినట్టు పేర్కొంది.

శాస్త్రీయ మూలాలకు ముప్పు

- శాస్త్రవేత్తల ఆందోళన

న్యూఢిల్లీ : భారతీయ శాస్త్ర, విద్యా మూలాలకు ఓ పద్ధతి ప్రకారం ముప్పు ఏర్పడుతోందని పలువురు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్రీయ దృక్పథంతో నిమిత్తం లేకుండా కుహనా సైన్స్‌ను ముందుకు తీసుకొస్తున్నారని, శాస్త్రీయ పరిశోధనలకు నిధుల కేటాయింపును తగ్గిస్తున్నారని, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికే ఆచరణలో ఉన్న శాస్త్రీయ సూత్రాలు, ఆధారాలతో కూడిన పరిశోధనలను సంస్థాగతంగా అటకెక్కిస్తున్నారని, నిరూపణ కాని పద్ధతులు, పరిష్కారాలను ముందుకు తెచ్చి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని 12 మంది సభ్యులతో కూడిన బృందం విమర్శించింది.ఇటువంటి చర్యల కారణంగా సైన్స్‌పై ప్రజల్లో నమ్మకం సడలిపోతుందని శాస్త్రవేత్తలు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రమాదం వాటిల్లుతుందని, దేశీయ శాస్త్ర సమాజం విశ్వసనీయత కోల్పోతుందని వివరించారు. సైన్స్, విద్యా సంస్థల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న ధోరణులపై వారంతా చర్చించారు. ఆధారాలతో కూడిన కారణాలు, కీలకమైన ఆలోచనలపై దాడి జరుగుతోందని శాస్త్రవేత్తల బృందంలోని డి.రఘునందన్ చెప్పారు. ఆధారానికి ప్రాధాన్యత లేనప్పుడు విధానాలు, ప్రకటనలకు మద్దతుగా సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉండదని, ఆధారాలు లేని విషయాలను మనం అంగీకరించాల్సి వస్తుందని ఆయన అన్నారు. రెండు సంవత్సరాల క్రితం కోవిడ్ సమయంలో చోటుచేసుకున్న మరణాలపై వివిధ పరిశోధనా సంస్థలు అందించిన అంచనాలను సవాలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను ఆయన గుర్తు చేశారు. ఈ సంస్థల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఉన్నదని తెలిపారు. దేశంలో పాఠశాల సిలబస్‌లో చేస్తున్న మార్పులు శాస్త్రీయ విద్య నాణ్యత, కచ్చితత్వంపై ఆందోళనలు రేకెత్తిస్తున్నాయని శాస్త్రవేత్తల బృందం ఆ ప్రకటనలో తెలిపింది. ఈ మార్పులు దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని వివరించింది.

పెరుగుతున్న ద్వేషం

ఈ ప్రసంగాల్లో రోజు రోజుకు పెరుగుదల

- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 75 శాతం ఘటనలు
- ద్వేషపూరిత సంఘటనల పేరుతో రూపొందించిన నివేదిక

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో ద్వేషపూరిత ప్రసంగాలు పెరుగుతున్నాయని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 75 శాతం ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు చోటు చేసుకున్నాయని ఇండియా హేట్ ల్యాబ్ స్పష్టం చేసింది. 2023లో దేశంలోని మతపరమైన మైనారిటీలకు వ్యతిరేకంగా ద్వేషపూరిత ప్రసంగాలను డాక్యుమెంట్ చేసే వాషింగ్టన్ డిసి ఆధారిత గ్రూప్ ఇండియా హేట్ ల్యాబ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశంలో ముస్లింలను లక్ష్యంగా చేసుకున్న 668 ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు నమోదయ్యాయి. 2023 ప్రథమార్థంలో 255 సంఘటనలు చోటుచేసుకోగా, ద్వితీయార్థంలో ఈ సంఖ్య 62 శాతానికి వృద్ధి చెంది 413కు పెరిగిందని, దేశంలో ద్వేషపూరిత సంఘటనల పేరుతో రూపొందించిన నివేదిక పేర్కొంది.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే 75 శాతం

దాదాపు 75 శాతం సంఘటనలు (498) బీజేపీ పాలిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు (బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్నాయి), ఢిల్లీలో (పోలీసులు, ప్రజా శాంతిభద్రతలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తాయి) జరిగాయి. 36 శాతం (239) సంఘటనలు ముస్లింలపై ప్రత్యక్ష హింసాకాండను ప్రేరేపించేవిగా ఉన్నాయి. అయితే, 63 శాతం (420) కుట్ర సిద్ధాంతాలు, ప్రధానంగా లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్, హలాల్ జిహాద్, జనాభా జిహాద్‌లకు సంబంధించినవిగా ఉన్నాయి. దాదాపు 25 శాతం (169) మంది ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకుని ప్రసంగాలు చేశారు.

ఎన్నికల సమయంలో గరిష్ఠ స్థాయికి విద్వేష ప్రసంగాలు

రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న సమయం ఆగస్టు నుండి నవంబర్ మధ్య కాలంలో ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయని నివేదిక పేర్కొంది. మహారాష్ట్ర (118), ఉత్తరప్రదేశ్ (104), మధ్యప్రదేశ్ (65), రాజస్థాన్ (64), హర్యానా (48), ఉత్తరాఖండ్ (41), కర్నాటక (40), గుజరాత్ (31), ఛత్తీస్‌గఢ్ (21), బీహార్ (18) రాష్ట్రాలు అత్యధిక సంఖ్యలో ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలకు సంబంధించి మొదటి పది స్థానాల్లో ఉన్నాయి.

బీజేపీ పాలిత, బీజేపీయేతర రాష్ట్రాల మధ్య గణనీయ వ్యత్యాసం

బీజేపీ పాలిత రాష్ట్రాలు, బీజేపీయేతర రాష్ట్రాల మధ్య ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలలో "గణనీయమైన పరిమాణాత్మక వ్యత్యాసాల"తో పాటు, బీజేపీ పాలిత, బీజేపీయేతర పాలిత రాష్ట్రాల మధ్య "ద్వేషపూరిత ప్రసంగం కంటెంట్‌లో తీవ్రమైన వ్యత్యాసాలను" నివేదిక స్పష్టం చేసింది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రమాదకర ప్రసంగాల సందర్భాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటూ, హింసకు ప్రత్యక్ష పిలుపులతో కూడిన అన్ని సంఘటనలలో 78 శాతం బీజేపీ పాలిత రాష్ట్రాలు, భూభాగాల్లోనే జరిగినట్లు నివేదిక పేర్కొంది. అలాగే, ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన విద్వేషపూరిత ప్రసంగాల్లో 78 శాతం బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే నమోదయ్యాయి.

బీజేపీయేతర రాష్ట్రాల్లోనూ బీజేపీ నేతల ద్వేషపూరిత ప్రసంగాలు

ఆసక్తికరంగా బీజేపీయేతర రాష్ట్రాల్లో కూడా ద్వేషపూరిత ప్రసంగ సంఘటనల్లో బీజేపీ నేతలే పాల్గొన్నారని నివేదిక పేర్కొంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేవలం 10.6 శాతం సంఘటనలు మాత్రమే బీజేపీ నేతలకు సంబంధించినవిగా ఉన్నాయని, అయితే ఈ సంఖ్య 27.6 శాతానికి పెరిగిందని తెలిపింది. మిగిలిన ప్రసంగాలు వివిధ సంఘాల నేతలు చేస్తారని పేర్కొంది. "బీజేపీ ద్వేషపూరిత ప్రసంగాల ద్వారా బీజేపీయేతర రాష్ట్రాలలో ప్రవేశించడానికి బీజేపీ ప్రయత్నిస్తుంది" అని తెలిపింది.

సంఘ్ పరివార్ అనుబంధ సంఘాలే ద్వేషపూరిత ప్రసంగాలకు కారణం

ఇటువంటి విద్వేషపూరిత ప్రసంగాల వెనుక ఉన్న సంఘాల విషయానికొస్తే, డాక్యుమెంట్ చేయబడిన సంఘటనలలో 32 శాతం (126) విశ్వహిందూ పరిషత్ (విహెచ్ పి), బజరంగ్ దళ్ నిర్వహించాయి. "ఎన్నికల ర్యాలీల సందర్భంలో తరచుగా 50 విద్వేషపూరిత ప్రసంగ కార్యక్రమాలను నిర్వహించడానికి బీజేపీయే బాధ్యత వహిస్తుంది" అని నివేదిక పేర్కొంది. మొత్తం మీద, సంఘ్ పరివార్‌తో అనుబంధించబడిన సంఘాలు 307 విద్వేష పూరిత ప్రసంగాల సంఘటనలకు కారణమయ్యాయి. 2023లో జరిగిన మొత్తం ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలలో 46 శాతం జరిగాయి. ఈ నివేదిక ఇటీవలి ట్రెండ్‌ను కూడా వివరించింది. "గో రక్షా దళ్ వంటి గోవుల సంరక్షణ సంఘాలు, క్రమం తప్పకుండా ద్వేషపూరిత ప్రసంగంలో పాల్గొంటాయి" అని తెలిపింది.

ఎనిమిది మందే అత్యధిక విద్వేష ప్రసంగాలు

"గణనీయ సంఖ్యలో ద్వేషపూరిత ప్రసంగ సంఘటనల్లో (15 శాతం) బీజేపీకి అనుబంధంగా ఉన్న నాయకులు ఉన్నారు. ద్వేషపూరిత ప్రసంగాన్ని ప్రచారం చేయడంలో హిందూ మత పెద్దల ప్రమేయం ఉంది" అని తెలిపింది. "146 ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలకు (డాక్యుమెంట్ చేయబడిన మొత్తం 22 శాతం ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు) కేవలం ఐదుగురే కారణం. బీజేపీ ఎమ్మెల్యేలు టి. రాజా సింగ్, నితీష్ రాణే, అంతర్రాష్ట్రీయ హిందూ పరిషత్ (ఎహెచ్‌పి) చీఫ్ ప్రవీణ్ తొగాడియా, తీవ్రవాద ప్రభావశీలి కాజల్ శింగల, సుదర్శన్‌ట్ న్యూస్ యజమాని సురేష్ చవాన్కే, హిందూ మత పెద్దలు యతి నర్సింహానంద్, కాళీచరణ్ మహారాజ్, సాధ్వి సరస్వతి మిశ్రా వంటి ఎనిమిది మందే చాలా ద్వేషపూరిత ప్రసంగాలు చేశారు" అని నివేదిక పేర్కొంది.

ముస్లిం వ్యతిరేక ద్వేషాన్ని పెంచడానికి ...

"ముస్లిం వ్యతిరేక ద్వేషాన్ని పెంపొందించడానికి" ఇజ్రాయిల్-గాజా యుద్ధాన్ని ఉపయోగించినట్లు కూడా నివేదిక పేర్కొంది. 2023 అక్టోబర్ 7-డిసెంబర్ 31 మధ్య జరిగిన 193 ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలలో 41 (21 శాతం) యుద్ధాన్ని భారతీయ ముస్లింల పట్ల భయాన్ని, శత్రుత్వాన్ని పెంచడానికి ఉపయోగించారు. ముస్లింలు స్వాభావికంగా హింసాత్మకంగా ఉంటారని, అందువల్ల వారి నుంచి హిందువులకు ముప్పు పొంచి ఉందని హిందూ తీవ్రవాద నాయకులు దూషించారు" అని పేర్కొంది. ద్వేషపూరిత ప్రసంగం, హింస మధ్య అవినాభావ సంబంధం ఉందని తెలిపింది. ముఖ్యంగా 2023 జులైలో హర్యానాలోని నుహ్‌లో, 2023 జూన్ లో మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో జరిగిన హింస ఉదాహరణలుగా పేర్కొంది. "దేశంలో ప్రజా క్షేత్రంలో పెరుగుతున్న పోలరైజేషన్, ద్వేషపూరిత కొత్త వ్యవస్థాపకులు ఉద్భవిస్తున్నారు. ఇప్పటికే స్థాపించి ఉన్న ఇతర కొత్త సంఘాలు సహకరిస్తున్నాయి. మైనారిటీ ద్వేషం, ఎజెండాను ముందుకు తెస్తున్నారు. అదే సమయంలో యథాతథ స్థితిని సవాలు చేస్తూ, ఒకరినొకరు అధిగమించడానికి ప్రయత్నిస్తున్నారు" అని నివేదిక పేర్కొంది.

ప్రతిస్పందన అదే స్థాయిలో ఉంటుంది

- పశ్చిమ దేశాలకు రష్యా హెచ్చరిక




మాస్కో : ఘనీభవింపజేసిన రష్యన్ ఆస్తులను కైవశం చేసుకోవటం అంటూ జరిగితే రష్యా ప్రతిస్పందన కూడా అదే స్థాయిలో ఉంటుందని రష్యా ఆర్థిక మంత్రి అన్‌టన్ సిల్యూనోవ్ పశ్చిమ దేశాలను హెచ్చరించారు. ఓ వార్తా సంస్థకు ఆయన సోమవారం ఇంటర్వ్యూ ఇచ్చారు. పశ్చిమ దేశాలకూ ఇప్పటికీ రష్యాలో ఆస్తులు ఉన్నాయనీ, ఆయా దేశాల్లో ఘనీభవింపజేసిన రష్యా ఆస్తులను కైవశం చేసుకోవటమంటూ జరిగితే వాళ్ళ ఆస్తులకు కూడా అదే గతి పడుతుందని ఆయన అన్నారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌లో యుద్ధం మొదలయ్యాక రష్యా సెంట్రల్ బ్యాంకుకు చెందిన 300బిల్లియన్ల ఆస్తులను రష్యాకు తరలించకుండా పశ్చిమ దేశాలు అడ్డుకున్నాయి. ఈ ఆస్తులను కైవశం చేసుకుని, వీటిని ఉక్రెయిన్‌కు సహాయంగా అందించాలని అమెరికా, బ్రిటన్‌లు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంలో యూరోపియన్ యూనియన్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.

ఈ ఆస్తులను కైవశం చేసుకునే బదులుగా యూరో క్లియర్ క్లియరింగ్ హౌస్‌లో చిక్కుబడిపోయిన రష్యా ఆస్తులపైన వచ్చే వడ్డీని ఉక్రెయిన్‌కు అందించాలని యూరోపియన్ యూనియన్ భావిస్తోంది. రష్యా ఆస్తులను పూర్తిగా కైవశం చేసుకుంటే అది పశ్చిమ దేశాల ఫైనాన్షియల్ వ్యవస్థ పైనుండే విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని, యూరో కరెన్సీపైన నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని అనేక యూరోపియన్ దేశాలు హెచ్చరిస్తున్నాయి.

రష్యాలో పశ్చిమ దేశాల ఆస్తుల గురించి రష్యా ఆర్థిక మంత్రి అన్‌టన్ సిల్యూనోవ్ వివరించనప్పటికీ అవి స్థూలంగా విదేశాల్లో ఘనీభవింపజేసిన రష్యా ఆస్తులకు సమానంగా ఉంటాయని ఆర్‌ఐఏ నొవోస్తి వార్తాసంస్థ లెక్కగట్టింది. రష్యా ఆర్థిక వ్యవస్థలో యూరోపియన్ యూనియన్, జీ 7, ఆస్ట్రేలియా, స్విట్జర్‌లాండ్ పెట్టిన ప్రత్యక్ష పెట్టుబడులు 2022 చివరకల్లా 288 బిల్లియన్లదాకా ఉంటాయని ఈ వార్తాసంస్థ గత నెల్లో విడుదల చేసిన ఒక రిపోర్ట్‌లో పేర్కొంది

బ్రస్సెల్స్‌లో రైతులపై భాష్పవాయు ప్రయోగం



బ్రస్సెల్స్ : బ్రస్సెల్స్‌లోని యూరోపియన్ కౌన్సిల్ ప్రధాన కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న రైతులపై పోలీసులు సోమవారం బాష్పవాయువు ప్రయోగించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉక్రెయిన్ నుంచి చౌకగా దిగుమతయ్యే ఆహార ధాన్యాల కారణంగా తమ వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గిపోతున్నాయని రైతులు నిరసన తెలుపుతున్నారు. తమకు యూరోపియన్ యూనియన్ మరింత మద్దతు అందించాలని డిమాండ్ చేస్తూ రైతులు యూరోపియన్ యూనియన్ ప్రధాన కార్యాలయాన్ని తమ ట్రాక్టర్లతో ముట్టడించారు. వారిని చెదరగొట్టటానికి పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించారు.

మంత్రులు సమావేశమైన భవనాన్ని వందలాది ట్రాక్టర్లతో ముట్టడించటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రైతులు తమ ట్రాక్టర్ల పాత టైర్లను గుట్టలుగా పేర్చి నిప్పంటించారు.

యూరోపియన్ యూనియన్ వ్యవసాయ మంత్రులు సమావేశమై వ్యవసాయ క్షేత్రాల తనిఖీల గురించి, చిన్న వ్యవసాయ క్షేత్రాలకు పర్యావరణ అనుమతుల విషయంలో రాయితీలను ఇవ్వటంపై చర్చలు జరుపుతున్న సమయంలో ఈ నిరసనలు వెల్లువెత్తాయి. ఈ మధ్యకాలంలో బ్రస్సెల్స్‌లో రైతులు నిరసన ప్రదర్శన చేయటం ఇది రెండోసారి.

ఏ నేరాన్నైనా దర్యాప్తు చేసే అధికారం

ఈడీకి వుందా?

సుప్రీం కోర్టును కోరిన తమిళనాడు ప్రభుత్వం

న్యూఢిల్లీ : దేశంలో ఏ నేరాన్నైనా దర్యాప్తు చేసే అధికారం కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడికి వుందా లేదా అనేది స్పష్టం చేయాల్సిందిగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. 'అక్రమంగా' ఇసుక మైనింగ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తుకు సహకరించకుండా సుప్రీం కోర్టు పదే పదే నిరాకరించిన నేపథ్యంలో ఈ ప్రశ్న ఎదురైంది.

తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, అమిత్ ఆనంద్ తివారీలు జస్టిస్ బేలా త్రివేది, పంకజ్ మిథాల్‌లతో కూడిన బెంచ్ ముందు తమ వాదనలు వినిపించారు. ఇసుక తవ్వకాలపై దర్యాప్తు చేసేందుకు మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద ఇడికి ఎలాంటి అధికారం లేదని వారు తెలిపారు.

పిఎంఎల్‌ఎ కింద ఐదుగురు జిల్లా కలెక్టర్లకు ఇడి సమన్లు జారీ చేయలేదని అన్నారు. పైగా వారి ఆధార్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఇసుక తవ్వకాల ప్రదేశాల జాబితా, జిపిఎస్ వివరాలు వంటివన్నీ కూడా వారితో పాటు తీసుకురమ్మని కోరడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఇసుక తవ్వకాలనేది పిఎంఎల్‌ఎ కింద నమోదైన నేరాల జాబితాలో లేదని సిబల్ పేర్కొన్నారు. అదీకాక, ఇసుక తవ్వకాల వ్యవహారంలో ఎఫ్‌ఐఆర్‌లు దాఖలైంది తంజావూరు, దిండిగల్, తేని, తూత్తుకుడి జిల్లాల్లోనని, కానీ ఇడి మాత్రం వెల్లూరు, అరియలూరు, కరూరు, తిరుచ్చి జిల్లా కలెక్టర్లకు సమన్లు జారీ చేసిందని చెప్పారు.

ఈ నేరాలపై ఇడి దర్యాప్తు చేయడానికి మీ అధికారులు సాయపడాలని జస్టిస్ మిథాల్, సిబల్‌ను కోరారు. అదే గనుక అయితే, దేశంలో ఏ నేరాన్నైనా ఇడి దర్యాప్తు చేయవచ్చని మీరు చెప్పాలని సిబల్ కోరారు. రాష్ట్రాలకు సహకరించాల్సింది ఇడి అని ఆయన స్పష్టం చేస్తూ పిఎంఎల్‌ఎ సెక్షన్ 66(2)ను ఉదహరించారు. 'ఏ నేరాన్నైనా ఇడి దర్యాప్తు చేస్తూ వుంటే ఆ క్రమంలో ఏదైనా నేరం జరిగిందన్న సమాచారాన్ని కనుగొంటే వెంటనే అందుకు సంబంధించిన పత్రాలను, సమాచారాన్ని రాష్ట్ర దర్యాప్తు సంస్థలకు పంపించాల్సి వుంటుంది. అదీ జరగాల్సిన తీరు." అని సిబల్ వాదించారు.

ఇడి తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు మాట్లాడుతూ, తమకు నచ్చినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ వ్యవహరించాలని తమిళనాడు ప్రభుత్వం కోరుకుంటోందని అన్నారు. నిందితుల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందన్నారు. జిల్లా కలెక్టర్లకు జారీ చేసిన సమన్ల అమల్లో గతేడాది నవంబరులో స్టే సంపాదించడానికి మద్రాసు హైకోర్టుకు వెళ్లడం ద్వారా సమాఖ్యవాదం స్ఫూర్తి, భావనకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు.

మార్చి 2 నుంచి మధ్యప్రదేశ్‌లో భారత్ జోడో యాత్ర

భోపాల్ : కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో సాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర మార్చి 2న మధ్యప్రదేశ్‌లో ప్రవేశించనుంది. మార్చి 6 వరకూ మధ్యప్రదేశ్‌లో జరగనుందని ఆ రాష్ట్రానికి చెందిన పార్టీ నాయకులు మంగళవారం వెల్లడించారు. రోడ్‌షో ద్వారా మోరెనా జిల్లాలోని పిప్రాయి గుండా రాష్ట్రంలోకి యాత్ర ప్రవేశిస్తుందని పిసిసి ఉపాధ్యక్షులు రాజీవ్ సింగ్ తెలిపారు. రోడ్ షోలు, బహిరంగ సభల్లో రాహుల్ పాల్గొంటారని వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లో ఈ యాత్ర ముగిసిన తరువాత అంటే మార్చి 7న గుజరాత్‌లో ప్రవేశిస్తుంది. మణిపూర్ నుంచి ముంబయి వరకూ జరుగుతున్న ఈ యాత్ర జనవరి 14న ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ యాత్ర ఉత్తరప్రదేశ్‌లో జరుగుతోంది.

నైలునదిలో బోటు మునిగి 19మంది దినసరి కూలీలు మృతి

కైరో (ఈజిప్టు) : నైలు నదిలో ఫెర్రీ బోటు మునిగి 19మంది దినసరి కూలీలు మృతి చెందారు. ఈ విషాద ఘటన ఈజిప్టు రాజధాని కైరో శివార్లలో గిజాలోని మోనాత్ ఎల్ కాంటేర్ పట్టణంలో జరిగింది. కూలీలంతా ఓ నిర్మాణ సైట్‌లో పనికి వెళుతున్నారు. కాగా ఈ ప్రమాదం నుంచి బయటపడినవారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చనిపోయినవారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 2 లక్షల ఈజిప్టియన్ పౌండ్లు, గాయపడ్డ ఐదుగురికి ఒక్కొక్కరికి 20 వేల పౌండ్ల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది. ఎగువ ఈజిప్ట్‌లోని నైలు నది డెల్టాలో ప్రజలు ఎక్కు వగా తమ రోజు వారి పనుల కోసం ఫెర్రీ బోట్లలోనే ప్రయాణి స్తుంటారు. నిర్వహణా లోపాల కారణంగా ఈజిప్టు లో తరచూ రోడ్డు, రైలు, బోటు ప్రమాదాలు జరుగుతూ వుంటాయి.

వైద్యారోగ్యశాఖలో డూప్లి'కేటుగాళ్లు'..!

- నకిలీ ధృవీకరణ పత్రాలతో విధులు
- వైకల్యం లేకున్నా హ్యాండిక్యాప్డ్ సర్టిఫికేట్
- విషయం బయటకు రావడంతో లాంగ్ లీవ్.. విచారణకూ గైర్హాజరు
- రూ.లక్షల లంచంతో నిందితునికి గత డీఎంహెచ్‌వో అండ?
- నిందితునికి కొమ్ముకాస్తూ సెక్షన్ ఇన్‌చార్జికి వేధింపులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / ఖమ్మం

ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖ కొద్దిరోజులుగా అబాసుపాలవుతోంది. ఏండ్లుగా పేరుకుపోయిన అనేక సమస్యలు, అవినీతి ఆరోపణలు, అక్రమ డిప్యూటేషన్లు, నకి'లీలలు' ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుండటంతో 'కుంటి'సాకులు చూపుతూ తప్పించుకునే యత్నాలు సాగుతున్నాయి. శాఖ బాధ్యతలు చూడాల్సిన అధికారి సెలవు పొడగించుకుంటూ వెళ్తుండటం అనుమానాలకు తావిస్తోంది.

రెగ్యులర్ డీఎంహెచ్‌వోకు వివరణల ఉచ్చు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్య ఆరోగ్యశాఖపై దృష్టి సారించడంతో లోటుపాట్లు వెలుగు చూస్తున్నాయి. వీటిపై వివరణ ఇవ్వాల్సిందిగా ముగ్గురు మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ జిల్లా రెగ్యులర్ అధికారి మాలతికి సూచించారు. కానీ ఆమె అవేవీ పట్టించుకోకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర సభ సందర్భంగా తన కాలుకు ఫ్రాక్చర్ అయిందనే పేరుతో సెలవులో ఉంటూనే తన శాఖ పరిధిలో నడిపించాల్సిందంతా నడిపిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కానీ మంత్రులు కోరిన వివరణలు మాత్రం ఇవ్వట్లేదని తెలుస్తోంది. ఒక్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డే 17కు పైగా వివరణలు ఆమె నుంచి ఆశించినట్టు సమాచారం. సెలవులో ఉన్నాననే పేరుతో ఏ ఒక్కదానికీ ఆమె సమాధానం ఇవ్వలేదని సమాచారం. నవంబర్ నెలలో రిటైర్‌మెంట్ ఉన్న రెగ్యులర్ డీఎంహెచ్‌వో తన మెడకు ఉచ్చుబిగుసుకోకుండా జాగ్రత్తలో భాగంగా సెలవులో ఉన్నా గతంలో ఆమె చేసిన తప్పిదాలు వీడని నీడలా వెంటాడుతున్నాయని చెప్పవచ్చు. దీనిలోనే ఒకటిగా డూప్లికేట్ సర్టిఫికెట్లతో ఉద్యోగ విధుల వ్యవహారమని వైద్యారోగ్యశాఖ సిబ్బంది చర్చించుకుంటున్నారు.

డూప్లి'కేటు' వ్యవహారం..

'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు 2014లో ఓ వ్యక్తి ఎలాంటి వైకల్యం లేకున్నా 73శాతం వికలాంగుడిగా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి నుంచి సర్టిఫికెట్ పొందాడు. 2018 జూన్‌లో ఆయన ఆ ధ్రువీకరణ పత్రం ఆధారంగా హ్యాండిక్యాప్డ్ కోటాలో డీఎంఅండ్‌హెచ్‌వో ఆఫీసులో హెల్త్ అసిస్టెంట్‌గా జాయినయ్యాడు. నాటి నుంచి నేటి వరకు డబ్బులిచ్చి పై అధికారులను మేనేజ్ చేస్తూ తన వైకల్యం



విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నాడు. రూ.3వేల వైకల్యం అలవెన్స్ కోసం అతను ఇటీవల దరఖాస్తు చేశాడు. ఈ నేపథ్యంలో దీనిపై పరిశీలన చేయాల్సిందిగా సంబంధిత సెక్షన్ ఇన్‌చార్జిని డీఎంహెచ్‌వో మాలతి ఆదేశించారు. విచారణలో భాగంగా సెక్షన్ ఇన్‌చార్జి వైకల్యానికి సంబంధించిన సర్టిఫికెట్లు సమర్పించాలని అక్టోబర్ 2023లో నోటీసిచ్చారు. నాటి నుంచి సెలవుపై వెళ్లిన అతను తిరిగి విధుల్లోకి రాకపోగా సెక్షన్ ఇన్‌చార్జిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వస్తున్నాడు. సోషల్ మీడియాలోనూ ఆమెను వేధిస్తూ తప్పుడు పోస్టులు పెట్టినట్టు తెలుస్తోంది.

ఈ వ్యవహారాన్ని అడ్డుపెట్టుకుని డీఎంహెచ్‌వో రూ.లక్షలు అతని నుంచి లంచంగా తీసుకున్నట్టు ఆరోపణలున్నాయి. డీఎంహెచ్‌వో సైతం డిప్యూటేషన్లు బ్యాన్ ఉన్నా సెక్షన్ ఇన్‌చార్జికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఇష్టారాజ్యంగా డిప్యూట్ చేస్తున్నారని తెలుస్తోంది. పైపెచ్చు ఎవరిపైనైతే ఆరోపణలు వచ్చాయో ఆయన భార్యతో సెక్షన్ ఇన్‌చార్జిపై ఫిర్యాదు చేయించారని సమాచారం. దీన్ని అడ్డుపెట్టుకుని 'కంప్లైంట్ వచ్చింది కాబట్టి దానిపై స్పష్టత వచ్చేంత వరకు సెక్షన్ ఇన్‌చార్జి (క్లర్క్)గా మీరు ఇక్కడ కొనసాగే అవకాశం లేదనే' పేరుతో ఇష్టానుసారం డిప్యూటేషన్ ఇస్తూ వస్తున్నారని తెలిసింది. ఇప్పటికీ రెండు పర్యాయాలు విచారణకు పిలిచినా హెల్త్ అసిస్టెంట్ (ప్రస్తుతం హెల్త్ సూపర్‌వైజర్) విచారణకు హాజరుకాలేదు. కానీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తిరిగి ఈనెల 28వ తేదీ మూడో (చివరి)సారి విచారణకు హాజరుకావాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు నోటీసులు పంపించారని సమాచారం. వైకల్యం ఉన్న వ్యక్తి ద్విచక్రవాహనంపై కార్యాలయానికి వస్తున్నా.. ఎలాంటి కృత్రిమ కాలువంటివేవీ లేకుండా విధులు నిర్వహిస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా.. విచారణ పేరుతో సెక్షన్ ఇన్‌చార్జిని వేధింపులకు గురిచేస్తుండటం గమనార్హం.

ఇంకా ఎందరో డూప్లి'కేటు'గాళ్లు..

డూప్లికేటు సర్టిఫికెట్ల ఆధారంగా వైద్యారోగ్యశాఖతో పాటు మెడికల్ కళాశాల, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో పలువురు ఉద్యోగాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై విచారణ నిర్వహిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి.